REGD No. H 18

విడిప్రతి 0–25 పై.

3-3-67 శుక్రవారం

గూడూరులో

GOLD SPOT

ఈ ఎండాకు చల్లని - తియ్యని పానీయాలు
ఇప్పుడు గూడూరులో కూడా పున్నవి
భారత్ ఎలక్ట్రికల్స్.
(బజారువీధి-గూడూరు.)

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 9

రెడ్డి అండ్ రెడ్డి
ఫోన్ : 666.
కావలిలో కాల్‌గ్యాస్
''జమ్స్''
(కావలి-బస్టాండు ఎదురుగా)
★
గూడూరులో కాల్‌గ్యాస్
"భారత్ ఎలక్ట్రికల్స్"
(గూడూరు బజారువీధి)
—: రెడీ స్టాకు :—

హైదరాబాదునుండి తాజావర్తమానం

# ఏ.సి. మంత్రిత్వానికి తీవ్రప్రతిఘటన

## ముఖ్యమంత్రి నిలయంలో సుబ్బారెడ్డిగారి సమాలోచనలు– బ్రహ్మానందరెడ్డిగారి 'వినదగు నెవ్వారుజెప్పిన' పైఖరి

## అసలు ఏ. సీ.యేతర సయోధ్యీయులకైనా ప్రాతినిధ్యముంటుందా?

## వేమారెడ్డికి స్పీకరు పదవి?

నాయకుడుగా శ్రీ బ్రహ్మానందరెడ్డి గారి ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిపోయింది. ఇది వూహించిందే. కాని అనూహితమైనది, అసహజమైనది బ్రహ్మానందరెడ్డిగారి పేరును శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు ప్రతిపాదించడం. పోటీనుండి విరమించుకున్న ఏ. సి. యీ విషయంలోకూడా గంభీరంగానే వ్యవహరించారు.



పోటీ విరమణ అనేది ఏ. సి. తనకు తానుగా తీసుకున్న నిర్ణయంకాదని, శ్రీ నీలం సంజీవరెడ్డిగారి ఆదేశంమీదనే వారు వుపసంహరించుకున్నారని అనుకొంటున్నారు. సంజీవరెడ్డిగారు ఏ. సి. కి పోటీ చేయవద్దని చెప్పడమేగాక; ఒకవేళ ఏ. సి. పోటీకి సిద్ధపడితే విరోధించవలసిందని, వినకుంటే అతనినిబలపరచవద్దని ముఖ్యులైన తన అనుయాయులకు స్పష్టంగాచెప్పి పోయారనికూడా విశ్వసనీయవర్గాలనుండి వినవచ్చింది. సంజీవరెడ్డిగారి ఈసౌహార్ద వైఖరికి రెండు కారణాలుండవచ్చునని వరిశీలకుల వూహ–రెండవసారికూడా తనబలహీనతను ప్రకటించుకోవడం వారికి ఇష్టం లేకపోవచ్చు; ఢిల్లీలో బ్రహ్మానందరెడ్డి ప్రతిష్ఠ పెరిగిందికాబట్టి ఢిల్లీలో వుండదలచుకున్న తాను వారికి వ్యతిరేకం కాకుండడం ఎందుకైనా మంచిదనిభావించి వుండవచ్చు. అన్ని రాష్ట్రాలలోవలెఆంధ్రలో కూడా కాంగ్రెస్ దుర్గతి పాలుకాకుండా చూచుకోవడం యిప్పటినుంచి అవసరమని, దానికి పోటీ నివారించడం దోహదకారి అవుతుందనికూడా సంజీవరెడ్డిగారు అభిప్రాయపడివుండవచ్చు. కారణం ఏదైనా నాయకత్వపోటీని నివారించిన రెండుకారణాల్లో ఒకటి సంజీవరెడ్డి అనేది అనుమానంలేని విషయం. రెండవది బ్రహ్మానందరెడ్డిగారికి చేకూరిన కాదనలేని సంఖ్యాబలం.

నాయకత్వ ఎన్నికతర్వాత ప్రాధాన్యం వహిస్తున్నది ఎవరెవరు మంత్రులు కాబోతారనేది ఒకటైతే; సయోధ్యీయులకు మంత్రివర్గంలో ప్రాతినిధ్య ముంటుందా? ఏ.సి. సుబ్బారెడ్డిగారికి స్థానముంటుందా?

—కొరవ 6వ పేజీలో

# కాబోయే మంత్రులు– రాజధాని వూహాగానాలు

ఇప్పుడు అందరి దృష్టి కొత్తమంత్రి వర్గం, అందులో ఉండగల వ్యక్తులపట్ల వుండడం సహజం.

ఇటీవల ముఖ్యమంత్రిని విలేఖరులు కలుసుకున్నపుడు ''ఊహాగానాలు చేయకండి'' అని సలహానిచ్చారు. ఐనా పత్రికలెలా ఊరుకుంటాయి?

వాస్తవ మేమిటో వ్యక్తమయేవరకు వార్తలుగూడా ఊహాగానాలుగానే చలామణికావడం కద్దు. కనుక పత్రికలు ''వార్తలు'' ప్రచురించకతప్పదు. వాటిని రాజకీయవాదులు ఊహాగానాలుగా చిత్రించడం తప్పదు.

అందరికీఉండే పంచేంద్రియాలు కాక పత్రికలవారికి ఆరవది-ఒకటి అదనంగా- ఉంటుందంటారు. అందుకే వారు పత్రికాముఖంగాచేసే ఊహాగానాలు చాలావరకు నిజమవుతూవుంటాయి. రంగంలోనున్న ప్రధాన పాత్రధారుల పూర్వాపరాలు, ఆలోచనలు, శక్తిసామర్థ్యాలు, వారి పరిస్థితి తెలిసినప్పుడు, వారి ధోరణినిగూర్చి ప్రస్తావించినప్పుడు అది కేవలం ఊహాగానం కావలసిన అవసరంలేదు.

ఉదాహరణకి, డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, తోట రామస్వామి, కానేటి వీరరాఘవులు, వి. వి. గురుమూర్తి మళ్లీ మంత్రులవుతారని చెప్పడానికి జ్యోతిషం తెలిసి వుండవలసిన అవసరంలేదు. చెంచురామానాయుడుగారుకూడా ఉంటారనే అందరూ అనుకుంటున్నారు.

అలాగే కొత్తగా చేరే వారిలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, బి. వి. రాజా, బి. వి. సుబ్బారెడ్డి తప్పకుండా ఉంటారనికూడా చెప్పడానికి సంకోచించ నవసరంలేదు.

ప్రస్తుత న్యాయ శాఖమంత్రి పి. వి. నరసింహారావు యోగ్యుడుగాను, పనిచేసే

### మా హైదరాబాదు విలేఖరి

వాడుగాను ముఖ్యమంత్రికి కొంతకాలం క్రితం చాలా సన్నిహితుడయారు. ఆయన్ని ఊరికే వదిలేయరు.

ఇక వీరు కాక ఇంకా ఎవరుంటారనేది ప్రశ్న. ముస్లిముల పక్షాన ఎవరో ఒకరు ఉండాలి. కాంగ్రెస్ ముస్లింసభ్యులు ప్రస్తుతం నలుగురే ఉన్నారు. 1. మ. రహమతుల్లా (కడప) 2 నబీసాహెబ్ (నంద్యాల) 3. ఎం ఎం. హాషిం (హైదరాబాదు) 4. కమాలుద్దీన్ (జనగామ).

వీరిలో కమాలుద్దీన్ యువకుడు, విద్యావంతుడు, లాయరు. మొన్నమొన్నటిదాకా మంత్రి రామచంద్రారెడ్డితో వుండి, చెన్నారెడ్డి పంచన చేరాడు. న్యాయంగా ఐతే అతన్ని మంత్రి చేయాలి ఐతే అతను పెద్దరాజకీయ వలుకుబడి, ఆర్థిక సంపన్నత కలిగిన వాడుకాడు.

నర్సీను పూర్తికాకుండానే రెవెన్యూ బోర్డు సభ్యత్వానికి రాజీనామానిచ్చి, రాజకీయాల్లో ప్రవేశించాలని పుద్దేశించి, కాంగ్రెసు టికెట్టుకోసం దరఖాస్తు పెట్టుకున్న సయ్యద్ అన్వర్ హుసేనగారున్నారు. ఆయన్ను అసెంబ్లీలో ప్రవేశపెట్టింది

—కొరవ 6వ పేజీలో

Grams : Excellency. Phone : 417.

దర్శి గురుస్వామిశెట్టి
అండ్ కంపెనీ
P. B. : 55.
సంతపేట—నెల్లూరు
మా వద్ద రెడీగా సూపర్‌ఫాస్ఫేటు - ప్యాడీ మిక్సరు దొరకును.

## నా కృతజ్ఞత



ఆత్మకూరు నియోజకవర్గమునుండి అసెంబ్లీసీటుకు జరిగిన ఎన్నికలో నాకు ప్రేమాభిమానాలతో విజయం చేకూర్చి ప్రజాసేవ చేయు అవకాశం కల్పించిన ఓటరు మహాశయులకు, అవిరళకృషిసల్పి తమ సహాయ సహకారములనిచ్చి తోడ్పడిన కార్యకర్తలకు - తదితర పెద్దలకు నా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు తెలియ జేసుకుంటున్నాను.

మీ వాడు

పెళ్ళకూరు రామచంద్రారెడ్డి.

Statement about ownership and other Particulars about Newspaper
THE ZAMIN RYOT
(Telugu Weekly)
NELLORE. (A.P.)
(Form IV)
(See Rule 8)

1. *Place of Publication:* 170, Thipparajuvari St., Nellore. (A. P.)
2. *Periodicity of Publication:* Weekly (Every Friday)
3. *Printer's Name Nationality & Address:* N. Sree Ramamurthy, Indian, 170, Thipparajuvari St., Nellore.
4. *Publisher's Name Nationality & Address:* N. Sree Ramamurthy, Indian, 170, Thipparajuvari St., Nellore.
5. *Editor's Name Nationality & Address:* N. Sree Ramamurthy, Indian, 170, Thipparajuvari St., Nellore
6. *Names and addresses of idividuals who own the Newspaper.* Zamin Ryot (Trust) Committee consisting of six members.
   1. Sri Marupuru Pitchi-Reddy, President, ZaminRyot Blds. Nellore
   2. Sri Thoopili Partha-Sarathy, Secretary, Zamin Ryot Buildings, Nellore.

   MEMBERS

   3. Sri N. Sree Ramamurthy, ZamiminRyot Blds. Nellore.
   4. Sri Gujjalapudi Venkata Subba Naidu, Punnepalli, P. O. Naidupet S. O. Nellore Dtist.
   5. Sri P. V. Ramana Reddy, Advocate, Tobacco Gardens, Nellore
   6. Sri Yeddula Venkata Reddy, Kundam. P. O. Naidupet. S. O. Nellore Dist.

I, N. Sree Ramamurthy, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

—N. Sree Ramamurthy,
Publisher.

## నోటీసు

యిందువలన యావన్మందికి తెలియజేయడ మేమనగా:- ప్రభుత్వమువారిచే 25-2-1967 తేది శెలవుగా పరిగణింపబడినది. కావున (25-2-67) తేది స్వీకరింపబడనున్న క్రింది టెండర్లు 7-3-67 తేది సాయంత్రం 4 గంటలకు వాయిదా వేయబడినవని తెలియజేయడమైనది.

(1) ఆయుర్వేద ఆసుపత్రులకు ఆయుర్వేద మందినుసులు సప్లయి చేయుట.

(2) యునాని ఆసుపత్రికి యునాని మందినుసులు సప్లయి చేయుట.

(3) లంగరుఖానా రిహ్యాబిలిటేషన్ హోంకు ఆహార పదార్థములు సప్లయిచేయుట.

Md. USMAN.
Mpl. Engineer & Secretary in Charge.
Municipal Office - Nellore.

జమీన్‌రైతు

శ్రీ పరాభవ మాఘ బహుళ సప్తమి ★ శుక్రవారం 3-3-1967

# అభినందనలు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్‌పార్టీ నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము. రాష్ట్రములో కాంగ్రెసుకు దిగ్విజయాన్ని కూర్చిన నాయకుడుగా, పరిపాలనా దక్షుడుగా, ప్రజాభిమానాన్ని చూరగొన్న వ్యక్తిగా శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ పదవికి, పోటీలేని ఎన్నికకు ఎంతైనా అర్హుడు. పోటీలేని ఎన్నికకు అవకాశం కల్పించిన శ్రీ పి. సి. సుబ్బారెడ్డి ప్రభృతులనుకూడా అభినందిస్తున్నాము.

గత ఒక సంవత్సరంగా, ముఖ్యంగా గత మూడునాలుగుమాసాలుగా ఆంధ్రమంత్రివర్గము, ఆంధ్ర కాంగ్రెస్‌సంఘము అల్లరిపాలైనాయి. ముఠాపోరాటాలతో రెండుగా చీలిపోయాయి. క్రమశిక్షణ, పదితానుదితాలను గంగలో కలిపి, చిన్నపార్టీలవారుగా కాంగ్రెస్‌వాదులు వ్యవహరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్వనాశనం తప్పదనే నిరాశానిస్పృహ వాతావరణాన్ని కల్గించారు. కాని ప్రజలుమాత్రం వాటినంతా సహించి, వారిని మన్నించి కాంగ్రెస్‌కే అధికారాన్ని అప్పగించారు. ప్రజలు వారిమీద వుంచిన విశ్వాసానికి తగినట్లుగా వ్యవహరించవలసిన ప్రత్యేక బాధ్యత రాష్ట్రంలోని కాంగ్రెస్ వాదుల మీదవున్నది.

మంత్రివర్గంలోని చీలికలవల్ల, కాంగ్రెస్‌లోని విభేదాలవల్ల తనస్థానాన్ని భద్రపరచుకొనవలసినఅవసరం వల్ల, రాష్ట్ర రాజకీయాలలో స్వేచ్ఛాస్వతంత్రతలు పాడుకొల్పవలసిన ప్రత్యేక పరిస్థితి వుత్పన్నమైన కారణంగా పరిపాలనలో తన పూర్వపు ప్రమాణాన్ని, స్థాయిని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు కొంతకాలం పాటు కొనసాగించలేక పోయారు. సమర్థమైన, నిష్పాక్షికమైన, నీతివంతమైన పాలనకు పేరు పొందిన శ్రీ బ్రహ్మానందరెడ్డి రెండుమూడు మాసాల పాటు వీటిని కొంతదూరంగావుంచవలసి వచ్చింది; పూర్వపు సద్భావాన్నికూడా కొంత కోల్పోవలసివచ్చింది. కాని బ్రహ్మానందరెడ్డిగారు ఒక ఆరోగ్యకరమైన ధర్మసూత్రంకొరకు అభిన్యుడుగా పోరాడవలసివచ్చిందికాబట్టి ప్రజలు కూడాపాలనా ప్రమాణాలను పట్టించుకోలేదు.

ఇప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు తిరుగులేని నాయకుడుగా రాష్ట్ర భవిష్యత్తుకు అధ్వర్యం వహించబోతున్నారు. ఒకరి దయాదాక్షిణ్యాలమీద ఆధారపడవలసిన అవసరం లేకుండా పోతున్నది. ఏక్షణంలో ఏమిప్రమాదమనే అస్థిమిత పరిస్థితి పోయింది. అందువల్ల శ్రీ బ్రహ్మానందరెడ్డి సత్పరిపాలనను, ప్రజారంజకమైన ఆదర్శ పాలనను ప్రసాదించి ఇతోధికమైన కీర్తిని గడించాలని మా ఆకాంక్ష. గత ఐదేళ్లలో ప్రభుత్వమంటే భక్తి లేమ సరిగదా భయంకూడా లేకుండపోయింది. పాలకులంటే గౌరవంలేకుండాపోయింది. ధరలు, ఆహారసమస్యవంటి వాటివల్ల ప్రభుత్వంపట్ల, కాంగ్రెస్‌పట్ల వ్యతిరేకభావం కలుగడమేకాదు; అవినీతి, అక్రమం, బంధుప్రీతి, అశ్రిత పక్షపాతం, నిత్యపాలనలో అనుక్షణం దోక్యంవంటి అవలక్షణాలకు, దుర్గుణాలకు మంత్రులు మొదలు క్రిందివరకు పరిపాలనా భాగస్వాములైన కాంగ్రెస్‌వాదులు అన్యదులై పోయారు. దానితో అధికార వర్గంలో కూడా భయంపోయింది; వారూ కాంగ్రెస్‌వాదులను ప్రేక్షకులు చూసే స్థితికి వచ్చారు. పరిస్థితి జుగుప్సాకరంగా, వాతావరణం దుర్గంధభూయిష్టంగా తయారైంది. ఈ చెడ్డపేరును పోగొట్టి పరిపాలనను పటిష్ఠంచేసి, ఉన్నతప్రమాణాలను సృష్టించి ప్రజలచేత 'సెబాస్' అనిపించుకోవాలని బ్రహ్మానందరెడ్డి గారిని కోరుతున్నాము. వారిలో ఆ శక్తి, సమర్థత వున్నదికాబట్టి ఈ విషయాన్ని ఇంతగా నొక్కిచెప్తున్నాము. పరిశుద్ధమైన పరిపాలనను ప్రసాదించలేకపోతే బ్రహ్మానందరెడ్డిగారి ఏకగ్రీవఎన్నికగాని, వారి ముఖ్యమంత్రిత్వంగాని నిష్ఫలమనే మాఅభిప్రాయం. శ్రీ రాజగోపాలాచారి అన్నాదురైకిచేసిన మంత్రోపదేశం ప్రతి ముఖ్యమంత్రి పాటింపదగినదని మా అభిప్రాయం.

ఏకగ్రీవ ఎన్నికవల్ల బ్రహ్మానందరెడ్డిగారు ఒక ముఖ్యమైన సమస్యను ఎదుర్కోవలసి వస్తున్నది. శ్రీ పి. సి. సుబ్బారెడ్డి గారు పోటీ విరమించుకుంటూ చేసిన ప్రకటనలో అర్థం స్పష్టంగావుంది. సమోద్యోగులకు కూడా మంత్రివర్గంలో తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలనేదే అర్థం. సహజంగా పోటీ లేనప్పుడు ఎదటివారినికూడా తీసుకోవలసిన బాధ్యత నాయకునిమీద వుంటుంది. చీలికలు, స్పర్థలతో ప్రారంభం కాకుండుటకు కూడా ఇది అవసరమే. కాని ఈకృత్రిమ ఐక్యతా కృషి నిష్ప్రయోజనమని, అది ఎంతోకాలం నిలువదని గతానుభవం చాటి చెప్తున్నది. ఐక్యతా దృష్టితో తన నాయకత్వంపట్ల విశ్వాసం లేని వారికికూడా స్థానమిచ్చి, అనుక్షణము వారితో వివాదపడుతూ, వారి సవాళ్ళనెదుర్కొంటూ, వున్నకాలాన్ని వీటిమీద వ్యర్థం చేసేదానికంటే; తననాయకత్వంపట్ల విశ్వాసముండి, మంచిగాని చెడుగాని ఏకత్రాటిమీద నడువగలవారితో మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసి పరిపాలనను నిర్వహించడం పాలనాపటిష్ఠతకు, సంస్థలో ఐక్యతకు దోహదకారి అనే నమ్మకాన్ని గతానుభవాలు కల్గిస్తున్నవి. ఐక్యత పేరుతో అగ్రనాయకులు ప్రతి రాష్ట్రంలో ఇలాంటి ప్రయోగాలుచేసి విఫలులైనారు. మనరాష్ట్రానికి సంబంధించికూడా కర్నూలులో గోపాలరెడ్డి, హైదరాబాదులో సంజీవయ్య-బ్రహ్మానందరెడ్డిగారల నాయకత్వాలు ఎటువంటి బలహీన, నిస్సహాయస్థితిని ఎదుర్కోవలసివచ్చిందో మనంచూచాము. తనకు ఎదురు చెప్పలేనివారితో, తనకు ఇష్టులైనవారితో, తనకు విశ్వాసపాత్రులైనవారితో ఏర్పాటుచేసుకున్న సంజీవరెడ్డిగారి మంత్రివర్గం ఎంత విజయవంతంగా నడచిందో మనం చూచాము. ఇవన్నీ గమనించినతర్వాత, గత సంవత్సరంగా జరుగుతున్నచరిత్రనుదృష్టిలో పెట్టుకున్నతర్వాత, కృత్రిమ ఐక్యత కోసం తన వ్యతిరేకులకుకూడా స్థానమిచ్చి తీరని సమస్యలను సృష్టించుకోవలసిన అవసరం బ్రహ్మానందరెడ్డిగారికి వుందా? ఇవ్వగలమా? వ్యక్తులకంటే, పదవులకంటే కాలకంటే విశుద్ధమైన, సమర్థవంతమైన, శీలవంతమైన పాలనే ప్రజలకు కావలసింది; అదే రాష్ట్రానికి శ్రేయస్కరము; అదే సంస్థ బలానికి, ఐక్యతకు సాధకము. ఇదే మా దృఢవిశ్వాసము.

నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బ్రహ్మానందరెడ్డిగారిని పునఃపునః అభినందిస్తు, వారితో సంపూర్ణంగా సహకరించి రాష్ట్రంలో సత్పరిపాలనకు, తద్వారా కాంగ్రెస్ పటిష్ఠతకు దోహదమివ్వవలసిందిగా కాంగ్రెస్ శాసనసభ్యులకు, కాంగ్రెస్ వాదులకు విజ్ఞప్తి చేస్తున్నాము. ——

# ఈ వారం విశేషాలు

ఆశ్చర్యం. ఎంతలో ఎంత మార్పు! రక్తపాతంలేని అహింసాయుత విప్లవం భారతదేశానికి కొత్తదేమీకాదు. మనకు స్వాతంత్ర్యం శాంతియుతంగా అట్లానేకదా వచ్చింది. మళ్ళీ స్వాతంత్ర్యానంతరం యీ ఎన్నికలు శాంతియుతంగా అట్లాంటి విప్లవ సమమైన పరిస్థితినే తెచ్చాయి.

ఈ ఎన్నికల అనంతరం దేశరాజకీయ పటం, దేశ అధికారపటం యెంతగా మారిపోయింది! అరడజను రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. ఈ ఒక్క దేశంలో దాదాపు అన్నిపార్టీల రంగులుకలిసిన ప్రభుత్వాలు మనం చదిచూడబోతున్నాం. వివిధ పార్టీలమధ్య యిప్పుడు యేర్పడిన యీ దేశీయ అధికార వికేంద్రీకరణను అక్షరాలా దర్శించబోతున్నాం. ఒక్క కాంగ్రెసుకు తప్ప ప్రభుత్వాలు ఏర్పరచే మగతనం మరేపార్టీకి లేదనుకొంటూవస్తుండిన మనం యిక మీదట నోరుమూసుకోవలసి వస్తున్నది!

. . .

ఈ ఎన్నికలతర్వాత కాంగ్రెస్; "ఇంత బతుకూబతికి, యింటివెనక చావు" అన్నట్లుగావుంది. కాంగ్రెసుకు ఎనిమిది రాష్ట్రాలలో మంత్రివర్గాన్ని స్థాపించగలిగే మెజార్టీ రాలేదు. మంత్రివర్గాల్ని స్థాపించే స్తోమతు యేర్పడిన రాష్ట్రాల్లోకూడా ప్రతిపక్షపార్టీలబలం దాదాపు ద్విగుణీకృతమైంది.

ఇక కేంద్రంలో కాంగ్రెసుకు మంత్రివర్గాన్ని స్థాపించేందుకు కావాల్సిన మెజార్టీ ఐతేలభించిందికాని; ప్రతిపక్షస్థానాలకన్నా కేవలం 47 స్థానాలను మాత్రమే సంపాదించుకొన్న బలం కాబట్టిన్నీ; ఆరు రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు వుండడం వల్లనూ; కాంగ్రెస్ పరిస్థితి దాపుదప్పి కన్ను లొట్టబోయినంతపనైంది.

. . .

కేంద్రంలో పార్టీల బలాబలాలు:- మొత్తం లోకసభ సభ్యులసంఖ్య: 521 (నిఫానామినేటెడ్ సభ్యులతోసహా): బుధవారంవరకూ తెల్సిన ఫలితాలనుబట్టి వివిధపార్టీలకు వచ్చిన స్థానాలు యీక్రింద విధంగా వున్నాయి: కాంగ్రెస్: 278; స్వతంత్ర: 44; జనసంఘ్: 35; డి. ఎం. కె. 25; సం. సో. పా: 23; రైట్ కమ్యూనిస్టు: 22; లెఫ్ట్ కమ్యూనిస్టులు: 19; ప్ర. సో. పా: 13; ఇతర చిల్లరపార్టీలు: 22; స్వతంత్రులు 28. రాజ్యాంగ సవరణ బిల్లులు ప్యాసుగావాలంటే మూడింట రెండువంతుల మెజార్టీ లభ్యంకావాలగాబట్టి, ఆ మెజార్టీ యిప్పుడు పార్లమెంటులోలేదు గాబట్టి యికమీదట కాంగ్రెస్‌కు కొంచెం కష్టమేపావం.

అధిగాక ప్రఖ్యాతవక్తీయులలో జె. బి. కృపలానీ, హెచ్. వి. కామత్ వంటి అనుభవమున్న పార్లమెంటేరియన్లు ఓడిపోయినా; రామమనోహర్ లోహియా, ఎ. బి. వాజ్‌పాయ్, మధులిమాయే, హిరేన్ ముఖర్జీ, ఎస్. ఎ. డాంగే, ఎస్. ఎం. బెనర్జీ, నాథ్‌పాయ్, హిమకాయవా, ఎ. కె. గోపాలన్ వంటి హేమాహేమీ ఘటికులంతా గెలిచి కూర్చొన్నారు. అనుభవజ్ఞులైన కాంగ్రెసు మంత్రులు చాలమంది ఓడిపోయారు. కాబట్టి కాంగ్రెసు కటకటలాడిపోవల్సిందే పార్లమెంటులో!

. . .

ఇక రాష్ట్రాలవారీ అసెంబ్లీలలో పార్టీల పరిస్థితి- ముందుగా కాంగ్రెస్‌కు మెజారిటీరాని రాష్ట్రాల పరిస్థితి-చూద్దాం.

## ఆంధ్రప్రదేశ్‌లో పార్టీల బలాబలాలు

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో మొత్తం 287 స్థానాలలో వివిధ పార్టీలుసంపాదించుకొన్నస్థానాలు:

| | |
|---|---|
| కాంగ్రెస్: | 165 |
| స్వతంత్ర: | 29 |
| రైట్ కమ్యూనిస్టు: | 10 |
| లెఫ్ట్ కమ్యూనిస్టు: | 9 |
| జనసంఘ్: | 3 |
| రిపబ్లికన్స్: | 2 |
| సం. సో. పా: | 1 |
| స్వతంత్రులు: | 68 |

మొత్తం 41 లోకసభస్థానాలకుగాను కాంగ్రెసు: 35; స్వతంత్ర పార్టీ: 3; రైట్ కమ్యూనిస్టు: 1; స్వతంత్రులు: 2 గెల్చుకొన్నారు.

### మద్రాసు

మొత్తం స్థానాలు: 234. డి. ఎం. కె: 138, స్వతంత్రపార్టీ: 20, లెఫ్ట్‌కమ్యూనిస్టు: 11, రైట్‌కమ్యూనిస్టు: 2, పి. ఎస్. పి: 4, సం. సో. పా. 2, ముస్లింలీగ్: 3, స్వతంత్రులు: 4; కాంగ్రెస్: 49.

### కేరళ

మొత్తం స్థానాలు: 133. అందులో లెఫ్ట్‌కమ్యూనిస్టు 53; రైట్‌కమ్యూనిస్టు 19; సం. సో. పా. 19; కాంగ్రెస్: 9; ఇతర పార్టీలు, స్వతంత్రులు: 33.

### ఒరిస్సా

మొత్తం స్థానాలు: 140. స్వతంత్ర పార్టీ: 50; జనకాంగ్రెస్: 26; ప్ర. సో. పా: 20; సం. సో. పా: 2; రైట్ కమ్యూనిస్టు. 7; లెఫ్టుకమ్యూనిస్టు: 1; స్వతంత్రులు: 3; కాంగ్రెస్: 30.

### పశ్చిమబెంగాల్

మొత్తంస్థానాలు: 280. లెఫ్టుకమ్యూనిస్టు: 43; రైట్‌కమ్యూనిస్టు 16; బంగ్లా కాంగ్రెస్: 35; సం. సో. పా. 7; ప్ర. సో. పా. 7; జనసంఘ్- స్వతంత్ర పార్టీలకు చెరివొకటి; ఇతర చిల్లరపార్టీలు స్వతంత్రులు: 43; కాంగ్రెస్: 127.

### బీహార్

మొత్తంస్థానాలు: 318. అందులో సం. సో. పా: 67; జనసంఘ్: 26; రైట్ కమ్యూనిస్టు: 25; జనక్రాంతిదళం: 24; పి. ఎస్. పి: 18; స్వతంత్రపార్టీ: 4; లెఫ్టుకమ్యూనిస్టు: 4; స్వతంత్రులు. 24; కాంగ్రెస్: 123.

### కేంద్రపాలిత ఢిల్లీప్రాంతం

మొత్తంస్థానాలు: 56. జనసంఘ్: 36; లెఫ్టుకమ్యూనిస్టు: 1; స్వతంత్రులు: 3; కాంగ్రెస్: 19.

### పంజాబ్

మొత్తం స్థానాలు: 104. అందులో అకాళీదళం (సంత్‌వర్గం): 26; తారాసింగ్‌వర్గం: 2; జనసంఘ్: 9; రైట్ కమ్యూనిస్టు: 5; లెఫ్టు కమ్యూనిస్టు: 3;

—కొరవ 12వ పేజీలో

వారం... వారం...

# ఏమిటీ చిత్రం?

## అన్నాదురై ప్రభుత్వం ఆఖరుకు 'మంచి కాంగ్రెస్' కాబోతుంది!

ఏమిటీ చిత్రం?

తన్నుకుని తలకుపోసుకున్న కాంగ్రెస్ ఆంధ్రలో, మైసూరులో మెజారిటీ సంపాదించింది. అదేమం కేరళలో చేసిన లెఫ్టుకమ్యూనిస్టులు గెల్చివచ్చారు. ఢిల్లీలో నవంబర్ 7 న అవశిష్ట పాలైపోయిందని అనుకున్న జనసంఘం నెగ్గింది. మద్రాస్‌లో దక్షిణాది రాష్ట్రాలలోకల్లా మంచి పరిపాలన, కాంగ్రెస్ ఏకీభావం గలవని ప్రఖ్యాతి వుండెను; ఆ ప్రాంతంలో ద్రవిడ మున్నేత్ర కళగం కాంగ్రెసేతరులందరి బలంతో ప్రభుత్వాన్ని చేపట్టేస్థితికి వచ్చింది.

' ' '

మద్రాస్‌లో మరొక చిత్రమేమిటంటే కాంగ్రెసుపార్టీ నష్టపడినా ప్రజాబలం కలిగింది! అన్నాదురై ప్రభుత్వం ఆఖరుకు 'మంచి కాంగ్రెస్' కాబోతుంది— అదినమాట ఆయన తప్పకుండా వుంటే!

మంచి కాంగ్రెస్ లక్షణాలేమిటో ఈ శీర్షికలో వివరించినవైనం చదువరులెరుగుదురు.

ద్రవిడమున్నేత్రకళగం విజయంలో కాంగ్రెస్‌లోని ప్రజాహిత కార్యక్రమానికి విజయం కలిగింది. అన్నాదురై అవలంబించబోయే సోషలిజమును రాజాజీ అమోదించగలడనే విశ్వాసంకూడా కలిగింది. కాంగ్రెస్ అవలంబించిన సోషలిజంపై మాజీ గవర్నర్ జనరల్ ఎంత దుమ్మెత్తిపోసినా, తన ఆశీర్వాదంతో, అండదండలతో, సలహా సంప్రదింపులతో, శుభాకాంక్షలతో, హృదయపూర్వకమైన సాయంతో ముఖ్యమంత్రికాబోవు (జన?) నాయకుడు సోషలిజమును ఆచరించక తప్పలేదు. పైగా, కాంగ్రెస్ విధానాలలో దోషం పెద్దదికాకున్నా, వాటిని అవలంబించే మార్గాలలో గందరగోళం జరిగిందని అన్నాదురై అనవలసివచ్చింది.

కామరాజ్ ఓడినా, ఈవిధంగా కామరాజ్ ఆశయాలు నెరవేరుతున్నవి!

' ' '

జనసంఘ్ సైతం ద్రవిడ మున్నేట్రకజగాన్ని అనుసరించి, (ప్రభుత్వాలలో నాలుగుకాలాలపాటు వుండదలచుకుంటే) 'మంచి కాంగ్రెస్' మార్గాన్నే అవలంబించక తప్పదు.

స్వతంత్రపార్టీ ఒరిస్సాలో ఏంచేస్తుందో చూదాం.

' ' '

—కొరవ 10వ పేజీలో

లోకవృత్తం

# మావో త్వరలో సుకర్నోను అనుసరించక తప్పదు—

## ఇది విధిలిఖితం!

చైనాలో ఎవరు ఎవరికి విశ్వాసపాత్రులో తెలియదు. ఆఖరుకు మావో జనమే నెగ్గెదరో లేక రష్యా అనుకూలరన బడేవారే గెల్చెదరో తెలియదు. రెండవ రకంవారు జయిస్తే వారు కడకు నిజంగా



బలవంతపు 'వానప్రస్థానికి' పోయిన సుకర్నో

రష్యాకు అనుకూలమవుతారో లేక రుమేనియావలె తమకిష్టంవచ్చిన పద్ధతిలో తమకు నచ్చిన కమ్యూనిస్టు పంథాను, ప్రాపంచిక నీతిని అనుసరిస్తారో తెలియదు.

ఏమైనప్పటికీ మావో పట్టుసడలింది. మళ్లీ చైనా ఆయనవశంగావడం దుర్లభమని పరిశీలకులంటున్నారు.

' ' '


అదెట్లావున్నా 'అంతర్జాతీయ కమ్యూనిజం' అనే బూచిని అమెరికా యిక చూపలేదు. సహజంగా అందుచేత రష్యాతో సమాధానపడక తప్పదు. అస్థితిలో రష్యా అమెరికన్‌ 'సామ్రాజ్యవాదాన్ని' చూపి తన పలుకుబడిలోని ప్రపంచాన్ని ఆవేశపరచలేదు.

దీని పర్యవసాన మేమాయిననగా: వర్గాల కేటాయింపు ఎగిరిపోయింది. పూర్వపు కలయికలలో మార్పు వచ్చింది, ఇంకా వస్తుంది. వీరి పాత మిత్రులు వారికి కొత్తమిత్రులవుతున్నారు. వారి పాత మిత్రులు వీరికి కొత్తమిత్రులవుతున్నారు.

ఉదా: ఇరాన్‌సీమకు 110 మిలియన్ల డాలర్ల విలువగల ఆయుధసామగ్రిని రష్యా సప్లయ్‌చేసింది.

ఈ సామగ్రి పాకిస్తానుకు చేరదని మనం అనుకోరాదు. మునుపటిమంత్రి

—కొరవ 10వ పేజీలో



విద్యుచ్ఛక్తి కార్మికుల సమ్మెకాలంలో కోవూరుతాలూకా చంద్రశేఖరపురంవద్ద పడగొట్టబడిన 132 కె. వి. లైను టవరు. ఈ విధ్వంసక కృత్యంవల్ల విజయవాడ ప్రాంతానికిపోయే 20 మె. వా. విద్యుత్ప్రసారం 14 రోజుల పాటు ఆగిపోయింది.

ఏ. సి. అనౌచిత్యపు ప్రకటన

# ఎవరు మోసపోతారు?

## తాను మధ్యతరగతివాడట!— ధనికులు—మధ్యతరగతిమధ్య పోరాటమట! ఎవరెవరో కాంగ్రెస్‌కు వ్యతిరేకంచేశారట!— తాను, తమవారుమాత్రం పరమపవిత్రులట!!

వివాదమంటే శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారికి విందుభోజనంలావుంది. ఆయనకు అందులోనే ఆనందం వున్నట్లుంది. ఆయన రాజకీయాలే వివాదాస్పదమైనవి; ఆయనరాజకీయ జీవితమే వివాదంతో ప్రారంభమైంది; ఒక విధంగా రాజకీయాలలో ఆయన వున్నల స్థితికి కూడా ఈ వివాద దృక్పథమే కారణమనుకున్నా అనుకోవచ్చు. కాని ఆ వివాద రాజకీయాలే కడకు వారి ప్రాభవానికి ప్రబల విరోధంగా పరిణమిందాయేమో ననుకోవలసివస్తున్నది. ఒక సంవత్సరంగా రాష్ట్ర, జిల్లారాజకీయ పరిణామాలను గమనిస్తే, ఈ సత్యం తేట తెల్లమవుతుంది.



తానుగాక ఒకే ఒక అనుచరుణ్ణి సంపాయించుకో గలిగాడు. తన వర్గం ఎని

ఎన్నికల ముందే ఏ. సి. అనవసరంగా, ఆనందర్భంగా, వెర్రిగా ఒక ప్రకటన చేశారు. దానివల్ల ఆయనకుచేకూరిన బలంగాని, ప్రతిష్ఠగాని ఏమీలేదు. ఆ ప్రకటనను యిప్పుడు స్మృతికి తెచ్చుకుంటే ఏ. సి. ఎంత అపహాస్యం పాలయ్యాడా అనిపిస్తుంది. బ్రహ్మానందరెడ్డి వర్గానికి యిచ్చిన సీట్లన్నీ ఓడిపోయ్యేవని, ఈ దెబ్బతో బ్రహ్మానందరెడ్డి పోతాడని ఏ. సి. ఆశించారు, ఆకాంక్షించారు. కథ అడ్డం తిరిగిపోయ్యింది. బ్రహ్మానందరెడ్డి పూర్వం కంటే బలవంతుడుగా బయటపడ్డాడు; ఇనుమడించిన ప్రతిష్ఠతో తలఎత్తుకొని నిల్చాడు. బ్రహ్మానందరెడ్డితో పోటీచేయాలనుకున్న తాను ఆలోచనలో పడిపోవలసివచ్చింది. ఏ. సి. కి యిది పెద్ద ఆశాభంగం; అవమానాంతెం!

రెండవది: తన స్వంత జిల్లాలో కాంగ్రెసుకు సంబంధించినంత వరకు మిదిమంది గెలుస్తారని; ఎదుటివర్గం ఎని మిదిమంది ఓడిపోతారని ఏ. సి. మొదలు వారి వర్గీయు లందరూ చెప్పుకుంటూండేవారు. కాని ఫలితాలు ప్రకటించబడే వరకు తమకంటే ఎదుటివారే రెట్టింపు స్థానాలు పొందగలిగారు. విధ్యుంస కార్యాయంలో కూడా కాలం కలిసిరాలేదు. —ఎగిరి తన్నబోయి వెల్లకింతలబడినంత పనైంది. ఇది రెండో ఆశాభంగం, అవమానం.

ఈ ఆశాభంగాలతో, అవమానాలతో డోలాందోళితుడుగా వున్న ఏ. సి. నుండి

—కొరవ 11 వ పేజీలో


### పోలిథీన్ సంచులు

పెండ్లిండ్లు - ప్యాకింగులు వగైరాలకు పనికివచ్చు సంచులు; పోలిథీన్ కాగితము - పోలిథీన్ ట్యూబులు, కారిగేటెడ్ రోల్సుబాక్సులు అన్నిసైజులలో; కోరినమందంలో ఎంతైనా సరఫరా చేయగలం.

### శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్,

అల్లూరు — (నెల్లూరుజిల్లా)

ఫ్యాక్టరీ : ఇండస్ట్రియల్ ఎస్టేట్,

నెల్లూరు

టెలిఫోన్ :: 563.

# బూత్‌వారీ ఓట్ల వివరాలు

## కనిగిరి

| పోలింగ్ కేంద్రం | [illegible] (కాంగ్రెస్) | [illegible] (స్వతంత్ర) | [illegible] |
|---|---|---|---|
| పందువ నాగులవరం | 736 | 287 | 82 |
| గుడిపాటివల్లి | 453 | 352 | 69 |
| పాపిరెడ్డిపల్లి | 715 | 522 | 53 |
| దాకిరాల | 580 | 360 | 31 |
| కనిగిరి | 1907 | 1967 | 188 |
| చల్లగిరిగల | 193 | 613 | 69 |
| చిరికిమంచ | 333 | 173 | 45 |
| పునుగోడు | 393 | 34 | 40 |
| శంఖవరం | 364 | 940 | 63 |
| చినయిర్లపాడు | 363 | 364 | 30 |
| గోసలచీడు | 265 | 215 | 39 |
| పోలవరం | 118 | 278 | 25 |
| లింగారెడ్డిపల్లి | 286 | 308 | 60 |
| తమ్మినేనిపల్లి | 450 | 213 | 71 |
| మొగళ్లూరు | 319 | 431 | 63 |
| కొత్తపల్లి | 402 | 155 | 47 |
| గొట్లబయలు | 164 | 237 | 24 |
| చెన్నప నాయునిపల్లి | 106 | 323 | 10 |
| పెదరాజాపాళెం | 472 | 493 | 91 |
| దూబగుంట | 468 | 240 | 51 |
| పామూరు | 1250 | 983 | 80 |
| తూరువు కోడిగుడ్లపాడు | 122 | 300 | 12 |
| మోపాడు | 211 | 1103 | 69 |
| బొట్లగూడూరు | 982 | 490 | 77 |
| అక్కమాంబా పురం | 158 | 215 | 24 |
| కంభాలదిన్నె | 398 | 857 | 108 |
| బోడవాడ | 156 | 150 | 31 |

## దర్శి

| పోలింగ్ కేంద్రం | [illegible] (స్వతంత్ర) | [illegible] (కాంగ్రెస్) |
|---|---|---|
| అవులమంద | 350 | 319 |
| వడమటనాయుడు పాళెం | 429 | 119 |
| అరవల్లిపాడు | 205 | 168 |
| బండివెలిగండ్ల | 489 | 31 |
| ఎర్రఓబనపల్లి | 158 | 183 |
| వెంకటాపురం | 232 | 277 |
| రాజంపల్లి | 350 | 181 |
| ,, | 351 | 143 |
| కొత్తపల్లి | 439 | 301 |
| పెదఉయ్యాలవాడ | 343 | 195 |
| బొద్దికూరపాడు | 221 | 309 |
| ,, | 227 | 330 |
| ,, | 89 | 217 |
| సామంతపూడి | 451 | 194 |
| చవటపాళెం | 388 | 310 |
| దర్శి | 478 | 316 |
| ,, | 477 | 292 |
| ,, | 256 | 415 |
| తెల్లంపల్లి | 278 | 242 |
| పెదఉల్లగల్లు | 385 | 211 |
| తూర్పువీరాయపాళెం | 745 | 5 |
| పాతకమూరు | 347 | 360 |
| ,, | 303 | 337 |
| శింగనపాళెం | 487 | 95 |
| లక్కవరం | 193 | 250 |
| ,, | 277 | 257 |
| బెల్లంకొండవారిపాళెం | 186 | 464 |

| | | | |
|---|---|---|---|
| ,, | 452 | 58 | 22 |
| దామవరం | 198 | 218 | 95 |
| ,, | 187 | 190 | 119 |
| తాళ్లూరు | 255 | 201 | 85 |
| చిట్రగుంట | 318 | 192 | 20 |
| ,, | 311 | 206 | 7 |
| గౌరవరం | 281 | 224 | 51 |
| ,, | 309 | 217 | 34 |
| ముంగమూరు | 177 | 269 | 158 |
| ,, | 164 | 293 | 139 |
| బివ్వందిన్నె | 268 | 243 | 147 |
| ,, | 217 | 133 | 100 |
| చెన్నారాయునిపాళెం | 517 | 117 | 84 |
| ,, | 437 | 67 | 148 |
| శిద్దవరం వెంకటేశుపాళెం | 382 | 75 | 75 |
| కడనూతల | 471 | 63 | 78 |
| ,, | 399 | 74 | 36 |
| కోవూరువల్లి | 118 | 68 | 272 |
| ,, | 232 | 126 | 259 |
| ,, | 104 | 56 | 327 |
| ,, | 92 | 89 | 105 |
| బోగోలు | 167 | 219 | 320 |
| ,, | 165 | 213 | 267 |
| ,, | 136 | 193 | 164 |
| ఉప్పలపాడు | 316 | 52 | 202 |
| పెదపుత్తేడు | 591 | 22 | 95 |
| ,, | 581 | 40 | 70 |
| యెలమందిపాడు | 275 | 18 | 175 |
| ,, | 245 | 24 | 156 |
| వవ్వేరు | 688 | 69 | 38 |
| ,, | 626 | 111 | 24 |
| బుచ్చిరెడ్డిపాళెం | 676 | 64 | 65 |
| ,, | 628 | 16 | 80 |
| ,, | 511 | 30 | 60 |
| ,, | 506 | 47 | 40 |
| ,, | 511 | 31 | 65 |
| ,, | 531 | 35 | 27 |
| జనకపాళెం | 516 | 37 | 36 |
| ,, | 488 | 34 | 42 |
| రేబాల | 331 | 128 | 165 |
| ,, | 304 | 53 | 280 |
| నాగయ్యగుంట | 354 | 26 | 215 |
| క్రొత్త వంగల్లు | 528 | 187 | 80 |
| ,, | 471 | 209 | 60 |
| రామాపురం | 311 | 63 | 260 |
| యల్లాయపాళెం | 315 | 111 | 71 |
| ,, | 291 | 155 | 53 |
| పాటూరు | 196 | 150 | 237 |
| ,, | 179 | 115 | 282 |

# కనిగిరి, దర్శి, అల్లూరు, కోవూరు నియోజకవర్గాలు

| | | | |
|---|---|---|---|
| వెలిగండ్ల | 576 | 706 | 66 |
| గన్నవరం | 169 | 425 | 49 |
| పులికుంట్లవారిపల్లి | 404 | 42 | — |
| వెదుళ్లచెఱువు | 330 | 54 | 15 |
| ఇమ్మడిచెఱువు | 94 | 475 | 29 |
| కోటలవల్లి | 424 | 45 | 30 |
| పెదగోగులపల్లి | 181 | 489 | 55 |
| నాగిరెడ్డిపల్లి | 341 | 228 | 45 |
| అట్లవారిపల్లి | 314 | 382 | 40 |
| తలకొండపాడు | 231 | 209 | 36 |
| బల్లిపల్లి | 352 | 266 | 40 |
| రావిగుంటపల్లి | 536 | 284 | 84 |
| గురవాజిపేట | 908 | 283 | 131 |
| వంగపాడు | 208 | 269 | 59 |
| రెడ్డిగారి కొత్తపల్లి | 714 | 80 | 51 |
| చంద్రశేఖరపురం | 656 | 414 | 95 |
| అరివేముల | 239 | 481 | 54 |
| చెర్లోపల్లి | 164 | 213 | 74 |
| వెంకటయ్యచెఱువు | 296 | 100 | 42 |
| దర్శిగుంటపేట | 407 | 377 | 104 |
| పుల్లలూరపల్లి | 265 | 80 | 49 |
| ఉప్పలపాడు | 377 | 124 | 28 |
| కోవిలంపాడు | 323 | 344 | 35 |
| అనిరావల్లి | 199 | 158 | 34 |
| చింతపాడు | 579 | 16 | 23 |
| కట్టకిందపల్లి | 554 | 130 | 92 |
| చిలమకూరు | 174 | 406 | 39 |
| వగ్గంపల్లి | 261 | 239 | 53 |
| గుంటుపల్లి | 424 | 171 | 71 |
| పెదయిర్లపాడు | 750 | 1179 | 176 |
| అయ్యవారిపల్లి | 162 | 502 | 48 |
| బాలాజీపాళెం | 236 | 72 | 20 |
| అగ్రమెర్ల | 224 | 426 | 45 |
| చింతలపాళెం | 144 | 123 | 35 |
| కంభంపాడు | 267 | 206 | 27 |
| నల్లమడుగుల | 169 | 367 | 15 |
| రేగులచెలిక | 225 | 92 | 57 |
| అయ్యలవారి వారిపల్లి | 144 | 123 | 35 |

| | | |
|---|---|---|
| కల్దారు | 473 | 214 |
| చందవరం | 256 | 239 |
| ,, | 221 | 232 |
| రామాపురం | 509 | 132 |
| పోతవల్లి | 405 | 434 |
| బిరవెంకటాపురం | 272 | 153 |
| ,, | 267 | 107 |
| దొనకొండ రైల్వే స్టేషను | 385 | 276 |
| ,, | 371 | 235 |
| రుద్రసముద్రం | 331 | 238 |
| రొచ్చెర్లకోట | 450 | 153 |
| ,, | 336 | 110 |
| మంగినపూడి | 392 | 358 |
| ఇండ్లచెరువు | 391 | 426 |
| వెంకటాపురం | 147 | 281 |
| పెద్దనపాళెం | 404 | 203 |
| గంగదేవిపల్లి | 356 | 127 |
| ,, | 305 | 105 |
| గంగదొనకొండ | 395 | 209 |
| పొట్లపాడు | 303 | 213 |
| ,, | 269 | 191 |
| కురిచేడు | 654 | 49 |
| ,, | 605 | 41 |
| ,, | 587 | 49 |
| వడమరవీరాయపాళెం | 644 | 5 |
| ,, | 586 | 5 |
| నమశ్శివాయపురం | 515 | 66 |
| పెద్దవరం | 614 | 50 |
| దేకనకొండ | 557 | 30 |
| దేవవరం | 305 | 67 |
| పోతవరం | 441 | 90 |
| తానందింతల | 269 | 77 |
| బోదనంపాడు | 492 | 69 |
| అలవలపాడు | 291 | 81 |
| వడమరగంగవరం | 562 | 153 |
| వెంకటచలంపల్లి | 293 | 225 |
| చందలూరు | 400 | 287 |
| ,, | 400 | 259 |
| నంగాపురం | 343 | 123 |
| అరవల్లిపాడు | 251 | 194 |
| దారంవారిపాళెం | 39 | 711 |
| విశలాపురం | 476 | 395 |
| తురకపాళెం | 450 | 382 |
| ముండ్లమూరు | 234 | 260 |
| ,, | 235 | 257 |
| నాయుడుపాళెం | 158 | 478 |
| ఉమామహేశ్వరపురం | 388 | 307 |
| వనుపుగల్లు | 195 | 350 |
| వేముల | 89 | 426 |
| వేములబండ | 162 | 197 |
| ఈదర | 485 | 277 |
| ,, | 409 | 233 |
| మక్కెనవారిపాళెం | 175 | 367 |
| పూరిమెట్ల | 72 | 549 |
| మారెళ్ళ | 155 | 555 |
| ,, | 152 | 592 |
| ఉప్పలపాడు | 272 | 364 |
| వెంపరాల | 191 | 403 |
| తూర్పుకంభంపాడు | 286 | 307 |
| పోలవరం | 336 | 314 |
| శంకరాపురం | 406 | 179 |
| రచానగరం | 62 | 600 |
| తాళ్ళూరు | 271 | 435 |
| ,, | 344 | 328 |
| ,, | 301 | 320 |
| మాధవరం | 356 | 293 |
| సోమవరప్పాడు | 116 | 514 |
| తూర్పుగంగవరం | 303 | 434 |
| ,, | 225 | 392 |
| శివరాంపురం | 403 | 584 |
| పోస్టల్ ఓట్లు | 4 | 5 |

## అల్లూరు

| పోలింగ్ కేంద్రం | [illegible] (స్వ) | [illegible] (కాం) | [illegible] (స్వ.పా.) |
|---|---|---|---|
| సోమవరపుపాడు | 510 | 66 | 46 |
| ,, | 125 | 173 | 104 |
| ,, | 142 | 322 | 204 |
| కమ్మపాళెం | 263 | 82 | 89 |
| ,, | 242 | 65 | 48 |
| వెలపోడు | 222 | 115 | 129 |
| దామవరం | 349 | 143 | 158 |
| ,, | 308 | 143 | 118 |
| ఊలపాళెం | 345 | 130 | 211 |
| సింగపేట | 397 | 223 | 103 |
| ,, | 380 | 184 | 108 |
| అల్లూరుపేట | 315 | 233 | 51 |
| ,, | 320 | 259 | 41 |
| ,, | 373 | 381 | 25 |
| ,, | 381 | 384 | 25 |
| ఇస్కపల్లి | 423 | 224 | 62 |
| ,, | 405 | 214 | 61 |
| ,, | 372 | 383 | 29 |
| ,, | 344 | 284 | 36 |
| గోగులపల్లి | 342 | 274 | 75 |
| ,, | 367 | 268 | 51 |
| పురిణి | 217 | 161 | 189 |
| ,, | 183 | 173 | 161 |
| ఇందుపూరు | 208 | 99 | 220 |
| ,, | 186 | 119 | 212 |
| అల్లూరు | 494 | 295 | 65 |
| ,, | 441 | 276 | 102 |
| ,, | 534 | 184 | 79 |
| ,, | 355 | 272 | 7 |
| నార్తు మోపూరు | 284 | 256 | 82 |
| ,, | 297 | 242 | 64 |
| నార్తు ఆములూరు | 335 | 182 | 226 |
| శ్రీటకాగొల్లు | 399 | 255 | 94 |
| కొత్తపల్లి కపురుగుంట | 298 | 142 | 90 |
| దగదర్తి | 380 | 120 | 208 |
| ,, | 325 | 126 | 146 |
| బిన్నూరు | 675 | 37 | 62 |
| ,, | 689 | 11 | 22 |
| తురిమెర్ల | 268 | 17 | 222 |
| ,, | 277 | 34 | 188 |
| చెల్లాయపాళెం | 415 | 28 | 162 |
| కాశయకాగొల్లు | 624 | 21 | 47 |
| దామరమడుగు | 220 | 38 | 316 |
| ,, | 212 | 70 | 350 |
| ,, | 145 | 24 | 265 |
| పోస్టల్ బ్యాలెట్ | 67 | 27 | — |

## కోవూరు

| పోలింగ్ కేంద్రం | [illegible] | [illegible] | [illegible] |
|---|---|---|---|
| ఊచగుంటపాళెం | 489 | 283 | 44 |
| తలమంచి | 855 | 457 | 22 |
| ,, | 338 | 278 | 41 |
| ,, | 138 | 245 | 17 |
| దామేగుంట | 217 | 261 | 16 |
| జనవాయపాళెం | 331 | 178 | 18 |
| చౌకచర్ల | 329 | 288 | 25 |
| ,, | 349 | 220 | 37 |
| దంపూరు | 443 | 345 | 20 |
| వరిణి | 390 | 172 | 11 |
| దండిగుంట | 399 | 175 | 13 |
| రామతీర్థం | 452 | 171 | 24 |
| ,, | 468 | 135 | 13 |
| ,, | 438 | 80 | 30 |
| కంచరపాళెం | 512 | 293 | 47 |
| ఊటుకూరు | 370 | 445 | 43 |
| ,, | 361 | 308 | 25 |
| అలగానిపాడు | 129 | 312 | 19 |
| ,, | 119 | 297 | 57 |
| వావిళ్ల | 243 | 297 | 46 |
| ,, | 267 | 269 | 39 |
| విడవలూరు | 336 | 512 | 71 |

—కొరవ 8వ పేజీలో

## కొందరు కాంగ్రెసేతర శాసనసభ్యులు



అన్నదాత మాధవరావు (నెల్లూరు-జనసంఘం)



రావిపాటి మహానంద (దర్శి-స్వతంత్ర)



పిట్ల వెంకటసుబ్బయ్య (సూళ్లూరుపేట-స్వతంత్ర)

# ఎన్నికలనంతరం పల్లెలు స్పర్ధలుమరచి సామరస్యంగా మెలగాలి!

ఎలక్షన్లయిపోయాయి. రాజకీయవాదులకు, అభ్యర్థులకు ఎన్నికల వరకే సమస్య. గెలిచినవ్యక్తి ఇక జడేల్లు ప్రజలమధ్యకు పోయినా పోకపోయినా ఒకటే; ఓడిన అభ్యర్థి అసలు పోవలసిన అవసరమే లేదు. అందువల్ల ఎన్నికలతో పీళ్ళవని అయిపోయినట్లే ఎన్నికలనంతరం వుండే సమస్యంతా పల్లెటూళ్ళదే; పల్లెప్రజలదే. అనుకూలంగా చేసినా, ప్రతికూలంగా చేసినా, అభ్యర్థి అయినా కొంతకాలానికి




మరచిపోతాడు గాని; పల్లెటూళ్ళలోని ఆ అభ్యర్థుల ప్రముదిగణాలుమాత్రం పగలకు- ప్రతీకారాలకు పూనుకుంటారు. తమ అభిమతానికి విరుద్ధంగా ప్రవర్తించిన వారికి అప్పులు సప్పులు ఇవ్వరు; బాకీ లుంటే గొంతుమీద కూర్చుంటారు. తమ పొలాల్లో బాటలు బిగిస్తారు, పారుదలలు ముగిస్తారు. పశువులను, మనుషుల్ని అష్టదిగ్బంధనం చేస్తారు.

### నూటికి నూరుపాళ్ళు పోలైన గ్రామం!

నూటికి నూరుఓట్లు పోల్ కావడమనేది అరుదే. ఎందువల్లనంటే ఓటర్ల లిస్టులో కొంతమంది మరణించో, మరి కొంతమంది గ్రామాంతరం వెళ్ళో కొన్నివోట్లు పోల్‌గాకుండా పోతాయి సాధారణంగా. కాని ఆత్మకూరు నియోజకవర్గంలోని అనం సంజీవరెడ్డిగారి ఇల్లిటవుపూరు కామిరెడ్డిపాడులో మొత్తం 687 వోట్లు వుంటే అన్నీపోలైనాయి! ఆ 686 కాంగ్రెస్ అభ్యర్థి అనం సంజీవరెడ్డికే! ఒక్కవోటుమాత్రం చెల్లకుండాపోయింది. రామచంద్రారెడ్డి పేటంటు దీకటిగదిలో నిర్బంధితుడైపోయాడం వాకవదంతి. బహుశా నూటికినూరుపాళ్ళ పోలైన గ్రామం మన భారతదేశంలోనే యిది మొదటిదై వుండవచ్చు. సంజీవరెడ్డి ఇంటగెల్చాడుకాని 'రచ్చ' గెల్వలేకపోయాడు పాపం!

సహకారసంస్థలు, సమితుల అధిపతులు తమ వ్యతిరేకులకు నశ్వేట్లు గిశ్వేట్లు నున్న చుదతారు; ఋణాలు గిణాలు నై అంటారు. ఈ ఎలక్షన్ సెగలు పొగలతో, నివ్వురవ్వలతో పల్లెటూళ్ళ మండి పోతోతాయి. రచ్చలు రావిళ్ళ, దౌర్జన్యాలు బబర్దస్తీలు, కొట్లాటలు కోపోద్రేకాలతో కుమలపోతాయి. విజయం పొందినవారుగాని, ఓడిపోయినవారుగాని రాజకీయవాదులు గ్రామాలకు పోయి ఇలాంటి అవాంఛనీయమైన, అనర్థదాయకమైన సంఘటనలకు అస్కారం లేకుండా, పల్లెలు పార్టీలతో నాశనం గాకుండా, సామరస్యానికి కృషిచేయడం అవసరం. అవసరమేగాదు, అది వారి కనీస ధర్మంకూడా.

పల్లెలలోని రెడ్డుగాని, నాయుళ్ళుగాని ఎలక్షన్ అనుభవాలను ఫలితంతోనే మరచిపోవడం మంచిది. ఎన్నికలను తమ వ్యక్తిగతమైన విషయంగా, తమ స్వతంత్ర ప్రతిష్ఠకు, పలుకుబడికి, సంబంధించిన విషయంగా తీసుకోకూడదు. ఏ అభ్యర్థుల కోసమైతే తాము పగసాధింపుకు పూనుకుంటారో, ఆ అభ్యర్థులు ఎన్నికల అనంతరం ఎన్నిక స్పర్ధలు మరచిపోతున్నారు, స్నేహితులుగా మెలగగలుగుతున్నారు. అది సభ్యత, సంస్కృతి, నాగరికత. అందువల్ల పల్లెటూళ్ళలోని నాయకులుకూడా ఎన్నికల విషయాలను ఫలితాలతోనే మరచిపోయి, అన్యోన్యంగా మెలగడం మంచిది. ఎవరికోసమో తమ గ్రామాలలో చిచ్చుపెట్టుకోవడం, తాము కలహించుకోవడం, ఓటును స్వేచ్ఛగా వినియోగించినందుకు నిస్సహాయులమీద కత్తి కట్టి వాతావరణాన్ని కలుషితం చేసుకోవడం కేవలం తెలివితక్కువ అవుతుంది, అందువల్ల ఎన్నికలకు ఒక్క నమస్కారంపెట్టి, ఇక మామూలుగా వ్యవహరించుకోవడం విజ్ఞతగా వుంటుంది.

• • •

ఈ సోదంతా ఎందుకొచ్చిందంటే ఎలక్షన్ సాధింపు విషయాలువినబడతమే కాదు; సర్వేపల్లి నియోజకవర్గంలోని, రామిరెడ్డి దశరథరామరెడ్డి సమితి సామ్రాజ్యంలోని చౌటపాలెంనుండి కుడితిపూడి దశరథరామయ్య అనే రైతు ఇలా వ్రాస్తున్నాడు చూడండి—

"మాకు కావలసిన రసాయనికపు ఎరువులు వెంకటాచలం స్టోరులో ఇవ్వబడుతుండేవి. మొన్న నేను, మరి కొందరు రైతులు వెంకటాచలం పోయి విలేజి లెవెల్ వర్కర్ గారిని ఎరువులు కావాలని అడిగాము. వారు చెప్పారుగదా: మా సమితి

—కొరవ 12వ పేజీలో

### లటో దిటో-6

# రెండునెల్లనుండి జీతాలులేవు -సానుభూతీ కనబడదు!

ఆంధ్రలోని కాలేజి లెక్చరర్లందరికీ యు.జి.సి.స్కేల్ జీతాలు వర్తింపజేస్తున్నామని యిటీవల ప్రభుత్వం చేసిన ప్రకటన మాకు విశేష ఆనందాన్ని చేకూర్చిన సమయంలో మా వి. ఆర్. కాలేజి లెక్చరర్లకు యివ్వటికి రెండు నెలలనుండి జీతాలులేవు-అని చెప్పుకోవలసిరావడం మిక్కిలి బాధాకరంగా వున్నది. కొత్త సంవత్సరం ప్రారంభమైన లగాయితూ జనవరిజీతం లేదు, ఫిబ్రవరి జీతంలేదు. మార్చి జీతమైనా వస్తుందనే ఆశా కనపడ్డంలేదు. జీతం సకాలానికి లేకుండాపోతే పోయింది; ఎందుకు జీతాలు బట్వాడా చేయలేని పరిస్థితి యేర్పడిందో; సానుభూతితో, సౌమ్యంగా నచ్చచెప్పేనాథులేరు. ఇది మరీ బాధను కల్గిస్తున్నది.

గతంలో యు. జి. సి. స్కేల్స్ అరియర్సుకు (సుమారు 1 లక్షరూపాయలు) పట్టినగతి పట్టణవాసులందరూ ఎరిగిందే. ఇక మామూలు జీతబత్తేలగతి యిట్లనే అయితే ఎట్లా? ఈ రెండు నెల్ల జీతాలు కూడా ఆ అరియర్సు బాపతుకిందనే జమ చేసుకోమని కాలేజి పాలకవర్గంవారు చెప్పరుకదా! ఒకవేళచెప్తేమాత్రం మేము చేయకలిగిందేమిటి? 'లటో దిటో'మని నెత్తి నోరు బాదుకోవడం తప్ప!

వి. ఆర్. కాలేజి లెక్చరర్సుమనేగాని, మాలో అనేకమందిమి ఆత్మాభిమానాన్ని కూడా చంపుకొని పనిచేస్తున్నాం. దానికితోడు జీతాలుకూడా లేకుండాచేస్తే యెట్లా? మాగోడు వినిపించుకొనే బాధ్యులెవరూ లేరా? న్యాయంగా చదువు చెప్పాలనేనా? లేక ఆతిబాధలతో, మానబాధలతో మ్రగ్గిపోవలసిందేనా? ఈ వాతావరణంలో విద్య విరాజిల్లుతుందంటారా?

నెల్లూరు —ఒకబాధితుడు.

# కూనిరాగాలు

లోకదృష్ట్



★ 'అమోఘంగా' వున్న ఎలక్షన్ ఫలితాలు!
★★ ఆత్మకూరును ఆడిపోసుకొని లాభంలేదు
★★★ ఎలక్షన్ తర్వాత చూడాల్సిన బ్రతుకుసమస్యలు
★★★★ పచ్చనోటుకు పాల్పడ్డ కాలేజి లెక్చరర్!

అన్నికాలాల్లో అన్నిటికీ మినహాయింపు వుండదు- అట్లనే ఎన్నికల గలకాల్లో సద్విమర్శలకు పరిగణన వుండదు-అందులోనూ అన్నిరకాల ఈతిబాధలతోను, కాలారిష్టాలతోను తంటాలు పడుతున్న మన ప్రజాస్వామ్య వ్యవస్థలో సద్విమర్శలు గమనించే ఓపిక జనంలో వుండదు. అందుకనే Truth is the first casualty in wars and war-like elections అన్నారు పెద్దలు. అంటే యుద్ధాల్లోను, యుద్ధాలవంటి ఎలక్షన్లలోను మొట్టమొదటగా గాయపడేది సత్యమే-అని ఆ ఆంగ్లోక్తికి అర్థం. కనుకనే యీ నెలరోజులూ 'లోకదృష్టి' నోరుమూసుకుని గమ్మునుండిపోవల్సివచ్చింది. అందువల్లనే 'కూనిరాగాలు' మీకు దర్శనంకాలేదు.

ఎన్నికలు అయిపోయాయి. ఎన్నికల ఫలితాలు ప్రకటనలుకూడా అయిపోయాయి! కాని అవేవీ యింకా పూర్తిగా వల్లారలేదు జనంలో! ఈఎన్నికల అనంతరం బయటపడినసత్యాలు 'అమోఘంగానే' వున్నాయి. ఈ దరిద్ర దామోదర ప్రజాస్వామ్యంలో జనం కళ్లు మూసుకుని

—కొరవ 11 వ పేజీలో


## నెల్లూరు జిల్లాపరిషత్తువారి టెండరు నోటీసు

★ ★ ★ ★

1967–1968 సంవత్సరములో నెల్లూరు జిల్లాపరిషత్తుకు "కేర్" సంస్థవారిచే సరఫరా చేయబడు ఆహారపదార్థములు అనగా పాలపొడి పెట్టెలు, రవ్వబస్తాలు, ఆయిల్‌డబ్బాలు లారీలలో ఈ క్రింద తెలియచేసిన విధముగా రవాణాచేయుటకు లారీకంపెనీలనుండి, లారీయజమానులనుండి సీల్డుటెండర్లు ఈ దిగువ సంతకముచేసినవారిచే పిలువబడుచున్నది.

(1) నెల్లూరు రైల్వే గూడ్సుషెడ్‌నుండి జిల్లాపరిషత్తువారిచే నిర్ణయింపబడిన స్థానిక గోడవునుకు.

(2) నెల్లూరు జిల్లాపరిషత్తువారిచే నిర్ణయింపబడిన గోడవునునుండి, నెల్లూరుజిల్లాలోని 21 పంచాయతీసమితి కార్యాలయ ముఖ్యస్థావరములకు.

మొదటిటెండరు:- ఆయాకాలములలో దిగుమతియగు సుమారు యీ దిగువ ఆహారపదార్థములు రవాణాచేయవలసి యుండును.

(1) పాలపొడి 12,000 బస్తాలు.
(2) గోధుమలటుకులు 21,000 ,,
(3) ఆయిల్ 75,000 డబ్బాలు.

రెండవటెండరు పై ఆహారపదార్థములు సుమారు ప్రతినెల జిల్లా పంచాయతీ సమితుల ముఖ్యస్థావరములకు రవాణాచేయవలసి వుండును.

టెండర్లు పెట్టువారు ఈ దిగువ మొత్తములను నెల్లూరు జిల్లాపరిషత్తుకు చెల్లించి టెండర్లు పెట్టవలసివుండును.

| వ.నెం. | పనిపేరు: | టెండరు దాఖలు చేయునపుడు | టెండరు అంగీకరించిన తర్వాత |
|---|---|---|---|
| (1) | నెల్లూరు రైల్వేగూడ్సు షెడ్డునుండి జిల్లా పరిషత్తుచే నిర్ణయింపబడిన స్థానికగోడవునకు. | రు. 300/- | రు. 500/- |
| (2) | నెల్లూరుజిల్లాపరిషత్తువారిచే నిర్ణయించబడిన స్థానిక గోడవునునుండి నెల్లూరు జిల్లాలోని పంచాయతీ సమితుల ముఖ్యస్థావరములకు | రు. 500/- | రు. 1500/- |

టెండరు ఫారములు, టెండరు షరతులు కావలసినవారు మొదటి టెండరుకు రు. 2/- లు, రెండవ టెండరుకు రు. 5/- లు నెల్లూరు జిల్లా పరిషత్తుకు నిధికి చెల్లించి పొందవచ్చును.

టెండర్లు, టెండరుఫారములలో భర్తీచేసి నెల్లూరు జిల్లాపరిషత్తు సెక్రటరీవారిపేర విడి విడి కవర్లలో పంపవలయును. కవర్లమీద "కేర్" ఆహారపదార్థముల సమితుల ముఖ్యస్థావరములకు రవాణాచేయుటకు "కేర్" ఆహారపదార్థములు రైల్వేగూడ్సు షెడ్‌నుండి గవర్నమెంటు "వేరుహౌసు" గోడవునునకు రవాణాచేయుటకు టెండరు అని వ్రాసి రిజిస్టరు పోస్టుద్వారాగాని, స్వయముగాగాని 18-3-67 తేది సాయంకాలం 5 గంటల లోగా దిగువ సంతకము చేసినవారికి చేరునట్లు పంపవలయును. తర్వాత వచ్చిన టెండర్లు నిరాకరించబడును. సకాలములో చేరిన టెండర్లు 18-3-67 తేది సాయంత్రం 5-30 గంటలకు సెక్రటరీవారిచేగాని, వారిచే నిర్ణయింపబడిన వారిచేగాని తెరువబడును. యేట్టి కారణము తెలియజేయకనే, ఏ టెండర్లుగాని, అన్ని టెండర్లుగాని, అంగీకరించుటకుగాని, నిరాకరించుటకుగాని జిల్లాపరిషత్తు సెక్రటరీవారికి సర్వహక్కులు గలవు.

పి. కృష్ణారావు,
సెక్రటరీ, జిల్లాపరిషత్తు — నెల్లూరు.

## ప్రకటన

**సిరిసిల్ల డి॥ ము॥ కోర్టులో**

జిల్లా — కరీంనగర్

O. S. No. 10 of 1967.

(1) ర్యాగంపేట మనోహరం (2) ర్యాగంపేట మధుసూదన్ (3) ర్యాగంపేట భాస్కర్ ... —వాదులు.

(1) చంద్రగిరి అనుసూయ (2) నెట్టూరి కొనల్యా (3) ర్యాగంపేట అమృతమ్మ. —ప్రతివాదులు.

కేటు ర్యాగంపేట ముత్తయ్యకు వారసులుగా తమను డిక్లేరుచేయుటకు వాదులు పై నెంబరున దావా దాఖలు చేసినారు. సదరు దావా వాయిదా 16-3-67 తేదిన పగలు 11 గంటలకు గలదు. ఆక్షేపణలు గలవారు యెవరైన సదరు వాయిదా రోజు పై కోర్టులో మనవి చేసుకొనియెడల చట్ట ప్రకారము తీర్పు యివ్వబడును.

—అర్. యం. కమలాకరరావు, వాదులు అడ్వకేటు.

## బాపట్ల

**సబార్డినేట్ జడ్జిగారి కోర్టులో**

Sc. 156 of 65. E.P. 126 of 66.

యర్రం హనుమారెడ్డి —డిక్రీహోల్డరు.

కొమ్మనబోయిన కృష్ణమ్మ వగైరాలు —జెడ్జిమెంటు డెట్టర్సు.

ఈ నెంబరు 1-వ J. D. R. తాలూకు వేలం కావలసిన స్థిరాస్తి వివరము:-

గుంటూరు డి॥ ఇంకొల్లు సబ్ డిస్ట్రిక్టు నూతలపాడు గ్రామము తాలూకు:-

1-వ అయిటం:- డి. నె. 368/1 రు, యె 1-57 సెంట్లు పూరా.

సర్కారువారిపాట రూ. 6000/-

2-వ అయిటం:- డి. నె. 357/4 రు, యె 7-26 సెంట్లలో యె 1-60 సెంట్లుకు హద్దులు:- [తూ] కొమ్మనబోయిన దానయ్య [ద] యీ. పున్నమ్మ [ప] బర్రా వెంకట సుబ్బారెడ్డి [ఉ] బత్తుల రామిరెడ్డి. యీ హద్దులమధ్య యె 1-60 సెంట్లు.

సర్కారువారిపాట రూ. 6000/-

యీలము వాయిదా 13-3-67 తేది.

ఫర్దర్ హియరింగు 20-3-67 తేది.

—వై. అర్. కె. రెడ్డి, డిక్రీహోల్డరు అడ్వకేటు.

## కావలి సబ్ కోర్టులో

E. P. 251 of 66. S. C. 48 of 66

మహమ్మద్ గఫార్ — వాది.

వందిటి బాబురెడ్డి S/o బసిరెడ్డి, సాకిన్, గండవరం - కోవూరు తా॥ ఆనేవారికి .... — ప్రతివాది.

నోటీసు:- ఈ నెంబరున వాది నిన్ను అరెస్టుచేయువలసినదిగా కోరి పై కోర్టులో దరఖాస్తు దాఖలు చేసియున్నాడు. నీకు గల ఆక్షేపణలను 17-3-1967 తేదిన పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలయును.

— వై. జానకిరామయ్య—అడ్వకేటు.

పి కొలతలలో

# ఖద్దరు షర్టులు ఖద్దరు ధోవతులు

ఉన్నవి

★

సిటి ట్రెడ్స్ హోం

ట్రంకురోడ్డు – నెల్లూరు

Tel: 444.


## నెల్లూరు నలుచెరగుల్లో

విహంగవీక్షకుడు

# జిల్లాకు రెండు మంత్రిత్వాలు ఖాయమైనట్లే!

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, శ్రీ చెంచు రామానాయుడుగారలు మంత్రులయ్యేది ఖాయమని శుక్రవారం సాయంత్రం వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది. ముఖ్యమంత్రి వర్గీయులనుండే ఈవార్త వచ్చింది కాబట్టి, ఈవార్తను నమ్మవచ్చునేమో?

ఏ. సి. మంత్రిత్వానికి సంతోషపడే వారు; విచారపడేవారుకూడా నెల్లూరులో వున్నారు. ఏ. సి. మంత్రి అవుతా డంటే ఎందువల్లనో వారి వ్యతిరేకవర్గం వారిలోనేగాక; మామూలు జనంలో కూడా ఒకకలకలం, ఆందోళన, సంభ్రమాశ్చర్యాలు గోచరిస్తున్నాయి. ఏ. సి. మంత్రికాకూడదనా? లేక బ్రహ్మానందరెడ్డిగారు ఏ. సి. కి మంత్రిత్వ మివ్వడ మేమిటి? ఏ. సి. బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గంలో చేరడమేమిటి? అనేదా ఈ కలకలానికి కారణం? ఏ. సి. కి మంత్రిత్వం ఇవ్వవద్దు అని టెలిగ్రాం బాణాలను ముఖ్యమంత్రిమీదికి ఎక్కుపెట్టినట్లుంది. కాని స్థానికంగా ఆలోచించినట్లు, విశాల రంగంలో వున్నవారు ఆలోచించలేరుగదా!

ఏ. సి. మంత్రిగావడం సంతోషమే; హృదయపూర్వకంగా సంతోషదాయకమే. కాని ఆ మంత్రిత్వ ప్రభావం పూర్వంవలె పరిణమించకూడదని మాత్రం అందరూ కోరుకుంటారు.

### వివాహం

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి తమ్ముడు శ్రీ రామిరెడ్డిగారి తనయ సౌభాగ్యవతి పార్వతికి; శ్రీ మాగుంట రాఘవరెడ్డిగారి కుమారుడు అయుష్మంతుడు సుబ్బరామరెడ్డికి గత 19తేది బుచ్చిరెడ్డిపాళెంలో వివాహం జరిగింది.

ఈరోజుల్లో స్వగ్రామంలో, స్వగృహంలో వివాహాలుచేసే సంపన్న కుటుంబాలవారు అరుదు. దేవళ్లవారు, బెజవాడ రామరెడ్డిగారు మాత్రం ఎప్పుడూ ఇంట్లోనే చేస్తారు. మాకెందువల్లనో యీ పద్ధతి ఎంతగానో ప్రీతికరంగా వుంటుంది.

### విందు

నెల్లూరు కొత్త శాసనసభ్యుడు శ్రీ అన్నదాత మాధవరావుకు మిత్రుడుగా, సహన్యాయవాదిగా శ్రీ పి. వి. రమణారెడ్డిగారు ఒక చిన్న శాకాహార అభినందన విందుచేశారు.

శ్రీ మాధవరావు జ్యోతిశ్శాస్త్రవేత్తకూడా. ఎన్నికతేదులు ప్రకటింపబడినప్పుడే చెప్పారట– 21 తేది మనది, విజయం మనది అని. ఆ విశ్వాసంతోనే పనిచేసుకున్నామంటాడు. అది జరిగే జ్యోతిషంఅని తెలిసివుంటే తక్కిన ముగ్గురు అభ్యర్థులకు ఈ వ్యయప్రయాసలు తప్పిపోయివుండేవి గదా!

మా మాటు అభినందన విందునుకూడా స్వీకరించవలసిందిగా శ్రీ మాధవరావును కోరుతున్నాము.

### పందిపాడు కేసులో శిక్షలు

అల్లూరు తాలూకా పందిపాడులో 26-8-61 తేది చల్లా చెంచురెడ్డిని హత్యచేశారని అల్లంపాటి బాలిరెడ్డి, శేషురెడ్డి, సుబ్బరామరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, మాలకొండారెడ్డి వగైరా 10 మందిమీద మోపబడిన నేరాన్ని జిల్లా సెషన్సుజడ్జి శ్రీ పి. రామచంద్రరాజుగారు విచారించి; 1, 2, 3, 4, 6 ముద్దాయిలకు మూడేళ్లచొప్పున కఠినశిక్ష విధిస్తూ 28 తేది తీర్పుచెప్పారు.

ప్రాసిక్యూషనుకు పి. పి. శ్రీ శ్రీనివాసులు– వారికి సహాయంగా శ్రీ పి. వి. నరసింహం, శ్రీ టి. రామమూర్తిగారలు; ముద్దాయిలపక్షంగా శ్రీ మల్లిగ సుందర రామరెడ్డి, శ్రీ ఎన్. రంగనాథంగారలు వాదించారు.

### హోటల్ రేట్లు పెరిగాయి!

అన్నిచోట్లా ఎవరెవరో గెల్చారని ధరలు తగ్గుతుంటే నెల్లూరు హోటళ్ళలో మాత్రం ఫలహారాల రేట్లు పెరిగి కూర్చున్నాయి–రెండిడ్లీ: 25 పైసలు; దోశ: 25 పైసలు ఇట్లా వరసగా పెరిగాయి. నెల్లూరులో జనసంఘం గెల్చినందుకనా యీ ధరల పెరుగుదల, లేక హోటళ్లకు రాకూడదనా?

### నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| ములగొలుకులు | పుట్టి | 450-00 |

—

## హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ కొరవ)

మంత్రిచేస్తామని ముఖ్యమంత్రి హామీనిచ్చారట. నిజమెంతో తెలియదు. టిక్కెట్టు రాలేదుకనుక పోటీచేయలేదీయన. కాని అతనికిగల పరిపాలనానుభవం దృష్ట్యా, కౌన్సిల్లోనైనా ప్రవేశపెట్టించి మంత్రివర్గంలోకి తీసుకుంటారని ఒకవార్త ప్రచారంలో వున్నది. ధృవపడలేదు.

ఇహ స్త్రీలపక్షాన ఎవరిని తీసుకుంటారని? మాజీమేయర్లు ఇద్దరు రమణీమణులు– కుముదినీదేవి, సరోజినీపుల్లారెడ్డివున్నారు. శ్రీమతి సరోజినికి అనుకూలంగా ఇద్దరు మంత్రులు చెన్నారెడ్డి, గురుమూర్తి వున్నారు. కుముదినీదేవికి ప్రధాని ఇందిర సిఫార్సు వుందట. సరోజినికి, స్వర్గీయ శాస్త్రి సతీమణి ఆశీస్సులుండట. ఆఆశీస్సుబలంతోనే ఆమెకు కాంగ్రెస్ టికెట్టు లభించింది. కుముదినీదేవిని మంత్రిచేస్తే, తిరుగుబాటు వర్గానికి ప్రాతినిధ్య మిచ్చినట్లవుతుంది. కనుక అవకాశాలామెకే అధికం. వీరిద్దరుకాక కమలకుమారి, ఇందిరిగార్ల పేర్లుకూడా వినవస్తున్నాయి.

డాక్టరు లక్ష్మీనరసయ్య ఎన్నికలకు ముందే ముఖ్యమంత్రికి సన్నిహితులయారు. వెనుకబడిన తరగతుల పక్షాన ఆయనకు మళ్ళీ అవకాశం లభించవచ్చునంటున్నారు. కాని ఇందుకు ముఖ్యమంత్రివర్గంలో వ్యతిరేకత చాలావుంది. కొండా లక్ష్మణ్‌బాపూజీకి అవకాశ మివ్వాలని కొందరు కోరుతున్నారు.

అలాగే కె. వి. నారాయణారెడ్డి, జె. చొక్కారావు, జె. వి. నరసింగరావు గారలుకూడా మంత్రులు కాదలచుకున్నవారి జాబితాలోనున్నారు. వీరిలో పెయిద్దరికో అవకాశం లభించవచ్చును. వీరు, వీరికి సంబంధించిన వ్యక్తులు "ఆనంద నిలయం" చుట్టూ తిరుగుతున్నారు. వీరందరిని సంతృప్తిపరచడం ముఖ్యమంత్రికి కష్టంకావచ్చును.

ఏ. సి. సుబ్బారెడ్డిలాంటివారిని ఒకరిద్దరిని తిరుగుబాటు వర్గానికిచెందినవారిని తీసుకొని ఆపార్టీలోని అన్ని వర్గాలకూ ప్రాతినిధ్యంయిచ్చి రాష్ట్ర రాజకీయాల్లో సౌహార్ద్రతా యుగాన్ని ప్రారంభించాలని కొందరు ముఖ్యమంత్రికి హితులైనవారు భావిస్తున్నారు. కాని ఇందుకు వ్యతిరేకంగా ఉన్నవారుకూడా పలువురు లేకపోలేదు. వీరి వత్తిడిని ముఖ్యమంత్రి అధిగమించగలరో లేదో చూడవలసివుంది.

కాంగ్రెస్ తప్పకుండా 170 స్థానాలు గెలుచుకుంటుందని బాధ్యతగల కాంగ్రెస్ నాయకులు చెబుతూవచ్చినప్పటికి, రాష్ట్రంలోపర్యటించినప్పుడు 150స్థానాలు దక్కితే హెచ్చుఅనిపించింది. కాంగ్రెస్ విజయంకాని, ముఖ్యమంత్రి విజయంకాని లభించిందంటే కారణం, కాంగ్రెస్ క్రితం మూడు ఎన్నికల్లోను ఓటమిపొందిన జిల్లాల్లో హెచ్చుసీట్లను కైవసం చేసుకొనడంలోనే ఉంది. ఉదాహరణకు గుంటూరు జిల్లాలోని మొత్తం 24స్థానాల్లో కాంగ్రెసుకు 19 వచ్చాయి. 1962 ఎన్నికల్లో మొత్తం 25లో 11 మాత్రమేవచ్చాయి. ఖమ్మంలో 62లో 8 వస్తే ఈసారి 7; నల్లగొండలో 4 కిందులు ఈసారి 8 వచ్చాయి. కడపలో క్రితంసారి 2 వస్తే ఈసారి 7 వచ్చాయి. ఈ నాలుగుజిల్లాలలో అదనంగా స్థానాలు లభించినందువల్లనే శ్రీకాకుళం, తూర్పుగోదావరి, కర్నూలు, నిజామాబాదు, హైదరాబాదుజిల్లాలలో కాంగ్రెస్‌అభ్యర్థులు బాగా పరాజయం పొందినప్పటికి, కాంగ్రెస్‌కి మొత్తంమీద మెజారిటీవచ్చింది.

క్రితం శాసనసభలోని మొత్తం 300 స్థానాల్లో కాంగ్రెస్‌కి 175 వచ్చాయి. ఈసారి మొత్తం 287 లో 165 వచ్చాయంటే, కాంగ్రెస్‌కి పూర్వంకంటే హెచ్చు బలం కుదిరిందని చెప్పడానికి వీల్లేదు. సర్కారు జిల్లాల్లో 73, రాయలసీమలో 28, తెలంగాణాలో 65 స్థానాలు కాంగ్రెసుకు వచ్చాయి. క్రితం ఎన్నికల్లో సర్కారులో 86, రాయలసీమలో 24, తెలంగాణాలో 65 వచ్చాయి.

— (28-2-67)

## ఏ. సి. కి మంత్రిత్వం

(మొదటిపేజీకొరవ)

అనే ప్రశ్నలుకూడా చర్చించబడుతున్నవి.

ఒక మార్గంనుండి తెలుస్తున్నదాన్నిబట్టి ఏ. సి. సుబ్బారెడ్డిగారికి స్థానం కల్పించుటకు ప్రయత్నం జరుగుతున్నది; సమైక్యవాదులకు రెండుమూడు స్థానాలు యివ్వబడవచ్చుకాబట్టి, ఏ. సి., నూకల రామచంద్రారెడ్డిగారలను తీసుకొనే అవకాశముంది. ఇదీ ఒకమార్గంలో తెలిసిన వర్తమానం. ఏ. సి. మంత్రివర్గంలోకి తీసుకోబడవచ్చుననే వదంతి గురువారంనాడు హైదరాబాదు రాజకీయ వర్గాలలో తీవ్రంగానే వ్యాపించి వుండినది. దీనికి తగినట్లు ఏ. సి. గురువారం సాయంత్రం ముఖ్యమంత్రిని వారినివాసంలో కలుసుకొం సమాలోచనలు జరపడం జరిగింది. ఏ.సి తనంతటతానుగాపోయి బ్రహ్మానందరెడ్డిగారిని కలుసుకున్నాడో, లేక ముఖ్యమంత్రి పిలుపుమీదనే పోయాడో తెలియలేదు ఎట్లయితేనేమి కలుసుకోవడమే అసాధారణమైన విషయం; అది కేవలం మర్యాదకొరకు జరిగిందిగా వుండదని కొందరి వూహ.

బ్రహ్మానందరెడ్డిగారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని డాక్టరు చెన్నారెడ్డితోపాటు రాజ్యసభ సభ్యులైన శ్రీ రఘునాథరెడ్డి కూడా ఒక ప్రకటనచేశారు. రఘునాథరెడ్డి పుత్రయుద్ధుడేఅయినా; ఏసికి సన్నిహితుడు, శ్రేయోభిలాషి. అటువంటి రఘునాథరెడ్డి ఏ. సి. పోటీరంగంనుండి విరమించకముందే, బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన్ని సమర్థిస్తూ బహిరంగ ప్రకటన చేయడంలో నిగూఢమైన కారణమేదైనా వుండితీరాలని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఏ. సి. ని బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో చేర్చుటకు ఇరుపక్షాలవారినుండి గట్టి ప్రయత్నం జరుగుతున్నదనుటకు రఘునాథరెడ్డి ప్రకటన నిదర్శనమని అభిప్రాయపడుతున్నారు. ఏ.సి. మంత్రిత్వం విషయంలో చెన్నారెడ్డి వంటివారిని రఘునాథరెడ్డి సుముఖులను చేయ ప్రయత్నించి వుండవచ్చునని కూడా కొందరివూహ.

ఇక రెండోవర్గంనుండి తెలుస్తున్న దానినిబట్టి ఏ. సి. ని ఏ పరిస్థితుల్లోను తీసుకోకూడదనే ప్రతిఘటన ముఖ్యమంత్రి అనుయాయులనుండి తీవ్రతరంగా వున్నట్లే తెలుస్తున్నది. ఈ విషయంలో అనేకమంది బ్రహ్మానందరెడ్డిగారినికలుసుకొని అనందిగ్ధమైన మాటలలో తమ అభిప్రాయాలు వెలిబుచ్చినట్లు; నెల్లూరుశాసనసభ్యులు, మంత్రులు కూడా ఈసందర్భంలోనే ముఖ్యమంత్రిని కలుసుకున్నట్లు తెలిసింది. ఏ. సి. కి మంత్రిత్వం ఇవ్వాలనే ఒత్తిడికంటే, ఇవ్వకూడదనే ప్రతిఘటనే ఎక్కువగా వున్నట్లు తోస్తున్నది. బ్రహ్మానందరెడ్డి పతనానికి పనిచేసినవ్యక్తి ఏ. సి. అని, కూర్చున్న కొమ్మనే నరకుటకు ప్రయత్నించినవాడని, ఈనాడు స్వతంత్రసభ్యులతో బనకాంగ్రెస్ నిర్మాణానికి కృషిచేస్తున్నవాడని, అలాంటి వ్యక్తికి మంత్రిత్వంలో స్థానమివ్వడం తిరుగా తగాదాలను కొనితెచ్చుకోవడమేనని ఈ ప్రతిఘటించేవారివాదన. ఏ.సి.కి మంత్రిత్వమివ్వడం తమందరికీ ద్రోహం చేయడమేనని ముఖ్యమంత్రిని హెచ్చరించినవారూ లేకపోలేదంటున్నారు.

ముఖ్యమంత్రి మాత్రం 'వినదగు నెవ్వరు చెప్పిన' అనే వైఖరిలో వున్నారని; మంత్రివర్గ నిర్మాణాన్ని గూర్చి వారి అభిప్రాయాలు, ఆలోచనలు ఇంతవరకు వెల్లడి కాలేదని చెప్తున్నారు. ఏ. సి. సుబ్బారెడ్డిగారు బయట వున్నందువల్ల ఎక్కువ నష్టమా, మంత్రివర్గంలో వున్నదానివల్ల ఎక్కువ నష్టమా అనేది బేరీజు వేసుకొని, ఆ పిమ్మట ముఖ్యమంత్రి ఏనిర్ణయానికైనా రావచ్చునని కొందరి వూహ.

మూడురోజుల క్రితం వర్తమానాన్ని బట్టి ఏ. సి. తనకు నూటికి నూరుపాళ్ళు మంత్రిత్వం లభించదనే ధృడాభిప్రాయంలో వుండినాడని, హైదరాబాదులోనే వేరే వసతి గృహం తీసుకొని అధికార నివాసాన్ని దాదాపు ఖాళీ చేసేశారని తెలుస్తున్నది. పోటీని విరోధించిన సంజీవరెడ్డిగారి పట్లకూడా అసంతృప్తిని వ్యక్తపరుస్తున్నారట. ఢిల్లీలో తనపదవీరక్షణ కోసం ఇక్కడ పోటీ లేకుండా చేసి సమైక్య వర్గాన్ని సంజీవరెడ్డి నాశనం చేశాడనే పందావూరితమైన పలుకులు ఏ. సి. అంతరంగికుల నుండి వస్తున్నవని విన్నవారు చెప్తున్నారు. ఓటమితెలిసి పోటీ చేయాలనే పట్టుదలలో వు.డి, విరోధించిన సంజీవరెడ్డి మీద ఆగ్రహం వహించిన ఏ. సి. కడకు బ్రహ్మానందరెడ్డిగారి పేరును ఎట్లా ప్రతిపాదించారోనని ఆశ్చర్యపడుతున్నారు. ఈ రెండురోజులలో ఏదైనా మార్పు సంభవించిందా అని కొందరు అనుమానిస్తున్నారు.

మొత్తానికి ఏ. సి. కి మంత్రివర్గంలో స్థానముంటుందనిగాని, వుండదనిగాని యిదమిద్ధంగా చెప్పలేము.

• • •

ఈసారి స్పీకరుగా శ్రీ పి. వి. నరసింహారావు గారుంటవచ్చునని ముందు వూహించడం జరిగింది. కాని దానికి వారు సుముఖంగాలేరని, వారు మంత్రిగానే తీసుకోబడవచ్చునని తెలుస్తున్నది.

స్పీకరు పదవికి అనంతపురంజిల్లాకు చెందిన శ్రీ కె. వి. వేమారెడ్డిగారు వుండవచ్చునని వాకవదంతి.

—మా ప్రత్యేక ప్రతినిధి.

——

# ఎలక్షన్ ముచ్చట్లు—ముగింపు సమీక్ష

ఎలక్షన్లయిపోయాయి; ఫలితాలు ప్రకటిత మయ్యాయి; గెల్చిన, ఓడిన సభ్యులందరూ దాదాపు హైదరాబాదుకు పోయారు; నాయకుని ఎన్నిక కూడా పూర్తి అయింది; ఈ పత్రిక పోస్టల్ అటందరలలో పాఠకుని చేతికి చేరేసరికి, కొత్త మంత్రుల ప్రమాణ స్వీకార వార్తనుకూడా ఆకాశవాణి వినిపించివేస్తుంది. విద్యుద్వేగశంతో దొర్లిపోతున్నది చరిత్ర. ఎలక్షన్ ముచ్చట్లు ముగింపుగా ఒకడుగు వెనక్కు వేసి అన్ని నియోజకవర్గాలను ఒక్కసారి సమీక్షిస్తాను.

♣

దర్శిలో మహానంద గెల్చాడు. మామూలు గెలుపుకాదు; ఘనమైన గెలుపే. ఈసారి మహానందకు తన విజయం కండ్లకు కట్టినట్లుంది. ముప్పయి ఏళ్లుగా ప్రజాసేవా రంగంలో వున్నాడు; రాజకీయాలలో తిరుగుతున్నాడు; రెండు సార్లు శాసనసభకు పోటీచేసి ఓడిపోయాడు; ఈసారి కాంగ్రెస్ అభ్యర్థిత్వావకాశం లేకపోయింది; అవమానము, ఆరాటము ఎక్కువై పోయాయి; తెగింపు దోరణిలో పడిపోయాడు; అందరినలహాలు పెడచెవిని పెట్టాడు. ఇంత మూర్ఖంగా ఎందుకు వ్యవహరిస్తున్నాడా అనిపించింది. విజయం కండ్లముందు ప్రత్యక్షం కావడం, అంత్యరాణి మెల్కొల్పడం ఆ మొండి పట్టుకు కారణమని ఇప్పుడనుకో వలసివస్తున్నది. నాలుగు తిట్టినా ఒక గుమ్మడి దబ్బలు సమానం కాదంటారు. ఎవరెన్ని అనుకున్నా మహానంద ఎం. ఎల్. ఏ. అయ్యాడు; చిరకాల వాంఛను తీర్చుకున్నాడు.

రాజకీయాలలో దొర్లడు పుచ్చకాయ అయినాడని, కాంగ్రెసుకు దరఖాస్తుపెట్టి తిరుగుబాటు చేశాడనే అసంతృప్తి, నిమిత్త తప్పు; మహానంద శాసనసభలో దక్షిణ ప్రాతినిధ్యం వహించదగిన, వహించవలసిన చైతన్య వంతుడైన వ్యక్తి. కాంగ్రెస్ సభ్యుడుగా ఎన్నికై వుంటే, ఆ కాలాకాకు ఇప్పటికంటే ఎక్కువసేవ చేయగలిగే వాడేమోనని మా అభిప్రాయం.

తిరుగుబాటుచేసి గెల్చిన కాంగ్రెస్ వాదులు 40 మంది చేరి జనకాంగ్రెస్‌ను ఏర్పాటుచేశారనే వార్త వచ్చింది. అందులో మహానంద ఒకడుగా వుంటాడేమో! మహానంద హైదరాబాదుకు బ్యాంకుపాంగణం నుండి పొంటాపొంటిగా బయలుదేరి పోవడాన్నిబట్టి, ఈ జనకాంగ్రెసుకు వి. సి. ప్రోత్సాహమేమైనా వున్నదా అనేసందేహం కలుగుతున్నది. నిజం తెలియకుండా వూహించడం మంచిదికాదు.

మహానంద శాసనసభ్యుడుగా మంచి పేరుతెచ్చుకోవాలని, పాపులర్ కావాలని, తిరిగి కాంగ్రెస్ ప్రవేశించేసి, నిజకదస్వభావాన్ని అలవాటు చేసుకొని, అభివృద్ధిచెందాలని ఆకాంక్షిస్తున్నాము.

♣

పొదిలిలో నారాయణస్వామి అనుకున్నట్లుగానే విజయం పొందాడు—కాని వూహించినంతగా మెజారిటీరాలేదు. నోరు లేనివాడు; కార్యకుశలుడు, వుత్తముడు, ఒడిదుడుకులు లేనివాడు.

♣

కనిగిరి ప్రప్రథమంగా కమ్యూనిస్టు బంధనాలను తెంచుకొని కాంగ్రెసుకైంది అయింది. ఆ ఘనత శ్రీ పులి వెంకటరెడ్డి గారిదే. పార్లమెంటుకు కాంగ్రెసు అభ్యర్థిగా చేసి నిజాయితీని రుజువుచేయకొన్నా శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికండీ రు 100కు

బహుమానం కూడా పొందాడు శ్రీ వెంకటరెడ్డి.

ఇక్కడే కాంగ్రెస్ సోషలిస్టులు సుత్తి కొడవలి ధరించడం ఎంత కరడుకట్టిన ముకతత్వవాదికైనా రుచించని విషయం. అదృష్టమండి యీసారి రాష్ట్రంలో కాంగ్రెస్ వచ్చిందికాని, లేకుంటే కాంగ్రెసు వాదులలోపుట్టిన తెగులకు కాంగ్రెస్ శంకరగిరి మాన్యాలు పట్టిపుండవలసింది.

♣

కందుకూరులో శ్రీ వెంచురామ నాయుడుగారు ఇంత మెజారిటీతో గెలుస్తారని కలలోకూడా అనుకోలేదు. వి. సి. వర్గీయులు, దివి వాళ్లు, కమ్యూనిస్టులు అందరూ కలిసినా నాయుడుగార్ని కదిలించలేకపోయారు. రామకృష్ణారెడ్డిగారి డబ్బూ పనిచేయలేక పోయింది. నాయుడుగారికి ప్రజాహృదయాలలోవున్న శాశ్వత స్థానమే ఈసారి వారికి రక్షగానిల్చింది.

వేడగావున్నవుడు, మంచి ప్రయత్నంలో వేసుకుంది? కాననద్యోదైవంతే మంత్రి బ్యానర్ కొండయ్య ఒక అభ్యర్థిగా వుండి వుండేవారు. కొండయ్య ఓటమివిషయంలో జాలికలిగేది, మనసుకుండేది ఇక్కడే.

శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు వంతం నెగ్గించుకున్నారు; విధ్వంసక విధ్యలో సాటిలేని వాడనిపించుకున్నారు; నర్వేపల్లి సాంప్రదాయాన్ని కాపాడుకున్నారు. అయితే ఈ సాంప్రదాయం ప్రకారం వేమారెడ్డి వెంకురెడ్డిగారివలెనే సుబ్బానాయుడుగారు కూడా ఒకనాడు ఎదురు తిరగవలసి వుంటుంది. మూడవ్వేవంలో అనుభవాలు కూడా మరచి పోవడం మానవ స్వభావంకాబోలు!

కావలి నియోజకవర్గంవారు ఒక అర్హుడైన, కార్యదక్షుడైన అభ్యర్థిని నిరాదరించారు. నిదానంగా నైనా పొరపాటును

## 48 వేల మెజారిటీతో దశరథరామరెడ్డి విజయం



శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారిలో అన్ని అర్హతల సంగమం కనపడుతున్నా; ఆయనలో రాజకీయమైననిర్లిప్తత, నిరాసక్తత వంటివి ఎంతగా కనపడుతుందో, అదృష్టంకూడా అంతగానే కనపడుతుంది. లేకుంటే గెలవలేనేమో ననుకొంటూ పార్లమెంటు పోటీకి మొగ్గుకోవలసివచ్చినా అనూహితమైన 48,154 ఓట్ల మెజారిటీతో గెల్చారు. కావలి పార్లమెంటరీ నియోజకవర్గంనుండి. ఓట్ల వివరంచూడండి.

రేబాల దశరథరామరెడ్డి(కాం) 2,08,098
దివి కొండయ్యచౌదరి(స్వ.పా) 1,59,944
ఎం. వజ్రాల్బాశా (ఇండి) 18,430
చెల్లనివోట్లు 15,566

కావలి పార్లమెంటు నియోజకవర్గాలవారీ పోలింగ్ వివరం.

| నియోజకవర్గం | రేబాల దశరథరామరెడ్డి | దివి కొండయ్యచౌదరి | వజ్రాల్బాశా |
|---|---|---|---|
| దర్శి | 25299 | 31036 | 1471 |
| పొదిలి | 29379 | 20400 | 4790 |
| కనిగిరి | 40796 | 8517 | 3459 |
| ఉదయగిరి | 31366 | 21020 | 2412 |
| కందుకూరు | 33742 | 28512 | 1338 |
| కొండపి | 23772 | 24756 | 3391 |
| కావలి | 23678 | 25694 | 1569 |
| పోస్టల్ వోట్లు | 66 | 9 | — |

ఇక్కడ శ్రీ బత్తుల సుందరరెడ్డి ప్రభృతుల కృషి ప్రశంసనీయమైనది.

♣

గెలుపంటే శ్రీ రోశయ్యనాయుడుగారిదే గెలుపు! విజయుకర్ణం ఆశతోవుండిన నియోజకవర్గం ఇది. తిరగనందువల్ల, పరిచేసుకొనందువల్ల అనుమానం కలిగిందేగాని, లేకుంటే కొండపి ఎప్పుడూ కాంగ్రెసుదే. అసెంబ్లీలో పెదవి ఎత్తడనేగాని, రోశయ్యనాయుడుగారికి పెద్దమనిషి అనే గౌరవంవుంది. ఆ గౌరవమే ఆతని గెలుపుకు కారణం.

♣

కావలిలో కొండయ్య ఓటమిని విధి కృతమని తప్ప వేరేకారణం చెప్పలేము. అన్నిపార్టీలను, అన్ని వర్గాలను, అన్ని తర్గాలను కొండయ్య ఋదుర్కోవలసి వచ్చింది. వద్యవ్యూహంలో చిక్కుకున్న అభిమన్యుని దుందుడుకు ఆతని స్థితి. తనప్రపక్షులో, ప్రయత్నంలో లోపం లేకుండా చేసుకున్నాడు. దైవంగా, మొండిగా ఢీకొన్నాడు. అనితరసాధ్యంగా పోరాడాడు. వేదాంతం కాదుగాని, విధి

గ్రహించకుండా పోరు.

♣

ఉదయగిరిలో ధనెంకుల నరసింహంగారిది గొప్ప విజయం. పార్టీ ఏదైనా కానివ్వండి— తాను నమ్మిన దానికోసం ప్రాణమిచ్చే చిత్తశుద్ధిగల రాజకీయవాది. ఈసారి ఆతనికి కాంగ్రెస్ వాదుల సహకారం లభించింది. 'డబుల్ విక్టరీ' (వది వేల మెజారిటీ ఈ నియోజకవర్గంలో ఇంతవరకు ఇంకెవరికీ రాలేదు) పొందాడు. నూటికి నూరుపాళ్ల స్వతంత్రపార్టీయుడు.

♣

కోవూరులో మేము చెప్పనే చెప్పాము అదృష్టంతో పాటు వేమారెడ్డి వెంకురెడ్డి పరుగు దీశాడన్నారు. కోవూరు నియోజకవర్గంలో, కొత్తవాడైన వెంకురెడ్డి, కమ్యూనిస్టులు— కాంగ్రెస్ విధ్వంసక కాండమధ్య, ఎనిమిదివేల మెజారిటీతో గెల్చాడంటే ముఖ్యమైన ప్రేమ పేరుకోవలసిన విషయమే! దనవంతులు ఎర్ర రంగు పూసుకొని తిరగడం గ్రామాలలో మంచి మార్పును తెచ్చింది. కోషన్న

కల్పించింది, పట్టుదలను పెంచింది. వెంకురెడ్డిగారికి తెలియకుండా సహాయపడింది దువ్వూరు బలరామరెడ్డిగారి స్వగ్రామంలో కూడా కాంగ్రెస్ అభ్యర్థికి మెజారిటీ రావడం, రెండుమూడు వేల రోటు వుండుందనుకున్న ఇందుకూరు పేట ఫిర్కాలో రెండువేల మెజారిటీ రావడం ప్రజాచైతన్యం వల్ల జరిగిందిగాని, కాంగ్రెస్ అభ్యర్థి ప్రయత్నం వల్లకాదు. ఎర్రజెండాలు కట్టుకున్న కార్యకర్తలు కోవూరు ప్రజలు శలిపాఠం చెప్పారు!

♣

మేనకూరువాళ్లు, దొడ్లవాళ్లు కలను కున్నంపుకు ప్రతిష్ఠ నిలబెట్టుకున్నారు— ఇటు ఆల్లూరులో, అటు ఆత్మకూరులో. నంస్థపేరేశాటు, అభ్యర్థిబలమూ గెలుపుకు అవసరమని అల్లూరు ఫలితం చాటుతుంది. పాపిరెడ్డిగారు మంచితనము, అభ్యుదయ భావాలు, రాజకీయాలలో ప్రవేశము, సేవానక్తిగల యువకుడు. ప్రజా సాన్నిహిత్యాన్ని పెంచుకుంటే, బాగ రాణించగలడు. అనతికాలంలో పైకిరాగలడు.

ఈ ఎన్నికలో సాధ్యమైన మేనకూరు-దొడ్ల స్నేహ సామరస్యాలు శాశ్వతం కాగలిగితే, బుచ్చి రాజకీయాలలో ఇతరుల ప్రవేశానికి, ఒకరిమీదకు ఒకర్నివుసికొల్పి తమ రాజకీయాలకు వునయోగ పెట్టుకోడానికి అస్కారముండకూడదు!

♣

కొండయ్యవలెనే మరో అదృష్టహీనుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి. వీరిద్దరి ఓటమి జిల్లాకు కొరతే!

ఆత్మకూరుకు ఆనం సంజీవరెడ్డి ఎంతో చేశాడు; ప్రజా విశ్వాసానికి పాత్రం కాదగినంతగా చేశాడు; ఓటమ్మని దను వుగా, సాధికారంగా అడగగలిగినంతగా చేశాడు; వికాసనమ్యమూ మానసంత త్తోదను నియోజకవర్గంమీద చూపాడు. ఇంతచేసి ఓడిపోయాడంటే, అత్మీయమైన తన ఆత్మకూరు ప్రాంతమే (దువ్వూరు ఫిర్కాలో దొడ్ల,మేనకూరువార్ల విజ్ఞతైనాదా దావు సగంవోట్లు సంపాదించుకోగలిగాడు) తనను త్రోసివేసిందంటే ఎందువల్లనో, విమిలోచనమూ ఆత్మ వరిశీలన చేసుకోడం అవసరం.

నేరుగా సామాన్య ప్రజలలోకి చొచ్చుకొని పోవడం; ప్రతిఒక్కరిని కలసుకోవడం; నమ్మడం, దీనంగా, వినమ్రస్వరంగా ప్రార్థించ వడడం, ఆదరణకు అర్హుడనే ప్రజాభిప్రాయానికి పాత్రంగావడం పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారి విజయంలోని రహస్యం. ఇరువదినాయుడు గారిని దూరం చేసుకోవడం ఎంత పొరపాటో సంజీవరెడ్డి ఈపాటికే గ్రహించి వుంటారనుకుంటాము.

♣

నెల్లూరులో జనసంఘానికి అనం వాళ్ళు వం పెట్టారు. దీనిఫలితం రేపు మునిసిపల్ ఎన్నికలలో కనబడబోతుందనుకొంటి.

పార్టీతో విభేదించలేక పోయినా, శ్రీ అన్నదాత మాధవరావు వ్యక్తిగా సామ్యుడు, స్నేహపాత్రుడు, నిరాడంబరుడు. జన సంఘం కార్యకర్తల అకుంఠిత దీక్ష, నిరుపమానమైన వారి సేవోత్సాహం, కర్తవ్య నిర్వహణ ప్రశంసనీయాలు. విద్యార్థి యువజనం ఎంతకలలో ఎంత వుడుమాగవడుతుందో, ఎంతటి ప్రభావాన్ని కల్పిస్తుందో జనసంఘంవారు చాటి చెప్పారు. కాంగ్రెస్ వాదులైనవారు వీరిని చూచి నేర్చుకోవలసి వుంది.

ఈ ఆధునాతన ఎన్నికలకు రామ నయ్యగారు దాటేసి, ఎదీగాశ, నమ్య

మోనపోయాడు. రామస్వయ్యగారివంటి దేశభక్తులు, త్యాగిశీ, వృద్ధ కాంగ్రెస్ వాదికి పరాజయం సంభవించడం బాధాకరమైన విషయం.

నెల్లూరు నియోజకవర్గానికి సంబంధించిన చింతారెడ్డిపాళెం కేంద్రంలో ఓట్ల వివరం చూడండి—

ఒక బూత్‌లో—

| | |
|---|---|
| కాంగ్రెస్ | 62 |
| జనసంఘం | 397 |
| రైట్ కమ్యూనిస్టు | 74 |
| లె కమ్యూనిస్టు | 30 |

రెండవబూతులో—

| | |
|---|---|
| కాంగ్రెస్ | 54 |
| జనసంఘం | 400 |
| రై. క. | 45 |
| లె. క. | 35 |

చింతారెడ్డిపాళెం పోలింగు అంటే శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి వ్యక్తావమన్న మాట!

♣

నర్వేపల్లిలో నానాదాన్నపరేగెలువలేదు; దాశేరి విసరిన రామిరెడ్డి దశరథరామ రెడ్డి గెలువలేదు! అదృష్టం, కేవలం అదృష్టం, వేమయ్యనే వరించింది. అంతే!

కోటవల్లిగూడూరు ఎద్దులకూడా సైకిల్ తొక్కాయంటే చాల విచారం కలిగింది.

♣

గూడూరు పోలింగు అంటేను అసాంతం చూస్తే నల్లపరెడ్డి సోదరులు కనబడుతున్నారేగాని, సిద్ధయ్యనాయుడు కనబడరు. నాయుడుగారే అన్నారట—నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డికయితే గెల్చి వుండును అని. నిజమే! ఇప్పటికైనా సూర్యం లేదుగదా!

♣

రాపూరులో ఫలితం అనూహితమైనది కాదుగాని, మెజారిటీ ఆశించనిదే. వి. సి. వదివేలన్నాడట; అంతో వెయ్యో ఎక్కువే వచ్చాయి. ఎ. సి ఎన్నికకు నొమ్ముకునే వారులేరు.

♣

సూళ్లూరుపేటలో శ్రీ ఒద్దెపూడి పేరరెడ్డి—

వెంకటగిరిలో రాజాగారలు—

తమ ఆధిక్యతలను రుజువుచేసుకున్నారు.

♣

ఎన్నికలైపోయాయి; ఇకనైనా ఇరు వర్గాలు స్పర్ధలుమాని, సామరస్య ప్రయత్నానికి పూనుకోవడం అభిలషణీయం.

**శిరిసిల్ల డి॥ ము॥ కోర్టులో**

జిల్లా — కరీంనగర్

O. S. No. 11 of 1967.

(1) రాంశాస్త్రి రాములు (మైనరు) by Next friend అల్. శకుంతల (2) రాంశాస్త్రి శకుంతలా —వాదులు.

(1) రాంశాస్త్రి రామశాస్త్రు—ప్రతివాది.

లేటు రాంశాస్త్రి వెంకట్రామయ వారసులుగా తమను డిక్లేర్ చేయుటకు వాదులైనందున దావా దాఖలు చేసినారు. నదరు దావా వాయిదా 16-3-67 తేదిన ఉదయం 11 గంటలకు గలదు. అక్కతేదిన గలవారు యెవరైన నదరు వాయిదా రోజు కోర్టులో మనవి చేసుకోని యెడల ఏక పక్షంగా తీర్పు ఇవ్వబడును.

—అర్. యం. కమలాకరరావు, వాదుల అడ్వకేటు.

## జమీన్‌రైతు

సంవత్సరం చందా ... రు. 12-00
6 మాసములకు ,, 7-00
అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

## నెల్లూరు మునిసిపాలిటీ
## టెండరు నోటీసు

1967-68 సంవత్సరమునకు కావలసిన స్టేషనరీ, టైప్‌రైటింగ్ సామానులకు నెల్లూరు మున్సిపల్ సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసరువారిచేత 10-3-67 తేది సాయంత్రం 4 గంటల లోగా సీలు వేయబడిన టెండర్లు స్వీకరింపబడును. వచ్చినటువంటి టెండర్లు ఆ రోజే సాయంత్రం 4-30 గంటలకు మున్సిపల్ ఆఫీసునందు అందరి టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరు షెడ్యూళ్ళను వాటి నిబంధనలను రెండు రూపాయలు (ఒక్కొక్క దానికి) మునిసిపల్ ఖజానాలో చెల్లించిన మీదట పొందవచ్చును. టెండరు పెట్టదలచువారు ఈ క్రింద కనబరచిన టెండరు డిపాజిట్లు కట్టవలయును.

(1) స్టేషనరీ సామానులకు రు. 200/-
(2) టైప్‌రైటింగుసామానులకు రు. 50/-

నిర్ణయింపబడిన కాలములో రాని టెండర్లు స్వీకరింపబడవు. మిగతా వివరములు యేమైన కావలసినచో మున్సిపల్ ఆఫీసునందు తెలిసికొనవచ్చును.

యన్. యం. ముర్తుజా,
సెక్రటరీ మరియు స్పెషలాఫీసరు,
నెల్లూరు మునిసిపాలిటీ.

## నెల్లూరు జిల్లా కోర్టులో
O. P. No 9 of 1967
సోమరాజుపల్లె సుందరరామారావు
.... —పిటిషనరు.

పిటిషనరు యొక్క మైనరు కుమారి తలకొలాకా, కోగిలి గ్రామములోని భూములను నాయుడుపేట ల్యాండు మార్టుగేజి బ్యాంకివారికి సెక్యూరిటీ యిచ్చి బ్యాంకును కొనుటకు రూ. 20,000/- లు అప్పుతీసుకొనుటకు గార్డియనునైన పిటిషనరుకు అనుమతి యిప్పించమని కోరుచు దాఖలు చేసిన పిటిషను 9-3-67 తేదికి వాయిదా వేయబడియున్నది. యిందుకు ఆక్షేపణలు గలవారు ఆ రోజున పగలు 10 గంటలకు పై కోర్టులో తెలుపుకొనవచ్చును.

—మామిడిపూడి రామకృష్ణయ్య.
అడ్వకేటు.

## నెల్లూరు జిల్లా జడ్జిగారి కోర్టులో
## నెల్లూరు
O. S. No. 11 of 1966 మరియు
I. A. No. 224 of 1966.

O. S. No. 11 of 1966,
(1) నూరిశెట్టి కృష్ణయ్య (2) విశ్వనాథ గురవరాజు —వాదులు - పిటిషనర్లు.
(1) పెళ్లేటి వెంకటకృష్ణారెడ్డి
(2) పెళ్లేటి గోపాలకృష్ణారెడ్డి
(3) పెళ్లేటి శకుంతలమ్మ
(4) పెళ్లేటి శ్రీదేవమ్మ
(5) అల్లారెడ్డి సుదర్శనమ్మ
(6) మారంరెడ్డి సులోచనమ్మ
(7) అల్లారెడ్డి జయలక్ష్మమ్మ
—ప్రతివాదులు - రెస్పాండెంట్లు.

## నోటీసు

పై దావాలో రెండు, నాలుగు ప్రతివాదులకు పై ఐ. ఏ. నె. 224/1966 రులో రెండు, మూడు, నాలుగు రెస్పాండెంట్లకున్నూ నోటీసు నిమిత్తమై 23-3-1967 తేదిన పగలు 10-30 గంటకు వాయిదా వేయబడియున్నది. హాజరుకాని యెడల ఏకపక్షమున విచారించి తీర్మానించబడును.

—మొగిలి లీలామోహన్;
వాదుల పిటిషనర్ల అడ్వకేటు.

# శివారెడ్డి పద్యాలు

### కేరళ

కేరళ ప్రజలకు తక్కువ
దూరదృష్టి, వారు మిగులందురదృష్టులు, వై
నా రష్యా కాయీలకు
వారొటిద్దారు గాలివాటము తండ్రి!

ఇండియాలో దీనికింక వైద్యములేదు
నాడిపట్టిచూచె నాథుడెవడు
లేడు, సోవియటుకో, లేదంటె చైనాకొ
పాసుపోర్టు యిచ్చి పంపితె మేలు!

తప్పు నీదిగాదు అప్పా నప్పా దెచ్చి
పప్పు వుప్పుతోటి పెట్టిదియిచ్చి
కష్టకాలమందు కనికరించిన ఢిల్లి
యేలికలది పైన పాలకులది!

ప్రజలు తప్పుజేస్తె, పావ వంకిలమందు
ఆడుగుబెడితె, చెడితె, అందులైతె
దిమ్మ పెద్దజేసి మీకు పెత్తనమిస్తె
యెుగ్గు యిండియాకు సిగ్గుచేటు!

పాయ్యేకాలమునకు పుట్టింది దుర్బుద్ధి
నీవు బాగుపడవు నిజము కేర్ల!
కత్తినుత్తిలోళ్ల కైవశం జేశావు
రాష్ట్రపాల్న ప్రమారాశ, ఖర్మ!

### కామరాజు

కామరాజు యిండ్య కాంగ్రేసు ప్రశిడెంటు
ఎన్నికల్లో దెబ్బ దిన్నడన్న
వార్తదెలిసి వేయి వ్రక్కలైపోయింది
గుండెకాయ, ప్రజలు గ్రుడ్డివారు!

మంది గిట్టడంల ఎంచేతనోగాని
యిండియాలో ప్రజలకిదొక జాడ్యం
యిది డెమాక్రసీకి ఏర్డాంపులిది ప్రజా
స్వామ్యమునకు ప్రజలసాధ్యశ్యము!

చింతగుంది నాకు, విద్యార్థి అతడేడ?
న్యాయకోవిదుండు నాడరేడ?
పోటీజేసి వోడిపొయ్యాడు అనిఅంటె
వీమనాలె విధిని రామరామ!

ఎన్నికలకు నమయమిదిగాదు అని నేను
మొత్తుకున్న తమకు ముందుగానె
విన్నవించుకున్న వినవైతి నామాట
కన్ను లొట్టపోయె రామరాజ!

### రాష్ట్ర కాంగ్రేసు

అంధ్రరాష్ట్రమునకు అధినేతలయ్యారు
కాంగ్రెసోరు తిరిగి కాలుమోవ
గలిగినారు ఎట్లొ గండమ్ముదప్పింది
వరవాలేదు యింక పైవియర్సు!

రచ్చమీదకెక్కి రైటిస్టు లెఫ్టిస్టు
తమలోతాముజేరి తన్నుకోని,
మునువుటాల రాల తెనగారిపొయ్యారు
మధ్యలోనె క్లోసు మంచిన్యూను!

ఎన్నికల్లో తాము యెట్టైట్టబడ్డారొ
పైన క్రింద గ్రూపుపాలిటిక్సు!
వద్దుయింక మీకు వర్గపోరాటమ్ము
మఱచిపోండి దాన్ని మంత్రులార!

### కోవూరు కాంగ్రేసు అభ్యర్థి

కొటుకురానికొయ్య కోవూరు కాలాకా
కమ్యూనిస్టుపార్టి కంచుకోట
పీఠం పూడవెరికి పీకింగుకంపావు
పేరుదెచ్చినావు వెంకురెడ్డి!

### ఇచ్చి పెళ్లి

పార్వతమ్మ పెళ్ళి వంపాడు శుభలేఖ
తండ్రి రామరెడ్డి తరలిపొయ్యి
కంటినిండజూచ కళ్యాణమట్టమ్ము
తిరిగివచ్చి కాఫిదీసుకోని.

అందమైనకన్య, సౌందర్యవారాశి
పెళ్లికొడుకు, యింక పిండివంట
విషయమెత్తుకుంటె విందు స్వారస్యమ్ము
ప్రార్థిపోర్ది సెప్పలానుకుంటె!

—

## కోవూరు

(4 వ పేజి తరువ)

| | | | |
|---|---|---|---|
| విడవలూరు | 340 | 467 | 42 |
| ,, | 366 | 325 | 35 |
| పార్లపల్లి | 283 | 101 | 20 |
| ,, | 313 | 256 | 40 |
| మానేగుంటపాడు | 433 | 242 | 38 |
| రామన్నపాళెం | 383 | 124 | 19 |
| కొడవలూరు | 283 | 262 | 18 |
| ,, | 225 | 286 | 29 |
| గుండాలమ్మపాళెం | 622 | 88 | 20 |
| నాయుడుపాళెం | 288 | 114 | 25 |
| బొడ్డువారిపాళెం | 324 | 166 | 22 |
| కమ్మపాళెం | 459 | 166 | 60 |
| గండవరం | 349 | 283 | 13 |
| ,, | 337 | 251 | 7 |
| పెమ్మారెడ్డిపాళెం | 531 | 43 | 17 |
| నార్తు రాజుపాళెం | 296 | 242 | 51 |
| ,, | 308 | 263 | 49 |
| కోవూరు | 296 | 157 | 14 |
| ,, | 265 | 119 | 23 |
| ,, | 110 | 369 | 32 |
| ,, | 401 | 261 | 20 |
| ,, | 496 | 336 | 29 |
| ,, | 281 | 205 | 19 |
| ,, | 458 | 264 | 30 |
| జగదేవిపేట | 433 | 127 | 45 |
| ఇందుకూరుపేట బిట్ II | 425 | 324 | 54 |
| ,, | 432 | 302 | 55 |
| ఇందుకూరు పేటబిట్ I | 307 | 239 | 16 |
| ,, | 350 | 240 | 28 |
| ,, | 289 | 433 | 41 |
| సోమరాజుపల్లె | 275 | 210 | 34 |
| నరసాపురం | 271 | 316 | 12 |
| మైపాడు | 416 | 268 | 28 |
| ,, | 415 | 259 | 47 |
| కొరటూరు | 554 | 146 | 45 |
| పోస్టల్ ఓట్లు | 98 | 2 | 1 |

—

## గూడూరు

| [illegible] | [illegible] | [illegible] | [illegible] |
|---|---|---|---|
| మిట్టాత్మకూరు | 463 | 265 | 60 |
| వింధూరు | 171 | 660 | 35 |
| ,, | 203 | 672 | 26 |
| గూడూరు | 240 | 344 | 24 |
| ,, | 269 | 411 | 37 |
| ,, | 327 | 423 | 42 |
| ,, | 201 | 402 | 8 |
| ,, | 196 | 440 | 14 |
| ,, | 202 | 274 | 26 |
| ,, | 195 | 314 | 26 |
| ,, | 205 | 215 | 196 |
| ,, | 175 | 321 | 229 |
| ,, | 103 | 185 | 378 |
| ,, | 170 | 275 | 203 |
| ,, | 149 | 171 | 105 |
| ,, | 190 | 323 | 41 |



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి అత్యధిక మెజారిటీతో ఎన్నికైనఅభ్యర్థి శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి. స్వతంత్రపార్టీతరఫున తిరుపతి నియోజకవర్గంనుంచి పోటీచేశారు. వీరితోపోటీచేసిన కాంగ్రెస్‌అభ్యర్థి,తిరుపతిమునిసిపల్ చేర్మన్ శ్రీపి. ఎస్. గురవారెడ్డికన్నా శ్రీ ఈశ్వరరెడ్డికి34228వోట్లుఎక్కువచ్చాయి.మరిద్దరు యిండిపెండెంట్లకు డిపాజిట్ పోయింది.

| | | | |
|---|---|---|---|
| బూదనం | 531 | 393 | 56 |
| కడివేడు | 360 | 183 | 18 |
| ,, | 309 | 182 | 16 |
| పల్లిపేడు | 498 | 324 | 9 |
| కర్లపూడి | 313 | 484 | 56 |
| కొత్తపట్నం గోవిందుపల్లె | 91 | 442 | 6 |
| ,, | 84 | 404 | 12 |
| నెల్లూరుపల్లి | 406 | 419 | 19 |
| ,, | 381 | 383 | 36 |
| చిల్లకూరు | 467 | 131 | 48 |
| కేశవరం | 672 | 82 | 49 |
| పెదపరియ | 17 | 611 | 14 |

# బూత్‌లవారీ పోలింగ్ వివరం

| | | | |
|---|---|---|---|
| ,, | 298 | 331 | 17 |
| ,, | 325 | 323 | 33 |
| ,, | 152 | 354 | 31 |
| ,, | 106 | 355 | 48 |
| గంగవరం | 552 | 159 | 44 |
| పోతిరెడ్డిపాళెం | 390 | 270 | 37 |
| వడుగుపాడు | 344 | 347 | 18 |
| పాతవడుగుపాడు | 218 | 184 | 11 |
| ,, | 226 | 162 | 22 |
| ఇనమడుగు | 486 | 306 | 36 |
| ,, | 575 | 234 | 29 |
| జమ్మిపాళెం | 215 | 195 | 20 |
| లేగుంటపాడు | 359 | 327 | 24 |
| వేగూరు | 548 | 232 | 43 |
| ,, | 268 | 190 | 31 |
| ,, | 222 | 148 | 60 |
| మోడేగుంట | 416 | 117 | 27 |
| అన్నారెడ్డిపాళెం | 252 | 410 | 82 |
| ముదివర్తి | 349 | 239 | 49 |
| ,, | 312 | 186 | 55 |
| కుడితిపాళెం | 513 | 291 | 20 |
| గంగపట్నం | 372 | 274 | 20 |
| ,, | 358 | 271 | 29 |
| ,, | 344 | 312 | 27 |
| కొమరిక | 421 | 429 | 31 |
| ,, | 453 | 344 | 24 |
| ముదివర్తిపాళెం | 368 | 209 | 22 |
| నిడిముసిలి | 238 | 153 | 11 |
| లేబూరు బిట్ 1 | 305 | 151 | 9 |
| ,, 11 | 308 | 198 | 15 |
| పల్లిపాడు | 287 | 478 | 12 |
| కోడూరుపాడు | 89 | 297 | 4 |
| నారాయణరెడ్డిపేట | 210 | 565 | 44 |
| గుడివల్లిపాడు | 436 | 142 | 36 |
| జగదేవిపేట | 495 | 146 | 24 |
| ,, | 310 | 355 | 58 |
| ,, | 343 | 368 | 56 |
| ,, | 196 | 328 | 52 |
| ,, | 306 | 288 | 14 |
| ,, | 306 | 314 | 26 |
| ,, | 339 | 390 | 32 |
| ,, | 81 | 606 | 50 |
| తిక్కవరం | 225 | 455 | 18 |
| ,, | 250 | 405 | 18 |
| ఏరూరు | 119 | 533 | 18 |
| మోమిడి | 53 | 593 | 16 |
| ,, | 101 | 576 | 8 |
| తమ్మినపట్నం | 115 | 677 | 12 |
| చింతవరం | 132 | 587 | 25 |
| బల్లవోలు | 397 | 377 | 21 |
| ఉడ్తావారిపాళెం | 347 | 338 | 11 |
| ,, | 301 | 306 | 15 |
| పాలిచర్లవారిపాళెం | 308 | 253 | 11 |
| ,, | 3 9 | 203 | 14 |
| చిల్లకూరు | 273 | 323 | 20 |
| ,, | 262 | 330 | 23 |
| నెల్లటూరు | 178 | 318 | 8 |
| ,, | 174 | 272 | 12 |
| చెన్నూరు | 254 | 310 | 16 |
| ,, | 610 | 327 | 41 |
| ,, | 441 | 301 | 25 |
| ,, | 482 | 463 | 36 |
| తిప్పవరప్పాడు | 383 | 362 | 21 |
| ,, | 288 | 357 | 36 |
| కొమ్మనేటూరు | 399 | 509 | 24 |
| వెడిచర్ల | 181 | 517 | 14 |
| వెందోడు | 408 | 454 | 22 |
| కొండగుంట | 351 | 528 | 18 |
| అయ్యవారిపాళెం | 359 | 413 | 27 |
| ఓజిలి | 474 | 398 | 21 |
| ఓజిలి | 197 | 670 | 9 |
| ,, | 171 | 581 | 10 |
| కావులూరు | 37 | 846 | 6 |
| ,, | 18 | 679 | 11 |
| కురుగొండ | 213 | 637 | 12 |
| ,, | 162 | 536 | 27 |
| రుద్రవరం-పూనుగుంట | 556 | 45 | 20 |
| గూడలి | 410 | 132 | 26 |
| ,, | 384 | 129 | 26 |
| కోట | 626 | 115 | 26 |
| ,, | 674 | 125 | 12 |
| ,, | 668 | 111 | 50 |
| వంజివాక | 570 | 288 | 32 |
| బాలిరెడ్డిపాళెం | 294 | 525 | 29 |
| ,, | 266 | 520 | 23 |
| యరగాటిపల్లి | 194 | 353 | 7 |
| తిన్నెలపూడి | 436 | 467 | 29 |
| వాకాడు | 418 | 552 | 24 |
| ,, | 404 | 542 | 18 |
| ,, | 468 | 133 | 41 |
| కల్లూరు కొత్తపాళెం | 328 | 481 | 20 |
| నెల్లిపూడి | 237 | 143 | 17 |
| కొండూరు | 175 | 264 | 17 |
| తిరుమూరు | 312 | 442 | 18 |

—

ఒంగోలు
సంతనూతలపాడు
అద్దంకి
నియోజకవర్గాల బూత్‌వారీ పోలింగువివరం మరువారం 'జమీన్‌రైతు'లో చదవండి.
—సం.

జగ్గయ్యకు అభినందనలు

# పార్లమెంటు ప్రాంగణంలో పరిణతిచెందిన నటుడు

## —కొన్ని ఆశలు, మరికొన్ని కోర్కెలు

ఒక కళాకారుడు, రాజకీయాలలో కాలరెత్తడం మన దేశంలో అరుదు. సినీ నటుడుగా శ్రీ జగ్గయ్య ముమ్మూర్తులా కళారాధకుడు. ఆయన రాజకీయరంగ ప్రవేశం ఆశ్చర్యాన్ని కలిగించదు, శ్రీ జగ్గయ్యతో పరిచయం వున్నవారికి.


పార్లమెంటుకు ప్రజాప్రతినిధిగా ఎన్నికైన తొలినటుడు శ్రీ జగ్గయ్య. ఇది ఆంధ్రలోనేకాదు; అఖిలభారత స్థాయిలో నే ప్రథమస్థానం. ఈసారి ఎన్నికలలో పార్లమెంటుకు ఆంధ్రనుండి కాంగ్రెస్ విజయం

శార్వరి

శ్రీ జగ్గయ్యతో ప్రారంభించడం జరిగింది. 41 పోటీ స్థానాలలో శ్రీ జగ్గయ్య పేరు మొదటగా ప్రకటన జరిగింది. రెండవది. కమ్యూనిస్టులకు చెరగని కీర్తిగా, కంచు కోటగావున్న ఒంగోలు లోకసభస్థానాన్ని శ్రీ జగ్గయ్య కాంగ్రెసుకు అందజేసి ఘన కీర్తి సంపాదించారు. శ్రీ మాదల నారాయణస్వామిపైన గెలవడం అన్నది జరుగుతుందని కాంగ్రెసు ఊహించలేదు. జగ్గయ్య లాంటివ్యక్తి అయితే, యిటు కాంగ్రెసు ప్రభావం, అటు సినిమా గ్లామర్ జత అయి యీసారిఅయినా ఆస్థానం తమకు దక్కకపోతుందా అని అంచనావేశారు. అందనా దక్కగా ఫలించింది. దాదాపు 80 వేల మెజారిటీతో గెలిచిన శ్రీ జగ్గయ్యకు మూడున్నరకోట్లమంది ఆంధ్రుల ఆదరాభిమానాలు, ఆశీస్సులులభించాయి. రాష్ట్రంలో ఏప్రాంతంలో యెవరినోటవిన్నా ఒంగోలులో జగ్గయ్యపోటీయే–ఆయన గెలవాలనే ఆశనే వ్యక్తంచేశారు. ఆదివారి ప్రతిభకు కావలసిన నిజమైన అభిమానం.

రాజకీయాలలో ప్రతిష్ఠా స్థానాలలో గెలిచినవారి విలువఇంత అరచేతి మందాన పెరిగిపోతూవుంటుంది. వారు అమాంతం నాయకులైపోతారు, మంత్రులవుతారు. శ్రీ జగ్గయ్య స్థానం అలాంటిదే. ఈసారి కేంద్రంలో శ్రీ సంజీవయ్య ఓడిపోవడంవల్ల, ఆంధ్రుడైన మరొకవ్యక్తికి అవకాశం రావాలి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి రంగంలోలేదు. కనుక శ్రీ జగ్గయ్యకు ఒక మంత్రిపదవి ఖాయంగా రావచ్చేమో. రేడియో సమాచారశాఖ, లేదా సాంస్కృతిక వ్యవహారాలశాఖ లాంటిది శ్రీ జగ్గయ్యగారికి బాగా నచ్చుతుంది. ఆంధ్ర నాయకులు శ్రీ జగ్గయ్యను గెలిపించుకోవడమే కాక, వారికి సముచితస్థానం, పదవి సమకూర్చాలి.

భారతదేశం మొత్తంలో లోకసభకు ఎన్నికైన ఏకైక సినిమా నటుడుగనక, సినిమాకు జనజీవనంలో ఎంతో ప్రాముఖ్యతవున్నది. ప్రభుత్వానికి యెంతగానో ఆదాయంవచ్చే పరిశ్రమను గురించి



ఒకనాడు బంగారు స్వరంగల రేడియో వార్తాచదువరిగా, స్వర్గీయ గోపీచంద్ దింపితే దిగిన అలనాటి అందాల సినిమానటుడుగా, బి. ఎన్. రెడ్డి 'బంగారు పాప'లో మర్చిపోలేని పరిణతి చెందిన నటుడుగా తెలుగువారికి చిరపరిచయుడై నేడు పార్లమెంటు సభ్యుడుగా ఎన్నికైన మొదటి సినిమానటుడు శ్రీ జగ్గయ్య.

సినిమారంగ ఏకైక ప్రతినిధిఅయిన శ్రీ జగ్గయ్యకు ఆయా శాఖలకు సంబంధించిన మంత్రినిచేయడం మంచిది. కేంద్రంలోని అధిష్ఠానవర్గం యీ విషయం మరచిపోతుందా?.

శ్రీ జగ్గయ్య ఏదో డబ్బు విరజిమ్మి, కేవలం ముఠా రాజకీయాలతో, ప్రాబల్యంతో, మోసాలతో ఎన్నికకాలేదు. తన పేరు, ప్రజలకు తనపైవున్న గౌరవం, ప్రేమ యీ రూపంలో రంగరించుకున్నాడు. తాను ప్రజలమనిషినని, ప్రజలకు తనపై విశ్వాసం వున్నదనీ రుజువు చేసుకున్నాడు.

శ్రీ జగ్గయ్యగారి స్వగ్రామం గుంటూరు జిల్లా. దుగ్గిరాల దగ్గరలో ఒక పల్లెటూరు. దుగ్గిరాలలో, గుంటూరు ఎ. సి. కాలేజీలో విద్యాభ్యాసం చేశారు. బి. ఎ. లిట్. డిగ్రీ తీసుకున్నారు. ఆరోజుల్లో ఇంగ్లీషు లిటరేచర్‌తో బి. ఏ. చదవడం అన్నది చాలా అరుదు. పిడాదికి ముగ్గురు, నలుగురుకన్న వుండేవారుకారు. 1944 ప్రాంతంలో శ్రీ జగ్గయ్య బి. ఏ. పూర్తిచేశారు. ఆతర్వాత దుగ్గిరాల హైస్కూలులో టీచరుగా చేస్తూ, నాటకాలు ఆడేవారు. కాలేజీలో విద్యార్థిగావుండగానే, శ్రీ ఎన్. టి. రామారావు, శ్రీ జగ్గయ్య, శ్రీ ముక్కామల... వీరంతా అప్పుడు కాలేజీటీములో వుండేవారు.

దుగ్గిరాలలో టీచరుగావుంటూ నాటక సమాజాలు నడిపారు. అప్పట్లో వీరు సోషలిస్టు అని నాకు తెలుసు. అయితే క్రమంగా సోషలిస్టులు అశోకమెహతాతోపాటు కాంగ్రెసులో చేరినప్పుడు, వీరి అభిమానము యిటు మళ్ళింది.

అప్పటికి రాజకీయాలువదలి ఆలిండియా రేడియోలో చేరారు. ఢిల్లీలో తెలుగు వార్తా ప్రసారకులుగా వున్నారు. ఆనాడు రేడియోలో వార్తలు వింటే శ్రీ జగ్గయ్యగారి కంచుగొంతు ఖంగు ఖంగున వినిపించేది. అంత చక్కని వుచ్చారణ స్పష్టత, గాంభీర్యంకల గొంతు మళ్ళీ రేడియోవారికి దొరకలేదు.

వారు రేడియోలో అనౌన్సర్‌గా వుండగానే శ్రీ త్రిపురనేని గోపీచంద్‌గారు సినిమా డైరెక్షన్ లైనులోకిదిగి, జగ్గయ్యగారిని ఆహ్వానించారు...... శ్రీ గోపీచంద్ గారిది తెనాలి, జగ్గయ్య గారిది దుగ్గిరాల కావడం ఈ సాన్నిహిత్యానికి మరింత దోహదం చేసింది. అప్పటినుండి సినిమాలలో స్థిరపడ్డారు.

పదండి ముందుకు చిత్రంలో రచయిత అయినారు. నిర్మాత, దర్శకుడు, తాను నామకః కాకపోయినా ఆ చిత్రం తన చేతులతోనే నిర్మించాడు. దర్శకత్వం వహించారు.

క్రితంసారి 1962 ఎన్నికలలో అసెంబ్లీకి పోటీచేయాలని అనుకున్నారు. రేపల్లె నియోజకవర్గంలో వీరిపేరు దాదాపు ఎన్నికైంది. కాని చివరలో విరమించుకున్నారు. అయినా, తన కంచుకంఠంతో, కాంగ్రెసువారికి విపరీతంగా ప్రచారంచేస్తూ ప్రజాభిమానం సంపాదించారు. గుంటూరు, కృష్ణా, గోదావరిజిల్లాలో వారి ప్రసంగాలు అయిదేళ్ళుగడిచినా ప్రజలు మరచిపోలేదు. చెవుల్లో గింగురుమంటూనేవున్నాయి.

ఈసారి ఎన్నికలలో లోకసభకు నిలబడ్డారు. శ్రీ జగ్గయ్యకు కాంగ్రెసు టిక్కెట్టు రావడం ఆయన అదృష్టంకాదు. ఒంగోలులో శ్రీ మాదల నారాయణస్వామితో పోటీకి నిలబడి ధైర్యంగా శ్రీ జగ్గయ్య ముందుకురావడం కాంగ్రెసుఅదృష్టం.

సంపూర్ణ కళాకారుడైన శ్రీ జగ్గయ్య రాజకీయరంగంలోకి ప్రవేశించేముందు, ఈ రంగపూజ జయప్రదంగా జరిగినందుకు, పార్లమెంటు ప్రాంగణంలో ప్రవేశించే శుభతరుణంలో 'జమీన్‌రైతు' మనసా అభినందిస్తూంది; శుభాకాంక్షలందజేస్తూంది.

జగ్గయ్యగారూ! ఒకచిన్నకోరిక: మీకు తెలుసు, చాలాసార్లుఅన్నారు ...చెప్పారు. మన సినిమాపరిశ్రమస్థాయి ఎంతగా దిగజారిపోయిందో, మూగగా విలపించారు మీరు, నాకుతెలుసు. హృదయవేదన, రసస్పందన, లక్ష్యసాధన.. అవన్నీ నెరవేరే తరుణంవచ్చింది. మన తెలుగుసినిమా గౌరవం నిలబెట్టు మంచి కళాత్మకచిత్రాలు తీయించి, ప్రపంచంలోనే మన స్థాయి

—కొరవ 10వ పేజీలో

# చిత్ర జగత్

## ★ మా దృష్టిలో నందీ అవార్డు పోటీకి అర్హమైన చిత్రాల జాబితా

## ★ 'ఎర్రగులాబీ' చిత్రానికి జిల్లాల వారీగా మొదటిసారి పంపిణీఏర్పాట్లు!

### నందీ అవార్డు పోటీచిత్రాలు

1966 లో సెన్సార్ అయిన 30 తెలుగు చిత్రాలలో 9 నందీ అవార్డు పోటీకి వెళుతున్నాయి.

1. 'నవరాత్రి' దర్శకుడు: టి. రామారావు. 2. 'చిలకా–గోరంక' డైరెక్టరు: ప్రత్యగాత్మ. 3. 'సంగీతలక్ష్మి' డైరెక్టరు గిడుతూరి సూర్యం. 4. 'పాదుకా పట్టాభిషేకం' డైరెక్టరు: పొన్నలూరు వసంతకుమారరెడ్డి. 5. 'శ్రీకృష్ణ తులాభారం' డైరెక్టరు: కె. కామేశ్వరరావు. 6. 'మనసే మందిరం' డైరెక్టరు: శ్రీధర్, 7. 'ఆస్తిపరులు' డైరెక్టరు: వి. మధుసూదనరావు, 8. 'శ్రీమతి' డైరెక్టరు: విజయారెడ్డి. 9. 'రంగులరాట్నం' డైరెక్టరు, ప్రొడ్యూసరు: బి. యన్. రెడ్డి.

1. ఉత్తమ చిత్రానికి స్వర్ణనంది, ప్రొడ్యూసరుకు రూ. 10,000 నగదు, డైరెక్టరుకు రూ. 4,000 లు నగదు; రెండవ చిత్రానికి రజత నంది, ప్రొడ్యూసరుకు రూ. 3,000 లు నగదు, దర్శకునికి రూ. 1,000 లు నగదు. మూడవ చిత్రానికి కాంస్యనంది, ప్రొడ్యూసరుకు 1000 రూపాయలు నగదు, డైరెక్టరుకు రూ. 500 నగదు. ఉత్తమకథకు రూ. 1000 లు, రెండవ బహుమతి రూ. 500 లు.

ఏప్రెల్ 10 తెలుగు ఉగాదినాడు బహుమతి ప్రదానం జరుగుతుంది.

### పరిమళించిన ఎర్రగులాబీ

రవిచంద్రవారు తొలిగా తీస్తున్నచిత్రం ఎర్రగులాబీ హైదరాబాదు సారథిలో పూర్తికావస్తోంది. ఇందులో ఎస్. వి. రంగారావు, నాగయ్య, రమణారెడ్డి, రాజబాబు, జి. వరలక్ష్మి, వాణిశ్రీ, విజయలలిత, బేబిపద్మిని, బేబివిజయనటించారు.

డైరెక్షన్: ఆమంచర్ల శేషగిరిరావు, మాటలు: గొల్లపూడి మారుతిరావు, సంగీతం: రాజేశ్వరరావు.

ఈ చిత్రానికి తొలిసారిగా తెలుగు

—కొరవ 10వ పేజీలో


మీరు ప్రతి నిత్యమూ నమ్మకంగా వాడతగినది

నేషనల్ కాఫీపొడి వక్కపొడి

అన్నిషాపులలోను లభించును.

* * *

నేషనల్ కాఫీ వర్క్సు, స్టోన్‌హౌస్‌పేట–నెల్లూరు

ఇంటిజాగా అమ్మబడును

నెల్లూరు రామమూర్తి నగరులో 62 అంకణముల ఖాళీజాగా అమ్మబడును. రెండువైపులరోడ్డువున్నది. చాల సౌకర్యమైన స్థలం. వివరములు "జమీన్‌రైతు ఆఫీసులో" తెలిసికోవచ్చును.

చంద్రభవన్ నెల్లూరు



31 సం॥ములుగా నెల్లూరులో అందరి మన్నన పొందుతూ యున్న నిలకడగల కాఫీ భోజన హోటల్

కుష్ఠు–బొల్లి

సర్వమేహపాండులకు దివ్యౌషధము.

రెడ్డి అండ్ కో., (Regd)

H. O.

గోపాలపురం - తూ. గో. జిల్లా.

బ్రాంచి: ట్రంకురోడ్డు–నెల్లూరు.

వేలుమొదలియార్ వర్కుషాపుప్రక్కన

పసిరికలు - - కామెర్లు

భయపడపనిలేదు

*

డాక్టరు సి. రామయ్యంగారు. రంగనాయకులపేట—నెల్లూరు.


కావలి సబ్‌జడ్జివారి కోర్టులో

Sc. No 276 of 1966.

కేసంరెడ్డి బుజ్జయ్య .... —వాది.
కాటం అంకయ్య —ప్రతివాది.

ఈ నెంబరు వాది ప్రాంసరీనోటునుబట్టి ప్రతివాదిమీద రూ. 1141/- లకు దావా చేసివున్నాడు. ప్రతివాదికి నోటీసునిమిత్తం 14-3-1967 తేదికి వాయిదా వేయబడియున్నది. ప్రతివాదికి ఆక్షేపణలు వున్నయెడల వాయిదారోజు పగలు 11 గంటలకు కోర్టుకు హాజరై తెలుపుకోవలెను.

—చిమట రామారావు–అడ్వకేటు.



కండల నొప్పులు పోగొట్టుకోండి
ఇదిగో
# అమృతాంజనము

అమృతాంజన్‌లో శమనాన్ని కలిగించే 10 రకాల ఔషధాలు ఉన్నాయి. త్వరగా నమ్మకంగా నివారణ కలిగిస్తుంది. అతి కొంచెము రాసినంత ఉంచకుంచేరక ఒకే సీసా నెలల పాటు వస్తుంది. 70 ఏళ్ళు పేరు గడించిన అమృతాంజన్ బెణుకులకు, తలనొప్పికి, గుండె జలుబుకు, ఇతర బాధలు, జలుబు మరియు నొప్పులకు అమోఘమైనది.

గాలిమార్పు, నిత్యజీవితంలో రావచ్చయాలు నొప్పులను, జలుబులను ఇతర బాధలను కలిగిస్తాయి. ఇంట్లో ఒక అమృతాంజన్ సీసా ఉంచుకోండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు




అమృతాంజన్ క్రొత్తగా అర్ధపెద్ద సైజులో వస్తోంది. సీసా 'అయా'కాక్‌తో సీలు చేయబడి ఉంటుంది.

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు బొంబాయి - కలకత్తా - ఢిల్లీ

## గుంటూరు A సబు కోర్టులో

S. C. No. 400 of 1966.

M/s దేశిరాజు రామారావు అండ్ కో., రెప్రజెంటెడ్-బై-యిట్సు మేనేజింగు పార్టనరు .... —వాది.

(3) గరికపాటి చిన్నమ్మ భర్త సుబ్బారావు - సాకిన - విజయపురి - గురజాల డి. యం. సి. —ప్రతివాదులు.

ఈ నెంబరులో వాది, ప్రతివాదులవల్ల రావలసిన ప్రాంసరీనోటు సంబట్టి రు. 861-20 పై. చరిమిలావడ్డీకి వసూలు నిమిత్తం పైదావా దాఖలుచేయగా పై 3-వ ప్రతివాదికి ఆక్షేపణ నిమిత్తం 24-3-67 తేదీకి వాయిదావేసినారు. గాన పైవాయిదా రోజు పై కోర్టువారి యెదుట పగలు 10 గం||లకు ఆక్షేపణలు తెలుపుకోవలెను.

—గండి సత్యనారాయణ—అడ్వకేటు

గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్
భవన రహదార్ల శాఖ

## చిట్ టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా ప్రభుత్వ రహదార్లకు 1967 68 సంవత్సరమునకు చెందిన మెయింటెనెన్సు పనులకుగాను కాంట్రాక్టు పద్ధతి ప్రకారము సీలువేసిన టెండర్లు పిలువబడమయినది.

29-3-67 తేది సాయంకాలం 3 గం|| వరకు టెండర్లు నెల్లూరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి కార్యాలయములో తీసుకొనబడును. ఆ రోజే జన 3-15 గం|| లకు టెండర్లు తెరవబడును.

టెండరు వివరములు: పనుల జాబితా డిపాజిట్ల వివరములు తెలుపునట్టి టెండరు నోటీసులు జిల్లాలోని అన్ని రోడ్సు అండ్ బిల్డింగ్సు డిపార్టుమెంటు కార్యాలయముల లోను 10-3-67 నుండి చూడవచ్చును.

టెండరు డాక్యుమెంట్లులకు అప్లికేషను ఫారములు 15-3-67 నుండి 21-3-67 తేదివరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి కార్యాలయములో కార్యాలయ ఘడియలలో నిర్ణయింపబడిన ఖరీదును ఖజానాలో చలానాల ద్వారా "III other Remittances" to the credit of Executive Engineer (R & B) Nellore చెల్లించి ఆ చలానాలు మీ అప్లికేషనుతో జతపరచిపంపి, పొందవచ్చును. ఏ సందర్భములోను టెండరు డాక్యుమెంట్లకు చెల్లించిన సొమ్ము వాపసు యివ్వబడదు. Earnest Money Deposit చలానా, Revenue deposit నకు కట్టవలెను.

**ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,**
రోడ్సు అండ్ బిల్డింగ్సు - నెల్లూరు.

## తిరుపతి డి|| ము|| కోర్టులో

E. P. 5 of 66. O. S. 110 of 64

జంగం సుబ్బమ్మ —డిక్రీహోల్డరు.

యం. రామలింగయ్యశెట్టి వగైరాలు —జడ్జిమెంటు డెట్టర్సు.

SALE PROCLAMATION.

పై నెంబరు డిక్రీబాకీకిగాను 1-వ నూరిటీ అయ్యిన యం. రమణయ్యకు స్వంతముగా బాధ్యపడిన షెడ్యూలు దాఖలా యిల్లు వగైరాలను 12-4-67 తేది పై కోర్టువారిచే పగలు 11 గంటలు మొదలు సా|| 5 గం|| వరకు వేలము వేయబడును. కాబట్టి సవాలుచేయువారు పై కోర్టుకు హాజరై వేలములో సవాలు చేయవచ్చును.

షెడ్యూలు:- చిత్తూరు డి|| తిరుపతి సబ్ డి|| తిరుపతి టౌను మున్సిపల్ పాతవార్డు నెం. 5 రు, కొత్తవార్డు నెం. 7 రుకు చేరిన కొండావాని తూర్పుశ్రేణిలోవీధికి:- [తూ] వెల్లూరు వెంకటాద్రియులునాయుడు యింటికిన్ని, పడమాల బాలకృష్ణయ్య వూరియిండ్లకున్ను [ద] తీర్థకట్టవీధికి [వ] కొండా వెంకటాచలం మిద్దెయింటికిన్ని - వూరింటికిన్ని [వు] ఈ మధ్యము. పాత నెంబరు 331/T. S. నెం. 3223 రు. కొత్త ము|| నెంబరు 191/T. S. నెం. 3223 రు:- [తూ-ప] అ. 51 [వు-ద] అ. 17. మూర్పు అ. 867 గల జాగాయున్ను సదరుజాగాలో కట్టివుండు [తూ-ప] అ. 48 [వు-ద] అ. 17 తూర్పు అ. 816 గల మానిమట్టి మిద్దెయిల్లున్ను. సదరు యింటికి తూర్పు దిశన పొడుగు [తూ-ప] అ. 67 వెడల్పు మూర్పు దిశన [వు-ద] అ. 10, పడమటి దిశన [వు-ద] అ. 15. ఈ మధ్యగల కాళీజాగాయున్ను, సదరు యింటికి అమర్చివుండు తల్పులు, ద్వారములు, అలమరలు, గవాక్షలు, చుట్టు గోడలతో పూరా బాధ్యమున్ను, యింటి అడుగునేల, పైకప్పు, ముంగిలి, పెరడు, వాస్తువాస్తేచివహా గల యిల్లు, యిరువృక్షల పంచతిన్నెలున్ను. మతింపు రూ. 7000/- లు.

ఇ. సి. T. C. T. బ్యాంకికి రు. 2000/- లుకు వుంచివుండు అడుమాన బాకీని లోపరచవలసి వున్నది.

—యం. దొరైరాజ్ - అడ్వకేటు.

లోకవృత్తం

(3 వ పేజీకొరవ)

దర్భో ను మళ్ళీ ఆ యూబ్ పిల్చాడం అన్నారు గాని, యిప్పుడు కొత్తగావచ్చిన పరిణామమేమంటే, తాష్కెంట్ ఒప్పందాన్ని అతిపించిన భుట్టో ప్రసంగాన్ని ఖండిస్తూ ఆ ఒప్పందాన్ని ప్రశంసిస్తూ, రష్యా ప్రధానికైజిన్ ఆ ఒప్పందం విషయములో పూర్తిగా తటస్థంగా, న్యాయంగా వుండెననీ పాక్ సమాచారమంత్రి షహాబుద్దీన్ తెలియజేశాడు. పాక్‌సీమలోని రెండు విభాగాలలోనూ 15 రేడియో స్టేషన్లను నెలకొల్పడానికి రష్యా సాయపడుతున్నది.

రష్యా తనపై దూకుతుందనే భయం తనకులేదని ఇరాన్ ప్రకటించింది.

ఇరాన్—పాకిస్తాన్ పాశ్చాత్యుల మధ్య ప్రాచ్యరక్షణ శ్రేణికి చెందినరాజ్యాలు. ఆ శ్రేణికి 'సెంటో' అనిపేరు.

ఈ పరిస్థితిలో మనం అగ్రరాజ్యాల పట్ల ఎంత జాగ్రత్తగా మెలగవలెనో తెలుసుకోవడం మంచిది.

• • •

అమెరికా లేక రష్యా పాక్‌సీమను కాదని మనలను అభిమానించేదికల్ల.

పైగా మనశక్తిని అదుపులోవుంచడానికే ఉభయరాజ్యాలు ప్రయత్నిస్తున్నవి. మన 'బాంబు'ను మనం తయారుచేసుకోలేకపోతే, మనప్రజల చిత్తస్థయిర్యాన్ని మనం నిల్పుకోజాలము.

ఇతర రాజ్యాలతో కలిసి మనం అమెరికా—రష్యాల అణుపరిశోధన కార్యపరిశీలనను తీక్షణంగా విరోధించవలెను. అనేక రంగాలలో మనకిప్పటికేవున్న ఈరాజ్యాల గూఢచారులు చాలరా? ప్రత్యక్షంగా మన శక్తి కేంద్రాలలోని మర్మాలను వారికి తెలిపే వారిని మనం రానియ్యవలెనా?

అమెరికాతోగానీ, రష్యాతోగానీ మనకు విరోధం పనికిరాదు. కాని వారిని సంపూర్ణంగా విశ్వసించవలసిన పనిలేదు. మన విదేశాంగనీతికిది పునాదికావలెను.

• • •

మన మిత్రుడు (!) సుకర్ణుడు సెలవు గైకొంటున్నాడు. సుహార్తోపరంగారాజ్యాధికారాన్నివదలి, బలవంత వానప్రస్థంలోకి పోతున్నాడు. మావో ప్రభావంలోపడి ఈయన ఈ విధంగా అయినాడు.

అ మావో త్వరలోనే ఈయనను అనుసరించకతప్పదు. అది విధిలిఖితం.

—

## వారం వారం

దేశ త్రిమూర్తి

(3 వ పేజీకొరవ)

ఈ ఎన్నికలలో, ఈవిధంగా ఓడింది చెడ్డకాంగ్రెస్. గెల్చింది మంచి కాంగ్రెస్ అనుకోవచ్చు—కేరళలోతప్ప!

నందా నెగ్గినందుకు రేడియో శ్రోతలు ఆనందించారు. చవాన్ గెల్పును ఆమోదించారు. పాటిల్—అతుల్యగారల ఓటమికి సంపూర్ణంగా సంతోషించారు.

కాంగ్రెస్ ఓటమిని కోరిన కాంగ్రెస్ భక్తులున్నారు. వారి తాత్పర్యం కాంగ్రెస్ సిద్ధాంతాలు తప్పనికాదు. ఓటమిలో, అది మరింత పరిశుద్ధమై బయటపడవలెనని వారి ఆశయం.

ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు తమ పార్టీని సమర్థులతో, గుణంగలవారితో, త్యాగశీలురతో, సేవాపరులతో నింపగలిగితే దేశం బాగుపడుతుంది.

కాని మన సౌభాగ్య మెట్లున్నదో?

—

## జగ్గయ్యకు అభినందనలు

( 9 వ పేజీ కొరవ )

గిలకదేటట్టు ప్రయత్నం చెయ్యరూ! నిజమైన కళాకారులు, రచయితలు ఎన్ని బాధలు పడుతున్నారో మీకుతెలుసుగా. ఆశయాలు, ఆదర్శాలు తిని జీవచ్ఛవాల్లా బతుకుతున్నవారు ఎందరోవున్నారు. వారు కన్నీరు కార్చడానికికూడా కన్నీరుకరవై, గుండెలు ఎండిపోయి, హృదయాలు మోడులువారి, కళ్ళలో ఎక్కడో, సుదూరతీరాల్లో, లోయల్లో ఓ చిన్న ఆశాజ్యోతిని వెలిగించుకుని బతుకుతున్నారు. మిణుకు మిణుకుమనే వారిజ్యోతిని కాస్తంత పైకెత్తి, వారిజీవితాలు వెలుగుమయం చేయడానికి, ప్రపంచంలో తెలుగువారికి సైతం ఉన్నత కళాత్మక హృదయాలున్నాయని చాటి చెప్పరా!

సాహితీరచయితలు, కవులు, కళాకారులు, మీరు ఇంతకాలం తలదాచుకున్న పరిశ్రమ... ఇవన్నీ మీ చేయూతకోసం ఎదురుచూస్తున్నాయి.

అందరి ఆశలూ మీపై కేంద్రీకరించివున్నాయి. మీరు పదండిముందుకు. మీవెంట మరికొన్ని ఆశాజీవులున్నాయని మరచిపోకుండా, మార్గం చూపెడుతూ, దీపాలు వెలిగిస్తూ, వెలుగుబాటలు నిర్మించండి. అబాటకి, మేధావంతులు, బుద్ధిజీవులు వస్తారు.

—

## చిత్ర జగత్

( 9 వ పేజీ కొరవ )

దేశంలో జిల్లాలవారిగా పంపిణీ ఏర్పాట్లు జరిగాయి. ఈ పద్ధతి తమిళనాడులో బాగుంది.

### మనలో మనం

మా దృష్టిలో నందీబహుమతులు యీ క్రిందివిధంగా వుంటాయనిపిస్తుంది.

1. ఉత్తమచిత్రం: రంగుల రాట్నం, ప్రొడ్యూసరు, డైరెక్టరు: బి ఎన్. రెడ్డి, 2. ద్వితీయస్థానం: శ్రీకృష్ణ తులాభారం, నిర్మాణం: సురేశ్ ప్రొడక్షన్సు, డైరెక్టరు: శ్రీ కామేశ్వరరావు, 3. తృతీయస్థానం నవరాత్రి, నిర్మాత: సావిత్రీ గణేశ్, డైరెక్టరు టి. రామారావు. ఉత్తమకథ: చిలకా—గోరింక, రెండవకథ అస్తిపరులు.

### సతీ సుమతి- 'అంజలీదేవి'

చిన్ని బ్రదర్సువారు నిర్మిస్తున్న 'సతీ సుమతి' భక్తి ప్రధాన చిత్రంలో అంజలీదేవి సుమతి పాత్ర ధరిస్తోంది. ఇందులో కాంతారావు, ఎస్. వి రంగారావు, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, కాంచన, సూర్యకాంతం నటిస్తున్నారు.

సావిత్రి, జెమిని, అక్కినేని నాగేశ్వరరావు, కృష్ణకుమారి, జగ్గయ్య, జమున అతిథులు.

వేదాంతం రాఘవయ్య దర్శకుడు, మాటలు, పాటలు సముద్రాల; సంగీతం ఆదినారాయణరావు.

### దేవికతో రామారావు

వీనస్‌లో షూటింగు జరుపుకుంటున్న ఎస్. వి. ఎస్. ఫిలిమ్సువారి కొత్త తెలుగు చిత్రంలో శ్రీ ఎన్. టి. రామారావు, దేవిక ప్రధాన పాత్రధారులు. ఈచిత్రంలో శ్రీ రామారావు బందిపోటుదొంగ.

ఎల్. విజయలక్ష్మి, రాజనాల, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, పద్మనాభం, ధూళిపాళ, వాణిశ్రీకూడా వున్నారు.

ఇటీవల అడవిసీనులో శ్రీ రామారావు ముందు విజయలక్ష్మి నృత్యం చిత్రీకరించారు. మాటలు: పి. రెడ్డి, సంగీతం: టి వి. రాజు, డైరెక్టరు ఎస్. డి లాల్.

### గజగౌరీవ్రతం

విజయశ్రీ పొడక్షన్సువారు గజగౌరీవ్రతం (పాండవుల బాల్యకథ) తీస్తున్నారు. ఇందులో అంజలీదేవి ప్రధాన పాత్రధారిణి. కాంతారావు, కాంచన, ధూళిపాల ఇతర ప్రముఖ నటులు నటిస్తున్నారు; డైరెక్టరు: పి సుబ్రహ్మణ్యం.

### సూర్యచిత్ర : మానాపురం

సైనంత్ర తీయబోయేచిత్రానికి మానాపురం అప్పారావును దర్శకుడుగా నియమించారు. నిర్మాత, సంగీత దర్శకుడు: ఎం. ఎస్. శ్రీరాం, మాటలు, పాటలు: రాజశ్రీ.

### దిలీప్-సైరాబాను స్వంతచిత్రం

సిటిజన్సు ఫిలిం కార్పొరేషన్ దిలీప్ స్వంతసంస్థ. ఏప్రెల్‌లో మద్రాసు షూటింగు ప్రారంభించే చిత్రంలో దిలీప్—సైరాలు నటిస్తారు. దిలీప్‌గానీ, హృషీకేష్ ముఖర్జీగానీ డైరెక్టుచేస్తారు.

### కై కుడుత్త దైవం

శ్రీ ప్రొడక్షన్సువారు యిటీవల వాహినిలో షూటింగు ప్రారంభించిన తెలుగు చిత్రానికి మూలం 'కై కుడుత్త దైవం' అనే విజయవంతమైన తమిళచిత్రం. దీనికి శ్రీ వి. రామచంద్రరావు దర్శకుడు.

నటవర్గం: కృష్ణ, వాణిశ్రీ, కాంచన, సంధ్యారాణి, చంద్రమోహన్, ఎం. వి. చలపతిరావు, టి. ఎస్. ఆర్. మూర్తి, వి. నాగయ్య, రావి కొండలరావు, నాగభూషణం. మాటలు భమిడిపాటి, పాటలు ఆరుద్ర, సంగీతం చలపతిరావు. ఈ చిత్రంలో మరోకొత్త డైరెక్టరు యీ ఏడాది కనిపించబోతున్నారు.

### 'నైట్' చిత్రాలపై నిషేధం

ఇటీవల విపరీతంగా ఆడిన 'నైట్' చిత్రాలను భారతప్రభుత్వం నిషేధించింది.

అమెరికా బై నైట్, యూనివర్స్ బై నైట్, ఓరియంట్ బై నైట్, వుమెన్ ఆఫ్ ది వరల్డ్, పారిస్ షాంపైన్, టోక్యో బై నైట్, కొపకాబానా పాలెస్, స్వీట్ స్ట్రీట్ బై నైట్.

ఈ నైట్ చిత్రాల అసభ్యంపై, యిది నైతికపతనానికి యెలా దారితీస్తున్నాయో, వాటి ప్రభావం మన సినిమాలపై యెలా సోకిందో వివరిస్తూ, వాటిని ప్రభుత్వం నిషేధించాలని జమీన్ రైతులో మనం తీవ్రంగానే విమర్శించాం. నిర్భయంగా నిజాన్ని చెప్పగలిగితే, ఆలస్యంగానైనా ప్రభుత్వం చర్యతీసుకుంటుంది. అయినా దొంగలుపడ్డ ఆరునెల్లకు కుక్క మొరిగినట్లు యిన్నాళ్ళకా యీ నిషేధం?

—

## పంచాంగం

### గురువక్రత్వము

మార్చి 19 తేదివరకు పునర్వసు 4 పాదమున గురు వక్రసంచారము.

### మహాశివరాత్రి

మార్చి 9 తేది మహాశివరాత్రి.

### మార్చి తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 4 | శని | అష్టమి | ఉ. 6-40 | గం. ప. |
| | | నవమి | తె. 5-31 | ,, |
| 5 | ఆది | దశమి | తె. 5-03 | ,, |
| 6 | సోమ | ఏకాదశి | తె. 4-56 | ,, |
| 7 | మంగళ | ద్వాదశి | తె. 5-25 | ,, |
| 8 | బుధ | త్రయోదశి పూర్తి. | | |
| 9 | గురు | త్రయోదశి | ఉ. 6-32 | ,, |
| 10 | శుక్ర | చతుర్దశి | ఉ. 7-42 | ,, |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

# ఎవరు మోసపోతారు?

(3 వ పేజీ తరువాయి)

వెలువడినవే నెల్లూరు జిల్లా ఎలక్షన్లకు సంబంధించిన ప్రకటన నెల్లూరు జిల్లాలో నట మహారాజులు, మధ్యతరగతివారి మధ్య పోరాటం జరిగిందట; గోపాలరెడ్డి గారి మామ (తిక్కవరపు రామరెడ్డిగారని కాదు!), వెంకటగిరి రాజాలు, పెద్దపెద్ద మైకా ధనాధిపతులు ఒకటయ్యారట; కడకు మధ్యతరగతే ఓడిపోయిందట; మహారాజులే గెల్చారట!! చెంచురామానాయుడు, బి. సి. కొండయ్య వగైరాలంతానట తనను తన వర్గం అభ్యర్థులను ఓడించుటకు పనిచేశారట; తాను తనవారు మాత్రం పరమపవిత్రులట!!

ఈమాటలు నమ్మేవాళ్లెవరన్నా వున్నారా? మోసపోయేవాళ్లెవరైనా వున్నారా? ఇందిరమ్మ మొదలు కామరాజ్‌వరకు ప్రజల తీర్పు శిరోధార్యం అన్నారు. మరి ఎ. సి. సుబ్బారెడ్డిగారు వివరీత, విడ్డూరపు వ్యాఖ్యానాలకు పూనుకోవడమెందుకు? అక్రోశంలోఅలోచనలేకుండా అడ్డదిడ్డంగా మాట్లాడితే చెల్లిపోతుందా?

జిల్లాలో ఎన్నికల పోరాటం ధనికులు-మధ్యతరగతివారిమధ్య అనడం కొండంత అబద్ధం. అసలు వర్గతత్వమే ఎక్కడా లేదు. అనంవారికి అనుకూల ప్రతికూల పోరాటమనడం నత్యానికి నన్నిహితమవుతుంది. అమాట ఒప్పుకుంటే తమ పరాజయాన్ని అంగీకరించడమవుతుందికాబట్టి, మసిబూసి మారేడుకాయచేయ విఫల ప్రయత్నం చేశారు శ్రీ ఎ. సి. అసలు మధ్యతరగతి ఎవరు? ఏ. సి. సుబ్బారెడ్డిగారు మధ్యతరగతివారా? 1955 లో అయితే ఆ నినాదం కొంతవరకు చెల్లింది. ఇప్పుడుఅమ్మంతంపారదు. ఏ.సి.కుటుంబం జిల్లాలోని పెద్ద నంపన్నకుటుంబానికి తీసిపోయేదికాదని అందరి అభిప్రాయం. తనకుతానుగా మధ్యతరగతివాణ్ణని చెప్పుకొని, అనాయకత్వాన్ని భుజాన వేసుకున్నంతమాత్రాన ఎవర్నీ నమ్మించలేరు.

ఏ. సి. నాయకత్వం, రాజకీయ ప్రాభవం మధ్యతరగతులవారి సాహచర్యంతో, అభిమానంతో నిర్మాణమైంది. వారు మధ్యతరగతులమీద ఆధారపడేవారు; మధ్యతరగతులవారు వారి చుట్టూ చేరేవారు. అనతికాలంలో వారికి తిరుగులేని నాయకత్వం లభించిందంటే ఇదేకారణం. కాని నాయకుడుగా ఏ.సి. లో ఇటీవల తీవ్రమైన మార్పువచ్చింది; మధ్యతరగతులవారిని వారు మరచిపోయారు; 'బంగారు పిచ్చుకల'ను చేర్చుకున్నారు. మరీ పి.డబ్ల్యు.డి. మంత్రిగా వారు ధనికలోకంలోనే మునిగి, తేలారు. జిల్లాలో తీసుకున్నా ధనికులకు ప్రాధాన్యమిచ్చి, వారిని పైకితీసుకొచ్చింది ఏ. సి. గారే. ఇప్పుడు ధనికులని తానే ఆక్షేపిస్తున్న వెంకటగిరి రాజాల కాంగ్రెస్ ప్రవేశోత్సవానికి పౌరోహిత్యం వహించింది ఎవరు? మైకా ధనాఢ్యులని తాను ఎత్తి చూపుతున్న బొమ్మలూరు వీరరాఘవరెడ్డి, ఎస్. వి. కృష్ణారెడ్డి గారలను ఎం. ఎల్. సీ. లను చేసింది ఎవరు? మొన్న కోవూరు నియోజకవర్గంలో ఎర్రజెండాలు కట్టుకొని పూరేగిన పెద్దమనుషులంతా ఎవరు? 1962 లో గాని, మొన్నగాని, రాపూరు నియోజకవర్గంలో వేలువేలు ఖర్చుపెట్టి పనిచేసిన మైకామైనర్లందరూ ఎవరు? కందుకూరులో చెంచురామానాయుణ్ణి పడగొట్టడానికి సాధనమైన లింగారెడ్డి రామకృష్ణారెడ్డి; ఆత్మకూరులో అనం సంజీవరెడ్డికి కవచవు కొండగా నిలచిన అల్లూరు రామరెడ్డి ఎవరు? సిద్దయ్యనాయుణ్ణి ధ్వంసం చేయడానికి తాము వుపయోగించుకున్న వారెవరు? తాము పార్లమెంటుకు సిఫారసుచేసి, ఆత్మకూరు ప్రచారంలో వుపయోగించుకున్న అర్. ఎల్. రెడ్డిగారెవరు? వీరంతా పాపం పేద మధ్యతరగతి వారేనా? ఏ. సి. సుబ్బారెడ్డిగారు ఒక్క పేదవాణ్ణి, మధ్య తరగతి వాణ్ణి పైకితెచ్చారేమో చెప్పమనండి! ఈ వాస్తవం దాస్తే దాగేదా?

చెంచురామానాయుడు, కొండయ్య వగైరాలు తమకు, తమ అభ్యర్థులకు వ్యతిరేకం చేశారని ఏ. సి. ఆరోపిస్తున్నారు. ఇదొక వరనింద; హాస్యాస్పదమైన విషయము. తనవారు కాని కాంగ్రెస్ అభ్యర్థులకు ద్రోహంచేయడంలో తాము సృష్టించినంత చరిత్ర ఎవరూ సృష్టించలేదు. ఈ విద్యలో తాము అరితేరినంతగా ఎవ్వరూ అరితేరలేదు. దీనివల్లనే జిల్లాలో తన శక్తికి ఎదురులేని భయంకర వాతావరణాన్ని కల్గించుకోగలిగారు ఏ. సి. పాతవిషయాలు పోనివ్వండి. ఈ ఎన్నికలలో వారి అనుయాయుల విషయం పోనివ్వండి; ఏ సి. స్వయంగా ఎన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులను దెబ్బదీయడానికి విశ్వప్రయత్నం చేయలేదు? చెంచురామానాయుడుగారికి బలవంతంగా పోటీ పెట్టించడం, ఆ అభ్యర్థికి మంది మార్బలాన్ని, ధనవనరులను కల్గించి, పర్యవేక్షించింది ఏ. సి. కాదా? పోలింగు ముందురోజుకూడా కావలిలో మకాంవేసి కొండయ్యకు ఎసరు పెట్టింది ఏ. సి. కాదా? కోవూరులో వేమారెడ్డి వెంకురెడ్డికి ప్రతిగా లెఫ్టుకమ్యూనిస్టుకు పనిచేసింది తన వియ్యంకుడు వగైరాలు కాదా? నెల్లూరులో బహిరంగ సభలో ఏమో రామవయ్యగారిని బలపరుస్తూ మాట్లాడి, జనసంఘం అభ్యర్థికి ప్రత్యక్షంగా చేసింది తమ అనుయాయులు కాదా? సర్వేపల్లిలో తమ వర్గీయుడైన నానాదాస్‌కు నమ్మకద్రోహం జరిగింది ఎవరివల్ల? గూడూరులో వేమారెడ్డి రామచంద్రారెడ్డిని సిద్దయ్యనాయుడుకు వ్యతిరేకంగా అభ్యర్థిని పెట్టింది, అతనికి నిధులు చేకూర్చింది, ఎస్. వి. కె. ను ఒకటికి రెండుసార్లు కలసుకొని సిద్దయ్యనాయుణ్ణి ప్రతిఘటించడంలో అతనిని గట్టిపరచింది ఎవరు? ఏ సి. కాదా? దర్శిలో మహానంద అభ్యర్థిత్వాన్ని ఆశీర్వదించింది ఎవరు? ఇవన్నీ జిల్లాలో అబాల గోపాలానికి తెలుసు. ఇతర జిల్లాలవారికి తెలియదనుకోవడంకూడా పొరపాటు. 'జమీన్ రైతు' రెండుమూడు పార్లు స్పష్టంగా చెప్పినట్లు ఇంతవరకు విద్రోహకాండ ఒకరి గుత్తాధికారంగా వుండినది; ఇప్పుడు ఆ విద్యలో ఎదటివారూ పట్టభద్రులయ్యారు; ఆత్మనంరణలో దెబ్బకు దెబ్బతీశారు. ఈ ప్రకటనవల్ల ఏ. సి. కి ఆత్మసంతృప్తి అయినా కల్గిందో లేదో తెలియదు కాని; ప్రజల దృష్టిలో ముఖ్యంగా జిల్లావాసుల దృష్టిలో విమర్శనీయులైనారు; వెల్లివడినారు.

శ్రీయుతులు వెన్నెలకంటి రాఘవయ్య, నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి, బి. సి. కొండయ్యగారలు పత్రికాముఖంగా ఏ. సి. ప్రకటనకు చక్కగానే సమాధానం చెప్పారు. ఈ సమాధానాలకు, విమర్శలకు ఆస్కారమివ్వడమెందుకు అనేది మా ప్రశ్న. మొత్తానికి శ్రీ ఎ. సి. ప్రకటన ప్రహసనం చదివిన వారికి చటుక్కున జ్ఞాపకంవచ్చే సామెత వొకటుంది; అదే మిటంటే— సురిగింబ తన నలువుతెలియక పగడాన్ని పడ ఎక్కిరించిందట!

—

# కుసిరాగాలు

లోకబంధు

(5 వ పేజీతరువాయి)

కాంగ్రెసునే ఎన్నుకోక తప్పదనిబాహాటంగా వుండిన నాబోటి కొందరు అమాయకుల వూహలు తల్లక్రిందులై కూర్చునాయి

జనం మొత్తంమీద అంత గ్రుడ్డివారు కాదని, వారికి కాస్త తెలివి, గిలిపి లేకపోలేదని బుజువై కూర్చున్నది.

ఎన్నికల ఫలితాలు అమోఘంగావున్నాయన్నాను. ఐదు రాష్ట్రాల్లో ఐదురకాల పార్టీల ప్రభుత్వాలను మనం చూడబోతున్నాం. మద్రాసులో డి.ఎం.కె ప్రభుత్వం, ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతంలో జనసంఘ్, కేరళలో కమ్యూనిస్టుప్రభుత్వం; ఒరిస్సాలో స్వతంత్రపార్టీ కూటమి ప్రభుత్వం; పశ్చిమ బెంగాల్-బీహార్‌లలో కొయిలిషన్ ప్రభుత్వాలు చూడబోతున్నాం.

ఇకమీదట మనందరికీ, మనందరికే కాదు బయటవారందరికీ, యీవిశాల భారతదేశం వొక సువిశాల ప్రజాస్వామ్య పరిశోధనాలయంగా వుండబోతున్నది. ఒక్క కాంగ్రెసుతప్ప ప్రభుత్వాలను ఏర్పరచే మగతనంవున్న మరోపార్టీ లేదనుకొంటూ వుండినమనం యిక మన అభిప్రాయాలను మార్చుకొని 'వోపన్‌మైండు' తో వ్యవహరించాల్సిన తరుణం అసన్నమైంది.

ఇక జిల్లాలో కూడా పరిస్థితి చాలావరకు మారి పోయింది. ఒక జనసంఘం ఎం. ఎల్. ఎ; ఒక రైట్ కమ్యూనిస్టు ఎం. ఎల్; ఒక అసలు స్వతంత్రపార్టీ ఎం. ఎల్. ఎ, ఇంకిద్దరు స్వతంత్ర-కాంగ్రెస్ ఎం. ఎల్. ఎలు. ఆ కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ. లు; యీ కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ. లు వీళ్ళంతా రంగంలోకి వచ్చిదిగారు. వీళ్ళల్లో మన జిల్లా సమస్యలపై నోరుతెరిచి మాట్లాడేవాళ్లు; జనానికి నాలుగు పనులు చేసి పెట్టేవాళ్లు; అవులిస్తూ అసనంలోకూర్చొనే ఎం.ఎల్.ఏ. లు ఎంతమంది వుంటారో చూద్దాం.

మద్రాసులో కాంగ్రెస్ ఎట్లా తుడిచిపెట్టుకొని పోయి డి. ఎం. కె వచ్చిందో; అట్లనే నెల్లూరులో అనం కాంగ్రెస్ తుడిచిపెట్టికొని పోయి ప్రత్యర్థులు గెల్చారు. ముఖ్యంగా ఆత్మకూరులో అనం సంజీవరెడ్డి వోడిపోవడం, అంత పెద్ద తేడాతో పరాజితుడు కావడం; కొత్తగా చేరిన దుష్వూరు పిర్కా కాకుండా, పాతదైన- అసలైన ఆత్మకూరు ప్రాంతంలోనే అంతటి వ్యతిరేకత విజృంభించడం ఆశ్చర్యకరమేమీకాదు. ఆత్మకూరుకు అంతసేవ చేసిన యువనాయకుడు సంజీవిని వోడగొట్టి యింటికి పంపించినందుకు ఆ ప్రజల్ని తిట్టిపోసి లాభమూలేదు.

రెండో ప్రపంచ సంగ్రామంలో దిగ్విజయాన్ని చేకూర్చి పెట్టిన చర్చిల్ ప్రభుత్వాన్ని మరు సంవత్సరమే దారుణంగా వోడగొట్టి యింటికి పంపిన బ్రిటీష్ ప్రజల వివేకాన్ని ఖండన చేయగలరా ప్రపంచ ప్రజలు? అట్లనే యిదికూడా! ప్రజలు మార్పును కోరారు, మార్పును కోరుతున్నారు- ఇదే ఆత్మకూరులో అమోఘంగా బుజువైంది. ఈ ప్రజలతీర్పు నుండి పాఠాలు నేర్చుకోలేక పోవడం రాజకీయమైన అవివేకమే అవుతుంది.

' ' '

ఇక ఈవ్యాఖ్యలు కట్టిపెట్టి, ఈ ఎన్నికల అధ్యాయాన్ని మూతపెట్టి మామూలు బ్రతుకు సమస్యలకువస్తాం. ముఖ్యంగా యీఎన్నికల్లో బాగా దెబ్బతిన్నది విద్యార్థుల చదువు; ప్రత్యేకించి కాలేజి విద్యార్థుల చదువు; స్టీల్ ఫ్యాక్టరీ వుద్యమం-సమ్మె పేరుతో దాదాపు నెలరోజుల పాటు కాలేజీలకు, పాఠశాలలకు ఎగనామం పెట్టి తిరిగినవారు యీ ఎన్నికల గాలుల్లోకూడా గాలివటాల్లాగా తిరిగారు. విద్యార్థులేగాదు; స్కూలు టీచర్లు, కాలేజిలెక్చరర్లుకూడ వడితిరిగారు, ఎన్నికప్రచారాలపేరుతో. ఇకదీనిమీద ఎన్నికలయ్యాటివచ్చి పడడంతో విలువైనక్లాసులు మరో వారం రోజులు పోయాయి. ఈ చదువునష్టం యిప్పుడెట్లా పూడుతుందోమరి? ఇక కొంతనెలరోజుల్లోనే పరీక్షలొస్తున్నాయి!

అట్లనే ఈ ఎన్నికల గత్తరలోపడి ఎంతమంది గమనించారు అంధ్రదేశంలోని యీ నెలరోజుల విద్యుత్ గొడవలను? నెలరోజులనుండి విద్యుత్ కార్మికులసమ్మె కొనసాగుతున్నది. కొన్నివందల గ్రామాలు విద్యుత్ లేకుండా చీకటిలో గడుపుతున్నాయి. సేద్యానికి, రెండో పంటకు కరెంటులేకపోవడం వల్ల రైతాంగానికి ఎంత నష్టం సంభవించిందో మనలో ఎంతమందిమి గమనించాం? విద్యుత్ కార్మికుల కోర్కెల పరిష్కరించనూ పరిష్కరించ లేదు. కరెంటు సప్లయికి ఏర్పాట్లూ చేయలేదు. ఈ నెలరోజులూ ఎంతమంది రైతులు ఎన్ని విధాలుగా బాధ పడ్డారో, ఇంకెంతమంది ఇంకెన్ని విధాలుగా బాధలు పడ్డారో? ఏమిటీ అబందర? ఈ ఎన్నికల జ్వరంలో యీ గొడవలకు పట్టించుకునే నాధుడే లేక పోయాడు!

ఇక ఈఎన్నికల నెలరోజుల్లోనూ శనగపప్పు, గోధుమరవ్వ వగైరా సరుకుల కొరత ఏర్పడడానికి కారణమేమిటి? మిగతా ప్రాంతాల సంగతేమోకాని నెల్లూరు మార్కెటునుండి మాత్రం యీ సరుకుఎక్కడకుఅదృశ్యమైందోఆశ్చర్యమే. కొన్ని లారీలమీద మార్కెటింగ్ సొసైటీకి చెందిన కొంత సరుకు ఎరువులతోసహా ఆత్మకూరు, రాపూరులకు పంపబడిందన్నారు కొందరు విషయజ్ఞులు! పోనీండి ఇన్నాళ్లూ వాటిమొఖంచూడని ఆ పల్లెవలైనా బాగుపడ్డారు. మిగతావాళ్ల సంగతి? మొత్తానికి యీబ్రతుకు సమస్యల్నికూడా మరిపింపజేశాయి యీఎన్నికలు!

అఖరుగా వొక విషయం. ఈ ఎన్నికల్లో ధారాళంగా డబ్బు ఖర్చుపెట్టబడింది. సారాయి మరీ ధారాళంగా ప్రవహించింది. వీటి రుచి బాగాతెలుసుకున్నారు ప్రజలు! కాని నెల్లూరు వంటి పట్టణంలో వొక కాలేజి లెక్చరర్ వంటి వాడుకూడా యీడబ్బు లాలాదీకి పాలుపడ్డాడంటే నాకు మరీబాధ కలిగింది. కాంగ్రెస్ అభ్యర్థి వర్గీయులనుండి జెండాలకని, వీధుల్లోతిరిగే పిలకాయలకు కాఫీఖర్చులకని వొక పచ్చకాగితం కొట్టేశాడట! మరురోజే జనసంఘీయులనుండి ప్రచారపు ఖర్చులకని కొంత రాబట్టుకొని దీపం ప్రచారకుడుగా తిరిగి యింట్లో దీపం వెలిగించుకున్నాడట!

ఈ మోసాన్ని తెల్సుకున్న కాంగ్రెస్ అభ్యర్థి తాలూకు కార్యకర్తలు ఆ లెక్చరర్ను దావవేయాలని ప్రయత్నించడం దాకా పోయింది పరిస్థితి. ఒక లెక్చరర్, యు. జి. సి. స్కేలు అనుభవిస్తున్న వొక లెక్చరర్‌గారే యీ ఎన్నికల నీచపు పనులకు పాల్పడ్డాడంటే యిక నీతి నిజాయితీలకు యీ సమాజంలో ఎక్కడ స్థానమున్నదో వెతుక్కోవల్సి వుంటుంది.

రెండు నెల్లనుండి ఆ సదరు కాలేజీలో లెక్చరర్లకు జీతాలు యివ్వలేదట. మరి అంట్లాంట్పుడు యిట్లాంటి పనులకు దిగడంలో పెద్ద తప్పులేదని సరి పెట్టుకోగలమా? — —

## గుడివాడ డి॥ ము॥ కోర్టులో

O. S. No. 217 of 1966.

మలిరెడ్డి సుబ్బారెడ్డి —వాది.

D3 యలమంచిలి వెంకటేశ్వరరావు —ప్రతివాదులు.

పై ప్రతివాదికి దావానోటీసు వాయిదా అయిన 8-3-67 తేదికి. ఆచేపణలున్న పై కోర్టుకు హాజరై తెలుపుకొనవలెను.

— తుర్లపాటి వెంకటాచలశర్మ,
వాది అడ్వకేటు.


అల్లూరులో ఇండ్లస్థలములు

## అమ్మబడును

నెల్లూరుజిల్లా, అల్లూరు గ్రామములోని శ్రీ చెన్న కేశవస్వామి, శిద్దేశ్వరస్వామి దేవస్థానములకు సంబంధించిన సర్వే నెంబరు 496, 501 లోని కల్లు:- య 6-26 టు 15-3-67 తేదిబ్బయున్న పగలుపొట్లు 12 గం॥కు నెల్లూరుజిల్లా దేవాదాయముల అసిస్టెంటు కమీషనరువారి సమక్షమున బహిరంగముగా యిండ్ల ప్లాట్లుగా అమ్మబడును. పాటలో పాల్గొనువారు ప్రతిప్లాటు 1-కి రూ. 200/- లు ధరావత్తు చెల్లించవలయును. హెచ్చు పాటదారు పాట తెగినవెంటనే చెల్లించవలసిన మొత్తంలో ¼ వంతు వెంటనే చెల్లించవలయును. మిగతా వివరములు దేవస్థానం ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

ప్లాట్లు వివరము:-
నెం. 53, 54, 56, 57, 58 లును.

ఏ. జయరామిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
అల్లూరు గ్రూపుదేవస్థానములు—అల్లూరు.

## ఆవులు పోయినవి

(1) తెల్లఆవు - లావుకొమ్ములది (2) దానిదూడ - పుల్లపెయ్య (3) ఉలిపిపెయ్య (4) తెల్లఆవు కోరకొమ్ములు - ఒకకొమ్ము సగం విరిగియున్నది (5) తెల్ల పెయ్య - గొడ్డుది. ఈ ఐదుఆవులు ఉదయగిరిలో మేపుకు తోలియుంటిని - షుమారు 2 మాసములుగా కనుపించడంలేదు. పోలికి తెలిపిన వారికి రూ. 116/- లు బహుమానముగా యిస్తాము.

గండవరపు రమణారెడ్డి,
చెర్లోవంగల్లు,
కోవూరు తాలూకా - నెల్లూరుజిల్లా.

## కావలి డి॥ ము॥ కోర్టులో

Scs. 89 of 58 E. P. 290 of 66.

పాలూరు వెంకటేశ్వర్లు — వాది-డి. హో.

(1) అన్నలూరు లక్ష్మీనరసయ్య
(2) అన్నలూరు నరహరిరావు
—ప్రతివాద్లు-జె. డెట్టర్సు.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి డిక్రిదాకికిగాను పై కోర్టులో 3-4-1967 తేదిన పై కోర్టువారివలన పర్లికు యాలం జరుపబడును.

షెడ్యూలు:- కావలి తా॥ గుడవల్లూరు (మరఫ్) కొండాపురం గ్రామములో 2-వ ప్రతివాదికి హక్కు అనుభవముగల:

(1) నెం. 440 రు పట్టా సర్వే 497/2 మెట్ట య 4-61 ట్లలో నమిష్టిన య 2-96 సెంట్లు, శిస్తు రు. 3-11-0, నెం. 445 రు పట్టా సర్వే నెం. 579/3 రు మెట్ట య 3-40 సెంట్లు, శిస్తు రు. 1-5-0 లు. కుల్లు:- య 6-36 సెంట్లులో 2-వ ప్రతివాదికి హక్కు అనుభవం గల ⅓ భాగం అనగా య 2-12 సెంట్లు.

| | |
|---|---|
| వాదివేసిన క్రయం | రూ. 200/- |
| అమీనావేసిన క్రయం | రూ. 1020/- |

(2) డిటో గ్రామంలో 2-వప్రతివాదికి హక్కు అనుభవముగల యింటికి - ఖాళీస్థలమునకు హద్దులు:- [తూ] నాగనూరి అనంతరావు ఇల్లు—ఖాళీస్థలం [ద] సర్కారు దారి - బజారు [ప - ఉ] బజారు. యీ హద్దులలోని 2 అంకణముల పూరియిల్లున్నూ - రాతిగోడలున్నూ. యిందులోగి నమిష్టిన ⅓ భాగం షుమారు 40 అంకణముల ఖాళీస్థలమున్నూ, చుట్టూ ప్రహరీ గోడలున్నూ, యూపచెట్లు వగైరా, నానా జాతి వృక్షములున్నూ - ఈ యింటికి అమర్చియుండు తలుపులు, ద్వారబంధములు, యూపద్దేలున్నూ.

| | |
|---|---|
| వాదివేసిన క్రయం | రు. 100/- |
| అమీనావేసిన క్రయం | రు. 1000/- |

—సి. చలపతిరావు - అడ్వకేటు.

# *** పల్లెలు ***

(5 వ పేజీకొరవ)

ప్రెసిడెంటుగారు చెప్పిన ప్రకారం నివ్వగాని, నీ ఇలాకావారు గాని ఓటు చేయని కారణంగా మీకు ఎరువు లివ్వవద్దని సమితి ప్రెసిడెంటు వర్మానా జారీచేశారు. అందువల్ల మీకు పర్మిట్ ఇవ్వటాలక పోతున్నందుకు దుక్కిలి విచారిస్తున్నాను".

ఇదీ దశరథరామయ్యగారి వ్రాత సారాంశం. రెండు వారాల్కితం అనమతిలోని గిడిగుంటపాలెం నుండి కూడా ఒకరు ఇదేవిధంగా వ్రాశారు. ఇవంతా చూస్తుంటే సమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డిగారు నిరంకుశ ధోరణిలోపడి పోయారా అనిపిస్తుంది. లోకజ్ఞానము, విజ్ఞతగల దశరథరామరెడ్డి లోటి వ్యక్తి ఇంత గ్రుడ్డిద్వేషంతో వ్యవహరించడం విచారాన్ని కల్గిస్తుంది. ఈ విధంగా తప్పటడుగు వేయవద్దని హితులుగా దశరథరామరెడ్డిని హెచ్చరిస్తున్నాము. ఇది పతనానికి దారి తీసే ప్రమాదకర ధోరణిఅనికూడా తెలియజేస్తున్నాము.

. . .

ఈ ఎలక్షన్ పగలకు సంబంధించి దర్శినుండి వచ్చినవార్త ఇలాచెప్తుంది—

అన్ని గ్రామాలలోవలెనే దర్శి బస్ స్టాండులో కూడా అనాదిగా కిల్లీ బంకులు వుంటున్నాయి. వీరిని తీసేయమన్నవారు గాని, తీసివేయించినవారుగాని ఇంతవరకు లేరు. కాని ఇప్పుడు ఈబంకువాళ్లు మహానందను బలపరచారని తాసిల్దారు వీరిమీద న్యూసెన్సుకేసులు పెట్టించారు. మహానందపోయి వారికి అన్యాయంచేయవద్దని మొరపెట్టుకుంటే దిక్కున్నచోట చెప్పుకోమన్నాడట. ఇలావుంది దర్శిలో ఎలక్షన్ సెగలు పొగలు!

—ఇదీ ఆవార్త సంక్షిప్తరూపం. అవి నిజంగా రాకపోకలకు అడ్డంగా వుండి, న్యూసెన్సుగావుంటే వారిమీదచర్యతీసుకోడానికి అధికార్లకు ఇప్పుడే తీరికదొరికిందా? పదిరోజులు పోయినతర్వాత, ఎలక్షన్ గొడవలు సద్దుమణిగినతర్వాత చేసివుంటే ఆక్షేపించేవాడుండడుగదా! ఇలాంటి ఆరోపణలకు ఆస్కారం వుండదుగదా!

. . .

రాపూరు నియోజకవర్గంలోని అంకుపల్లి అనే గ్రామంనుండి మరోవార్త—

కొప్పాల వేమయ్య అనే హరిజనుడు కాంగ్రెస్ ప్రత్యర్థికి ఓటుచేశాడట. అంతే; ఆ పంచాయతీరాజా కోపోద్రిక్తుడై ఆ నిరుపేద హరిజనుడికున్న 31 సెంట్ల తోటకి పైరుకు నీరు పారనీకుండా ఎంతచెప్పేకాతట నోటివద్దకువచ్చిన పంటకాలు తరక అయిపోవుందేఅని ఆ హరిజనుడు నెత్తినోరు బాదుకుంటున్నాడట.

ఈ ఎలక్షన్ పగలు, సాధింపులకు సంబంధించి కలెక్టరుగారు జోక్యంకల్గించుకో దగినంతవరకైనా జోక్యం కల్గించుకొని రక్షణ యివ్వకుంటే గ్రామాలు అలజడి పాలైపోతాయి.

## ఇనమడుగు వుత్సవం

గెల్చిన అందరు అభ్యర్థులకు ఇదే విధంగా జరుగుతున్నాయో లేదోకాని, కోవూరు నియోజకవర్గంనుండి అసూహితమైన మెజారిటీతో గొప్ప విజయం పొందిన శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డిగారికి మాత్రం నియోజకవర్గంలో వసంతోత్సవం జరుగుతున్నది. కోవూరుటవుజన్మలో కాంగ్రెసుకు మెజారిటీ ఇచ్చింది లేదు; అట్లాంటి కోవూరు వెంకురెడ్డిగారిని అభిమానించింది; ఆదరించదమేకాదు విజయానంతరంగా అపూర్వంగా సన్మానించింది.

కోవూరుతో పోటీ పడింది ప్రక్కనే వున్న ఇనమడుగు. 25 తేది వెంకురెడ్డిగారిని, జి.వ. ఛేర్మెన్ చంద్రశేఖరరెడ్డిగారిని, సమితిరాజు శ్రీనివాసులురెడ్డిగారిని ఆహ్వానించి ఘనంగా సత్కరించింది. త్రివర్ణ పతాకాలతో, కమ్మని నెత్తావులు వెదజల్లే గులాబీ గుచ్ఛాలతో రమ్యంగా అలంకరింపబడిన జీవుకారులో త్రిమూర్తులను ఆసీనులనుజేసి, నేత్రపర్వంగా బాణాసందా కాల్పులతో, చెవులకువిందుగా నానావిధ వాద్యాలతో, హృదయాలను వుత్తేజపర్చే నినాదాలతో సాయంకాలం 7 గంటలనుండి అర్ధరాత్రి దాకా గ్రామోత్సవం గావించారు. ఎలక్షన్ ప్రచారంలో అలవాటు లేకుండా తిరిగి తిరిగి, అలసి సొలసి, కాళ్లు వాచిపోయిన వెంకురెడ్డిగారుకాబట్టి కదలలేక 5 గంటలసేపు హాయిగా జీపులో విశ్రాంతి అనుభవించగలిగారుకాని, మనబోంట్లమయితే వినుగుతో గంటతిరక్కముందే బయటపడివుండుము. ఉత్సవం సాగిన వీధుల పొడవునా పూలమాలలతో ముంచివేశారు, మిద్దెలు మేడలపైనుండి మల్లెలు, మొల్లలు వర్షించారు. ముత్తైదువలు హారతులు పట్టారు. టెంకాయమాత్రం కొట్టినట్టు లేదు! వుత్సవంలో ఇనమడుగువాసులేగాక చుట్టుపట్లగ్రామాలనుండికూడా వేలాది ప్రజలువచ్చి పాల్గొన్నారు. ఇనమడుగు చరిత్రలో అపూర్వ సన్నివేశమే ఇది.

ఈ కార్యక్రమానికి వుత్సాహి శ్రీ గండవరపు రాధాకృష్ణారెడ్డి పౌరోహిత్యం వహించారు. శ్రీయుతులు దువ్వూరు జానకిరామరెడ్డి, నల్లపరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, వేమారెడ్డి బలరామరెడ్డి, యరటపల్లి నారపరెడ్డి, దేవళ్ల రామచంద్రారెడ్డి ప్రభృతులు కార్యక్రమంలో లీనమై పోయారు. చేనేత పారిశ్రామికులు, ఇతర అన్నివర్గాలవారు పాల్గొన్నారు. నాయకులకు, అహూత అభ్యాగతులకు శ్రీ దువ్వూరు జానకిరామరెడ్డిగారు కమ్మని ఫలాహారవిందు జేశారు.

ఈ వేడుకనుచూచి సొమ్మసిలిపోయిన శివారెడ్డి ఒక పద్య బహూకృతి గావించారు—

ఇనమడుగు గ్రామ రత్నమ!
నినుగొట్టే చెయ్యిలేదు నేడీ యాంధ్రావనిలో, యీ ప్రాంతానికి
మణిపూసవు నీవు, నీలో మార్పేలేదే!

—మా. వి.

## పెద్దవరం అగ్నిప్రమాదం

దర్శితాలూకా పెద్దవరం గత 17 తేది పెద్ద అగ్నిప్రమాదానికి గురియైంది. 17 ఇండ్లు, ధాన్యం, గడ్డగోడి, యావత్తు బూడిదైపోయాయి. నష్టం లక్షరూపాయలుంటుందని కొత్త శాసనసభ్యుడు శ్రీ రావిపాటి మహానంద అంచనా. మహానంద అగ్నిప్రమాద బాధితులను పరామర్శించి, వారికి తగిన సహాయం చేయవలసిందిగా కలెక్టరును విజ్ఞప్తి జేశారట.

—బి. వి.

——

## ఈవారం విశేషాలు

(2 వ పేజి కొరవ)

రిపబ్లికన్ పార్టీ: 3; సం. సో. పా: 1; స్వతంత్రులు: 9; కాంగ్రెస్: 48.

### రాజస్థాన్

మొత్తం స్థానాలు: 184. అందులో స్వతంత్రపార్టీ: 49; జనసంఘ్: 22; సం. సో. పా: 8; రైట్ కమ్యూనిస్టు: 1; స్వతంత్రులు: 15; కాంగ్రెస్: 89.

### ఉత్తరప్రదేశ్

మొత్తం స్థానాలు: 425. కాంగ్రెస్: 198; ప్రతిపక్షాలు: 225; రెండుస్థానాల్లో ఎన్నికలు వాయిదా పడ్డాయి. ప్రతిపక్ష పార్టీలవారీ వివరం— జనసంఘ్: 97; సం. సో. పా. 44; రైట్ కమ్యూనిస్టు: 14; లెఫ్టుకమ్యూనిస్టు 11; స్వతంత్ర: 12; ప్ర. సో. పా. 11, రిపబ్లికన్: 9; స్వతంత్రులు: 37.

### మధ్యప్రదేశ్

మొత్తంస్థానాలు: 296. అందులో కాంగ్రెస్: 167; జనసంఘ్: 77; సం.సో. పా: 10; ప్ర. సో. పా: 9; స్వతంత్ర 7; రైట్ కమ్యూనిస్టు:1; స్వతంత్రులు:23.

### మహారాష్ట్ర

మొత్తంస్థానాలు: 270. కాంగ్రెస్: 202; జనసంఘ్: 4; రైట్ కమ్యూనిస్టు: 10; లెఫ్టుకమ్యూనిస్టు: 1; ప్ర. సో పా: 8; సం. సో. పా. 4; రిపబ్లికన్: 5; ఇతరులు: 35.

### గుజరాత్

మొత్తంస్థానాలు: 168. అందులో కాంగ్రెస్: 92; స్వతంత్ర: 66; జనసంఘ్: 1; ప్ర. సో. పా: 3; ఇతరులు: 6.

### మైసూరు

మొత్తంస్థానాలు: 216. కాంగ్రెస్: 126; స్వతంత్ర: 16; జనసంఘ్: 4; రైట్-లెఫ్టు కమ్యూనిస్టులకు చెరిఓకటి; ప్ర.సో.పా: 20; సం.సో.పా: 6; ఇతర్లు: 42.

### అస్సాం

మొత్తంస్థానాలు: 126. కాంగ్రెస్: 73;



ఎన్నికానంతరం గూడూరు సబ్‌కలెక్టరు శ్రీ పార్థసారథినుండి విజయపత్రాన్ని స్వీకరిస్తున్న వెంకటగిరి కొత్త శాసన సభ్యుడు శ్రీ ఓరేపల్లి వెంకటసుబ్బయ్య

రైట్ కమ్యూనిస్టు: 7; సం. సో. పా: 5; ప్ర. సో. పా. 4; రైట్ కమ్యూనిస్టు: 7; ఇతర్లు: 32.

### హర్యానా

మొత్తంస్థానాలు: 81. కాంగ్రెస్: 48; జనసంఘ్: 12; స్వతంత్ర: 3; ఇతరులు: 18.

హిమాచలప్రదేశ్‌లో 60స్థానాలకు 34 కాంగ్రెస్; 7 జనసంఘ్; 2 కమ్యూనిస్టులు; 13 స్వతంత్రులకువచ్చాయి. త్రిపురాలో 30స్థానాలకు 27 కాంగ్రెస్;కమ్యూనిస్టు 2; ఇతర్లకు 1 వచ్చాయి. మణిపూర్‌లో ఇంకా కొంతభాగానికి సంబంధించి ఎన్నికల ఫలితాలురావాలి; వచ్చినంతవరకు 7 కాంగ్రెస్‌కు; 3 సం. సో. పా. కి; 1 కమ్యూనిస్టుకు; 2 స్వతంత్రులకుదక్కాయి.

. . .

ఇక ప్రధానమంత్రి ఎన్నిక పెద్ద సమస్యఅయి కూర్చుంది. కాంగ్రెస్‌కుపార్లమెంటులో అంతంతమాత్రంగానే మెజారిటీ వుండగా కేంద్ర కాంగ్రెస్‌పార్టీ నాయకత్వానికి పోటీపెట్టుకుంటారా? లేక ఏకగ్రీవంగా ఎన్నికొంటారా? ఏమున్నా, ఇందిరాగాంధీ- మొరార్జీల మధ్యనే వుంటుంది కథ. కథానాయకు డెవరో రేపు 12తేది తేలిపోతుంది. ఇక ఆపైన కేంద్ర మంత్రులెవరనేది పెద్ద ప్రశ్న!

గతంలో ఏ పార్టీకీ చెందని జాన్ మత్తాయ్; అంబేద్కర్; దేశముఖ్; గోపాలస్వామి అయ్యంగార్‌గారలను మంత్రులుగా తీసుకొన్నట్లే— ఈతూరి అట్లాంటి కొందర్ని మంత్రులుగా తీసుకొని పెద్ద విధమైన జాతీయ మంత్రి మండలి ప్రభుత్వాన్ని ఏర్పరుస్తారో లేదో చూద్దాం.

. . .

మద్రాసుకు డి. ఎం. కె. పార్టీ తరఫున శ్రీ సి. ఎన్. అన్నాదురై; కేరళకు యునైటెడ్‌ఫ్రంట్ పక్షంగా లెఫ్టునాయకుడు శ్రీ నంబూద్రిపాద్; పశ్చిమబెంగాలకు యునైటెడ్‌ఫ్రంట్‌పక్షంగా బంగ్లా కాంగ్రెస్‌నాయకుడు శ్రీ అజయ్‌ముఖర్జీ; ఒరిస్సాకు స్వతంత్ర – జనకాంగ్రెస్‌ల పక్షంగా స్వతంత్రపార్టీనాయకుడు శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్‌లు ముఖ్యమంత్రులు అవుతున్నారు. కొంతమంది స్వతంత్రుల తోడ్పాటుతో రాజస్థాన్, పంజాబ్‌లలో కట్టకడకు కాంగ్రెసు ప్రభుత్వాలే ఏర్పడవచ్చు పోతే ఉత్తరప్రదేశ్ పరిస్థితి అగమ్యంగావుంది. బీహార్‌లో ఐక్యసంఘటన పక్షంగా మంత్రివర్గం ఏర్పడవచ్చు.

. . .

ప్రతిపక్షాలు బాగా గెలిచి కూర్చున్న రాష్ట్రాలలో – మద్రాసు, బీహార్, పశ్చిమ బెంగాల్, రాజస్థానలలో-అప్పుడే అనేక నిత్యజీవితావసర వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టినవని వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్ గెల్చిన రాష్ట్రాలలో యీ పరిణామం నామమాత్రంగానైనా కనపడ్డం లేదు. ఆశ్చర్యంగాలేదూ? చూద్దాం, ముందు ముందు ఎట్లావుండబోతుందో?

. . .

ఇక రాష్ట్రపతి ఎన్నిక సమస్య పెరుగుతున్నది. చూడబోతే రాధాకృష్ణన్‌గారికి ఈతూరి ఛాన్సు వుండేటట్లులేదు. ఆయన వృద్ధాప్యం పెద్దకారణం; ప్రతిపక్షాల బెడద మరో కారణం. జనసంఘ్‌పార్టీ అప్పుడే కొన్నిపేర్లు గాలిలోకి వదిలింది. ఇతర ప్రతిపక్షాలన్నీ కలిసివచ్చేటట్లైతే భారత యూనియన్ అధ్యక్షపదవికి యీ క్రిందిపేర్లను జనసంఘ్ సూచిస్తున్నది. సి. డి. దేశముఖ్, ఎం. సి. సెతల్వాడ్, గజేంద్రగడ్కర్, జయప్రకాశ్‌నారాయణ్, రామస్వామి మొదలియార్ వగైరాలు. చూద్దాం ఎవరువస్తారో?

——

అపూర్వ అవకాశము!! ఈ తరుణం ప్రైజు మీదేకావచ్చు!!!

"బారాబతి రాఫిల్"

"డ్రా" తేది : 19-3-67

[ఒరిస్సాప్రభుత్వముచే అనుమతించబడిన "ధర్మనిధి" లాటరీ]

చందా టిక్కెట్టు రు. 1/. :: 15 టిక్కెట్లు (ఫారం) రు. 10/-

మొదటిప్రైజు రు. 1,10,000/- మొ॥ కనీసము రు. 22/- లవరకు

1006 గ్యారంటీ ప్రయిజుల మొత్తం రు. 3,00,000.

ప్రీ పెయిడ్ (prepaid) ప్రైజము ముందుగా చెల్లించబడి "డ్రా" అర్హతను గలిగియున్న టిక్కెట్లు మా ద్వారా, మా ఏజంట్ల ద్వారా పొందుటకు అవకాశము గలదు - త్వరపడుడు.

వివరములకు - అధికారము పొందిన డిస్ట్రిబ్యూటరు :-

యస్. వి. ఆచారి - "శ్రీనివాస్‌టూర్స్"

(టౌనుహాలు దక్షిణపుగేటు యెదుట)

ట్రంకురోడ్డు – నెల్లూరు (ఆం. ప్ర.)

గ్రామ్సు : భారత్. * టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

రెడ్డీస్ కాఫీపొడి

భారత్ వక్కపొడి

పేరు ప్రఖ్యాతి చెందినవి.

—— విక్రేతలు ——

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డి కంపెని

ట్రంకురోడ్డు—కావలి.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore.